ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 4 పేజీలు: 16 వెల: 6.50



ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య
కేంద్రసహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు: మంత్రి లోకేష్ 2లో


# ఆదాయవనరులు పెంచుకోవాలి



## రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు

## రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు

## పన్ను ఎగవేతలు లేకుండా చూడాలి

## అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం

**విజయవాడ.ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాభ్యున్నతికి ఆదాయ వనరులను గణనీయంగా వృద్ధి చేసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రతి వనరును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని పరిపుష్టం చేసుకుందామన్నారు. ఇందుకు నిర్మాణాత్మకంగా ఉత్తమోత్త కార్యచరణతో అడుగులు వేద్దామన్నారు. రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే విషయంలో అధికారయంత్రాంగం అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. ఇందుకు నిరంతరం నూతన విధానాలను గుర్తించే దిశలో ఉండాలన్నారు. ఆదాయం వృద్ధికి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయం ఎవ్వరిని ఇబ్బంది పెట్టేదిగా ఉండకూడదన్నారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ టార్గెట్స్ రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావన్నారు. వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వేదింపు వలన వారికి మానసిక వత్తిడి పెరుగుతుందన్నారు. వారి నుంచి రావాల్సిన పన్ను వసూలు అవసరతను బట్టి సరళీకృత విధానాలను అవలంభించారు. >>2

# 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

## గరిబీ హటావో ఆచరణలో చూపించాం

## లోక్‌సభలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** వికసిత్‌భారత్ నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, గడచిన పదేళ్లలో 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తిచేయగలిగామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం పెంచిందని మరోసారి మా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నందుకు ధన్యవాదాలని తెలిపారు. రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలు విపక్షాల విమర్శలకు పదునైన మాటలతో జవాబిచ్చారు. కాంగ్రెస్, ఆప్ పార్టీలను తన మాటల తూటాలతో ఎద్దేవాచేస్తూ ప్రసంగం కొనసాగించారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెర వేరుస్తామని, గతప్రభుత్వాలు గరీబీ హటావో అని నినాదాలు మాత్రమే చేసాయని కొందరునేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టిసారించారని, మేం మాత్రం ఇంటింటికీ నల్లానీరు ఇవ్వడంపై దృష్టి పెట్టా >>2

### వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే

# జగన్‌పై అనర్హత వేటు

## డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అయినా మరే ఎమ్మెల్యే అయినా.. సహేతుక కారణంతో సెలవు కోసం దరఖాస్తు చేయకుండా వరుసగా 60 రోజులు అసెంబ్లీకి గైర్హాజరైతే వారు చట్ట ప్రకారం అనర్హతకు గురవుతారని శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ నెలలో నిర్వహించబోయే శిక్షణ తరగతుల కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను ఆహ్వానించేందుకు ఢిల్లీకి వచ్చిన ఆయన సోమవారం ఏపీ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సభకు గైర్హాజరవుతున్న వైకాపా అధ్యక్షుడు జగన్ గురించి విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. జగన్ గత అయిదేళ్లలో ముందుగా రికార్డు చేసిన ప్రెస్‌మీట్లు తప్పితే నేరుగా మీడియాను కలిసిన >>2

# తిరుపతి మేయర్ పదవికి గండం?

## కొరవడిన సమన్వయం, పట్టుతప్పిన నాయకత్వం

## పార్టీని ముంచిన వైఎస్సార్సీ కార్పొరేటర్లు

**తిరుపతి, ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో గత ఏడాది సాధారణ ఎన్నికల్లో అనూహ్యంగా వైసిపి అధికారం కోల్పోవడంతో తాజాగా తిరుపతి కార్పొరేషన్‌లో 47మంది బలమున్న కార్పొరేటర్లు ఎదురుదెబ్బతో పట్టుకోల్పోయింది. బలం లేదని గెలవలేరని విశ్వాసంతో ఉన్న వైసిపికి కోలుకోలేని గడ్డుపరిస్థితి. గత ఏడాది కార్పొరేషన్‌లో ఖాళీ అయిన రెండవ డిప్యూటీ మేయర్ పదవికి అనూహ్యరీతిలో సోమవారం జరగాల్సిన ఎన్నికల్లో వ్యూహాత్మకంగా గైర్హాజరైనా, మంగళవారం నాటి పరిణామాలతో జరిగిన ఎన్నికలో డిప్యూటీ మేయర్ పదవిని వదలుకోవాల్సిన చేదు సంఘటన జరిగింది. ఏకంగా 25మంది వైసిపి కార్పొరేటర్లు ఒకేఒక్క టిడిపి కార్పొరేటర్‌కు తమ మద్దతు తెలపడంతో 26మంది ఓటుతో డిప్యూటీ మేయర్‌ను టిడిపి కైవశం చేసుకోవడం వైసిపి నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కార్పొరేటర్లలో తొలినుండి భూమన కరుణాకర్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా, విశ్వాసపాత్రులుగా వ్యవహరించిన ఎస్‌కె బాబు, పొన్నాలచంద్ర, కుడితి సుబ్రమణ్యం, నారాయణ, అనీష్‌రాయల్, గణేష్, మునిరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రవళిక, ప్రతాప్‌రెడ్డి, నరేంద్ర, అనిల్ మరికొందరు కార్పొరేటర్లు కూటమివైపు రావడంతో ఊహించని షాక్ తగిలింది. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతిలో కొన్ని నాటకీయ పరిణామాలతో, అనూహ్యరాజకీయ మలుపులతో కూటమి అభ్యర్థిగా ఆర్‌సి మునికృష్ణ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ కుర్చీ అందుకున్నారు. దీనివెనుక కుట్రలు, కారణాలు ఉన్నా బలమున్న చోట పట్టుకోల్పోవడంతో కొరవడిన సమన్వయం, పట్టుతప్పిన నాయ >>2

# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించవచ్చని ప్రాథమిక సమాచారం. మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఏ రోజున బడ్జెట్ పెట్టాలనేది ఇంకా ఖరారు కావాల్సి ఉంది. సమావేశాలు ఎన్ని పని దినాలు ఉండాలి? ఏయే బిల్లులను ఈసారి సభ ముందుకు తేవాలి? తదితరాలపై ప్రభుత్వం ఈ వారంలో ప్రాథమిక నిర్ణయం >>2






గుంతకల్లు రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్‌వ్యాగన్లు

# గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ వ్యాగన్లు

## ప్రధాన రైళ్లకు అంతరాయం.. పలురైళ్ల దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. బళ్ళారి నుంచి గుత్తి వైపు వెళ్తున్న గూడ్స్ రైలు సుమారు 06-07 గంటల సమయంలో సౌత్ క్యాబిన్ ఎదురుగా పా యింట్ వద్ద క్రాస్ చేస్తున్న సమయంలో గూడ్స్ రైలుకు చెందిన ఫార్మేషన్ రెండుగా విడి పోయింది. దీంతో రెండు వ్యాగన్లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదం కారణంగా ముంబైచెన్నై, బెంగళూరు, సికింద్రాబాద్, బెంగళూరువిజయవాడ ప్రధాన రైలు మార్గానికి అప్ అండ్ డౌన్ రైలు మార్గాలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. ప్రమాద వార్త తెలుసుకున్న అధికారులు వెంటనే రైలు మార్గాన్ని పునరుద్ధరించే నిమిత్తం ఎ ఆర్ టి ని సంఘటన స్థలానికి తరలించి రైలు మార్గం పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా పలు రైలు సర్వీసులను ప్ర త్యామ్నాయ మార్గాల మీదుగా మళ్లించిన్నట్లు అధి కార వర్గాలు తెలిపాయి.

# వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్‌పై అనర్హత వేటు

>>పాపాన పోలేదు. కానీ, ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు మీడియా ముందు కొంత ఎక్కువగా కనిపిస్తున్నారు. ఒక శాపన సభ్యుడిగా అసెంబ్లీకి వచ్చి తన భావాలను వ్యక్తపరిస్తే ఆయనకు గౌరవంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇవ్వని గౌరవం కోసం మంకుపట్టు పడితే ఫలితంఉండదు. మొత్తం సభ్యుల్లో 10% బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న సంప్రదాయాన్ని 1952 నుంచి అనుసరిస్తున్నారు. ఇది ఆయనకూ తెలుసు. వరుసుగా శాసనసభకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకోవడానికి చట్టంలోని నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయి. 60 రోజుల వ్యవధిలో సెలవుకు దరఖాస్తు చేస్తే పరిశీలిస్తారు. లేకుంటే 60 రోజులు దాటిన తర్వాత ఆయన ఆటోమేటిక్‌గా ఎమ్మెల్యేగా అనర్హుడవుతారు. పులివెందులకు ఉప ఎన్నిక వస్తుంది అని వెల్లడించారు.

సభకు రాకుండా రిజిష్టర్‌లో సంతకం పెట్టి వెళ్లిపోవచ్చు కదా? అన్న ప్రశ్నకు రఘురామ అవునని సమాదానం ఇచ్చారు. అది తన సీటు నిలబెట్టుకోవడానికి పనికొస్తుందే తప్ప, ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభకు రాను అన్న మాటకు విలువ ఉండదని చెప్పారు.

# ఉక్రెయిన్‌కు సాయం చేస్తే మాకేంటి?

## ట్రంప్ బేరసారాలు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు పూర్తిగా బిజినెస్ టైకూన్‌లా ఇతర దేశాలతో డీల్ చేస్తున్నారు. తాజాగా ఉక్రెయిన్‌కు చేసే సాయంపైనా ఇలాగే ఓ మెలిక పెట్టారు. కీవ్‌కు తమ సైనిక సాయం కావాలంటే అక్కడి అరుదైన ఖనిజాలను వినియోగించుకునే అవకాశం వాషింగ్టన్‌కు ఉండాలనే కండీషన్ పెడతామని వెల్లడించారు. ఇప్పటికే ఐరోపాలోని భాగస్వాముల కంటే అమెరికానే అత్యధిక సైనిక, ఆర్థిక సాయాలను జెలెన్‌స్కీ సర్కారుకు అందించిందని గుర్తు చేశారు. వారికి అవసరమైనప్పుడల్లా నిధులు, పరికరాలు ఇచ్చాము. ఐరోపా వారు ఈ విషయంలో వారి మాట నిలబెట్టుకోలేదు. వారు చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలి. మాతో పోల్చుకుంటే వారు చాలా తక్కువ నిధులు, ఆయుధాలు ఇచ్చారు. కనీసం మాతో సమానంగా అన్నా ఇవ్వాలి. ఉక్రెయిన్ వద్ద చాలా అరుదైన ఖనిజాల భాండాగారం ఉంది. అందుకే మేము ఆ దేశంతో ఓ డీల్ చేసుకోవాలనుకుంటున్నాం. మాకు ఆ ఖనిజాలు లభిస్తే మేము వారికి అవసరమైనవి ఇస్తాము. మాకు అరుదైన ఖనిజాల లభ్యతలో భద్రత అవసరం. దానిని వారు మాకు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్, రష్యా విషయంలో మేము చాలా పురోగతి సాధించాం. భవిష్యత్తులో ఏం జరగబోతోందో మనం చూస్తాం. ఆ మూర్ఖపు యుద్ధాన్ని ఆపనున్నాం అని పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ మాట్లాడుతూ వారికి సొంతంగా ఏమైనా సంబంధాలు ఉండొచ్చు. కానీ మేము లేకుండా ఉక్రెయిన్ గురించి మాట్లాడటం ప్రతి ఒక్కరికి చాలా ప్రమాదకరం అని పేర్కొన్నారు. తాము ట్రంప్ బృందంతో టచ్‌లో ఉన్నామని ప్రస్తుతం జనరల్ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలో వీటిలో పురోగతి సాధించే అవకాశం ఉందన్నారు.

# త్రివేణి సంగమంలో భూటాన్‌రాజు పుణ్యస్నానం

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌మేళాలో భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ పవిత్రస్నానం ఆచరించారు. మంగళవారం ఉదయం ఆయన యుపి ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తో కలిసి ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంలో పవిత్రస్నానంచేసారు. ఆ తర్వాత గంగా హారతిలో పాల్గొన్నారు. కుంభ్‌మేళాలో పాల్గొనేందుకు ముందురోజే వాంగ్‌చుక్ లక్నోకు చేరుకున్నారు. ఆయనకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సాదర స్వాగతం పలికారు. ఇండియాభూటాన్‌మధ్య ఆధ్యాత్మిక సాంస్కృతిక సంబందాలను బలోపేతంచేస్తూ భూటాన్‌రాజు మహాకుంభ్‌కు హాజరుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇరుదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు భక్తులు గంగా హారతి, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

>> మని, దేశంలో పేదలకోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లునిర్మించామన్నారు. కొందరునేతలు పేదల గుడిసెలవద్ద ఫోటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారని, సభలో పేదలగురించి మాట్లాడితే ఈనేతలు మొహం చిరాగ్గాపెడతారని ఎద్దేవా చేసారు. గతంలో ఢిల్లీనుంచి రూపాయి పంపిస్తే గ్రామాలకు 16 పైసలే చేరుతోందని ఒకప్రధాని వాపోయారని అప్పట్లో అదేపరిస్థితి ఉండేదని, ఇపుడు ఢిల్లీనుంచి ఒకరూపాయి పంపిస్తే ఆగ్రామానికి పూర్తిగా రూపాయి చేరుతోందని, నగదు బదిలీద్వారా నేరుగా వెళుతోందన్నారు. కొందరు వ్యక్తులు వెచ్చటి నీటికొనులు, లగ్జరీ షవర్లపై దృష్టిపెడతారని మేం ఇంటింటికీ నీళ్లివ్వడంపై దృష్టిపెడతామన్నారు. ప్రభుత్వ పథకాలతో ఆదాచేస్తుంటే ప్రజాధనంతో శీష్‌వమల్ కట్టుకోడానికి ఎప్పుడూ వినియోగించలేదన్నారు. ఆదాయపు పన్ను తగ్గించి బిజెపి సారథ్యంలోని ఎన్డీయేమధ్యతరగతికి పొదుపు పెంచిందని, 2014కు ముందు టాక్స్ బాంబులు విసిరేవారని, బుల్లెట్లు పేల్చేవారని, ప్రజాజీవనంపై ఎంతోభారం పడేదని ఆ గాయాలనుంచి తమ ప్రభుత్వం స్వస్థత చేకూర్చి ముందుకుపోతోందన్నారు. ఇకపై 12 లక్షలవరకూ ఎవరూ పన్ను చెల్లించనవసరం లేదన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చి తర్వాతచేతులెత్తేస్తారని ఇలాంటి పార్టీలు యువత భవిష్యత్తుకు విపత్తు ఆప్‌దా వంటివని హర్యానాలో మేం ఎలా పనిచేసామో అందరూ చూసారని, ఉద్యోగాలిస్తామని చెప్పాం ఇచ్చామని, మహారాష్ట్రలో మంచి ఫలితాలుసాధించామని, ప్రజల ఆశీస్సుల తోనే ఈ విజయాలన్నీ చేపట్టామన్నారు. కొందరు అర్బన్ నక్సల్స్ భాషలో మాట్లాడుతూ ఇండియన్‌స్టేట్‌నున బహిరంగంగానే సవాల్‌చేస్తారని ఇలా మాట్లాడేవారికి రాజ్యాంగం గురించికానీ దేశ ఐక్యత గురించి కానీ అవగాహన లేదన్నారు. భారత రాజ్యాంగం ఎలాంటి వివక్షకు తావీయదని, రాజ్యాంగాన్ని జేబుల్లోపెట్టుకుని తిరుగుతున్నవారికి ముస్లిం మహిళలను ఎలాంటి కష్టాల్లోకి నెట్టేసారన్నది తెలియదని ఎద్దేవాచేసారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు చిట్టచివరి వ్యక్తికికూడా ఫలాలు అందాలన్నదే మా లక్ష్యమని, ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాలకు గరిష్ట అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం పనిచేస్తోందని కొందరికికులం గురించి మాట్లాడటం ఫ్యాషన్‌గా ఉంటుందని గడచిన 39 ఏళ్లుగా ఒబిసి ఎంపిలు ఒబిసి కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తికల్పించాలని డిమాండ్‌చేస్తున్నారని గుర్తుచేసారు. కులాన్ని సొంత ప్రయోజనాలకు వాడు కోవాలని చూసేవారు ఆ డిమాండ్ ఎందుకు పట్టించుకోలేదని విపక్షాల మాటలకు చేతలకు పొంతనే ఉండదన్నారు. అధికారం సేవచేసేందుకే అయితే జాతినిర్మాణం జరుగుతుందని, అధికారం వారసత్వంగా మారితే ప్రజాస్వామ్యం అవుతుందని మేం రాజ్యాంగ స్ఫూర్తితోముందుకువెళ్తామేకానీ విషరాజకీయాలకు తావీయబోమని మోడీ స్పష్టంచేసారు.

# ఆదాయ వనరులు పెంచుకోవాలి..

>> **ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగాడిన పడాలి:** సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయా యని, ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని, ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు.

**రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ. 1,02,154 కోట్లు:** రాష్ట్రానికి 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు..ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

202425 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తివాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలుచూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ.ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. సీఆర్డీఏ మినహా అన్ని చోట్లా అనుమతుల జారీ అధికారం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. 300 చదరపు మీటర్లు మించకుండా ఉన్న ప్రాంతాల్లో నిర్మాణాలను స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. స్వయంగా యజమానులు లేదా ఆర్కిటెక్టు, ఇంజనీర్లు, టౌన్‌ప్లానర్లు కూడా దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ప్లాన్ ను ధ్రువీకరించి అప్ లోడ్ చేసే అవకాశం కల్పించింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా: బహుళ అంతస్తులు కాని నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పిస్తూ మార్గదర్శకాలు ఇచ్చింది. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో నేరుగా దరఖాస్తుదారు లైసెన్సుడు టెక్నికల్ పర్సన్ జారీ చేసిన ప్లాన్ ను అప్‌లోడ్ చేసేలా నిబంధనల్ని సరళతరం చేసింది. ఈ మేరకు ఏపీ మున్సిపల్, టౌన్ ప్లానింగ్ చట్టాల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు గానూ భవన నిర్మాణ అనుమతులను సరళతరం చేస్తూ ఆదేశాలిచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతుల కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. అనుమతులున్న లే అవుట్స్ లో నిర్మించే భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. 2008, 2020 ఎల్ఆర్ఎస్‌లో అనుమతులు పొందిన లేఅవుట్లలో నిర్మించే భవనాలకు వెసులుబాటు కల్పించారు. ప్లింత్ లెవల్ ఇన్‌స్పెక్షన్ నివేదికను ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంకు సమర్పించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్ లో నిర్మించే భవనాలకు ఈ స్వయం ధ్రువీకరణ వెసులుబాటు లేదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్లో నిర్మించే భవనాలకు ఈ వెసులుబాటు లేదని వెల్లడించారు. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.

# మరణాల సంఖ్యను ఎందుకు దాస్తున్నారు?

## లోక్‌సభలో అఖిలేష్ యాదవ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లోజ రుగుతున్న మహాకుంభ్‌మేళాలో తొక్కిసలాటఘటనపై పార్లమెంట్‌లో దుమారం చెలరేగుతోంది. ఈ దుర్ఘటనలో వాస్తవ మరణాల సంఖ్యను యూపి ప్రభుత్వం దాచిపెడుతున్నందటూ ఎంపి అఖిలేష్‌యాదవ్ బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. కుంభ్‌మేళా సందర్భంగా యోగి ప్రభుత్వంచేసిన ఏర్పాట్లపైనా ఆయన మండిపడ్డారు. తొక్కిసలాటలో ఎంతమంది చనిపోయారు. అసలైన లెక్కలు బయటపెట్టండి అంటూ నిలదీసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు పార్లమెంటు మంగళవారం కూడా ప్రత్యేకసమావేశం అయింది. ఈ క్రమంలో కుంభ్‌మేళా ఘటనపై అఖిలేష్ స్పందించారు. ఈ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో తొక్కిసలాట జరగడం బాధాకరమని, యుపి ప్రభుత్వం 30 మంది చనిపోయారని 60 మందికి గాయాలయ్యాయని చెపుతోందని కానీ విపక్షాలు ఆసంఖ్య ఇంకా ఎక్కువే ఉన్నాయని అంటున్నాయన్నారు. బడ్జెట్ విషయంలో సరైన లెక్కలుచెప్పే ప్రభుత్వం కుంభమేళా మరణాలసంఖ్యను ఎందుకు దాస్తున్నదని ప్రశ్నించారు. ఈ దుర్ఘటనకు బాధ్యత ఎవరిదని ఇప్పటిదాకా ఎంతమందిపై చర్యలు తీసుకున్నారని అఖిలేష్ ప్రశ్నించారు. ఈఘటనపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, కుంభమేళా ఏర్పాట్లపై చర్చించాలని, మరణాలు, గాయపడినవారు, వారికి అందుతున్న చికిత్స, అక్కడి వైద్యసిబ్బంది, రవాణా సదుపాయాలు వైద్యం ఇలా అన్నింటిపైనా చర్చజరగాలని ఆయన డిమాండ్‌చేసారు. ప్రధాని రాష్ట్రపతి సంతాపం చెప్పేంతవరకూ యోగి సర్కారు సంతాపం కూడా ప్రకటించలేదని అఖిలేష్ తీవ్రస్వరంతోప్రశ్నించారు. పెటుబ్బడుల విషయంలో డబుల్ ఇంజిన్‌ప్రభుత్వాల ఇంజిన్లుమాత్రమేకాదని బోగీలు కూడా ఢీకొట్టుకున్నాయని ఎద్దేవాచేసారు.

# అక్రమవలసదారుల రవాణాకు భారీ వ్యయం

## ఒక్కో వ్యక్తికి 4675 డాలర్లు ఖర్చుచేస్తున్న అమెరికా

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: అక్రమ వలసదారులపై గుర్రుగా ఉన్న దేశాధ్యక్షుడు డొనాల్డ్‌జాన్‌ట్రంప్ దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ చేపట్టారు. అక్రమంగా వలసవెళ్లిన విదేశీయులను వెనక్కి పంపిస్తున్నారు. ఇందుకోసం భారీ మొత్తం ఖర్చుచేసేందుకు సైతం వెనకాడటంలేదు. పౌరవిమానాల్లోనే కాకుండాప్రత్యేక సైనిక విమానాల్లో సంబంధిత దేశాలకు తరలిస్తున్నారు. గ్వాటెమాలా, పెరూ, హోండూరాస్ తదితర దేశాలకు అమెరికా వందలమంది అక్రమ వలసదారులను తరలించింది. గ్వాటెమాలాకు వెళ్లాలంటే ఒక్కో వ్యక్తికి 4675 డాలర్లు ఖర్చుచేసింది. సాధారణ టికెట్ 853 డాలర్లతోపోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. యుఎస్ ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నడిపించే ఛార్టర్‌ఫ్లైట్ టికెట్‌దరకంటే ఎక్కువ కావడం విశేషం. సి17 సైనిక విమానంలో మరింత అధికం అవుతోంది. ఈ ఆపరేషన్‌కు అమెరికా రక్షణశాఖ రెండు సి17 రెండు సి130 ఈ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లను వినియోగిస్తోంది. సి17 విమానానికి నిర్వహణ ఖర్చు గంటకు 21వేల డాలర్లుగా అంచనా. సీ130 ఈ ఎయిర్‌క్రాఫ్ట్‌కు 68 వేలనుంచి 71 వేల డాలర్లుగా ఖర్చు అవుతోంది. దీనితో సి17 విమానం 12 గంటలప్రయాణానికి 2.52 లక్షల డాలర్లు అవుతుంటే సి130 విమానం అయితే 8.16 లక్షలడాలర్లనుంచి 8.52 లక్షల డాలర్లు వ్యయం అవుతున్నట్లు తేలింది. ఇసిఇ డైరెక్టర్ జాన్సన్ వెల్లడించిన గణాంకాలుచూస్తే డిపోర్టేషన్ విమానాల ఖర్చు గంటకు 17 వేల డాలర్లవుతున్నదన్నారు. 135 మంది సామర్థ్యం ఉన్న ఈవిమానంలో ఒక్కొక్కరిని పంపించేందుకు గంటకు 630 డాలర్లు ఖర్చవుతోందని చెప్పారు. ట్రంప్ బహిష్కరణ అపరేషన్‌చేపట్టాక మొత్తం ఖర్చుపై లెక్కలు వేయలేదన్నారు. ఖర్చుతో నిమిత్తంలేకుండా ప్రాదాన్యతా క్రమంలో అక్రమ వలసదారులను వేగంగా తరలించే లక్ష్యంతోనే అధికారులు పనిచేస్తున్నారు. భారత్‌కు చెందిన అక్రమ వలసదారులను సి17 విమానంలో తరలించగా వచ్చే 24 గంటల్లో భారత్‌కు వస్తారని అంచనా.

# రైతువేషంలో వెళ్లి అవినీతి కనిపెట్టిన భద్రక్ కలెక్టర్

**భద్రక్(ఒడిశా),ఫిబ్రవరి 4:** అవినీతిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేసేందుకు భద్రక్ జిల్లా కలెక్టర్ తానే స్వయంగా రంగంలోకి దిగారు. జిల్లా కలెక్టర్ దిలీప్ రౌత్రాయ్ అవినీతి ఆరోపణలు ఎక్కువ వస్తున్న ఒక ప్రాథమికవ్యవసాయ సహకారసొసైటీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని తనిఖీలుచేసారు. అయితే తాను కలెక్టర్‌గా కాకుండా షార్ట్స్‌వేసుకని టీషర్టు వేసి భుజాలపై ఒక తుండు వేసుకని తలకు టోపీ, ముఖానికి మాస్క్ ధరించి కట్షాహి సేవా సమయబాయా సమితి మండికి వెళ్లారు. ధామ్‌నగర్ బ్లాక్‌లో ఉన్న ఈ కేంద్రాన్ని సందర్శించి అక్కడిపరిస్థితులు నిశితంగా పరిశీలనచేసారు. మిల్లర్లు, సహకార సొసైటీలు క్వింటాలుకు అదనంగా ఎనిమిదినుంచి పది కిలోల ధాన్యం డిమాండ్‌చేస్తున్నట్లు గుర్తించారు. దీనితో సహేతుక నాణ్యత సగటు ప్రమాణాలను అతిక్రమిస్తున్నట్లు గుర్తించారు. మండినుంచి తిరిగి వచ్చిన వెంటనే కలెక్టర్ రౌత్రాయ్ సహకార సొసైటీల అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను పిలిపించుకని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ సొసైటీ కార్యదర్శికి షోకాజ్‌నోటీస్ జారీచేసారు.



మంగళవారం సమగ్ర సమాచార కరదీపికను ఆవిష్కరిస్తున్న చిన జీయర్ స్వామి

# ఆధ్యాత్మిక జ్ఞానమే ప్రాపంచిక విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది: చినజీయర్ స్వామి...

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మంచిని పెంచే వ్యక్తుల పరిచయాలను పదిగురికి అందించేందుకు ఒక బృహత్తర యత్నం జరగాలని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు.ఆధ్యాత్మిక, సాంస్కృతిక పీఠాలు,అలౌకి జ్ఞాన సంపదను అందించే వారి వివరాలను నిక్షిప్తం చేసి అందుబాటులో ఉంచడం చక్కని ప్రయోగమన్నారు. మల్లెతీగ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి, నవమల్లెతీగ మాసపత్రిక సంయుక్తంగా ప్రచురించిన 2025 సమగ్ర సమాచార కరదీపిక (డైరీ)ని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జీయర్ స్వామి మాట్లాడుతూ సర్వులకూ ఉపకరించే సమాచారం ఈ డైరీలో ఎంతో వుందన్నారు. సనాతర ధర్మ పరివ్యాప్తిలో భాగంగా విజయకీలాద్రిపై జరిగే బ్రహ్మోత్సవాల సమాచారం భక్తులకు తెలియపరచడంలో మీడియా వారు సహకరించాలన్నారు.ఒక క్షేత్రం అలౌకికామృతం లభిస్తుందంటే సరిపోదని,ఆ వివరాలు పదుగురికి తెలియాలన్నారు. నారాయణ సేవ గురించి తెలియాలి, ధార్మికంశాలు తెలియాలి,లౌకిక ప్రపంచీక విధానాలు తెలియాలి.తెలుసుకోవడం వలన మనస్సు వికసిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటాచారి, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్ ఆనంద్, కుర్రా సురేష్ బాబు పాల్గొన్నారు.

# తిరుపతి మేయర్ పదవికి గండం?

>> కత్వం ప్రధాన కారణాలుగానే విశ్లేషకులు అంచనావేస్తున్నారు. నిజంగా ఇదీ వైసిపికి పెద్ద దెబ్బగానే జనం కూడా భావిస్తున్నారు. కాగా కూటమి తరపున మునికృష్ణకు 26 ఓట్లు మద్దతుపలకగా వైసిపి అభ్యర్థి లడ్డుభాస్కర్‌రెడ్డికి 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో వైసిపి కార్పొరేటర్లు చేసేదిలేక అక్కడ నుండి బయటకు వచ్చారు. ఈ ఎన్నికలకు ముందే దాడులు, విధ్వంసాలు, ప్రతీకారాలు, క్యాంపు రాజకీయాలు చేసినా ఫలితం మాత్రం వైసిపి అందుకో లేక పోవడం ఇప్పుడునేతలు జీర్ణించుకోలేని పరిస్థితి.

**జరిగిన తప్పిదాలకు కార్పొరేటర్లు కన్నీళ్లు:** అందరూ ఊహించినట్లే తిరుపతి కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ కుర్చీలో టిడిపి పాగా వేయడంతో అనివార్యపరిస్థితుల్లో, భయపెట్టడంతో టిడిపికి ఓటువేశామని కొందరు వైసిపి కార్పొరేటర్లు తప్పు చేశాం..క్షమించండి అంటూ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, సమన్వయనేత అభినయ్‌రెడ్డి కాళ్ళపై పడి అవినాశ్, అమరనాథ్, అనిల్, మోహన్‌కృష్ణ వేడుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తామంటే ఓటువేశామని, వేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని భయపెట్టారని మొరవినించారు. వారిని ఓదార్చారు.

**ఎంఎల్‌సీదీ అదేదారి**

అనివార్యకారణాల వల్ల తాను జరిగిన ఓటింగ్‌కు వెళ్ళలేకపోయానని, అయితే తాను ప్రాణం ఉన్నవరకు జగన్‌తోనే ఉంటానని ఎంఎల్‌సి డాక్టర్ సుబ్రమణ్యం వివరణ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఏకంగా సాయంత్రం పద్మావతిపురంలోని భూమన ఇంటికి వెళ్లి భూమనను,. పార్టీ శ్రేణులను క్షమించమని కోరడం వెనుక ఆంతర్యమేమిటో తెలియాల్సి ఉంది. తనకు చావైనా ,బ్రతుకైనా వైసిపితోనేని ఉత్కంఠతతో చెప్పారు.

# కేంద్ర సహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు: మంత్రి లోకేష్

## ఢిల్లీలో బీజీ,బీజీగా లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్, స్టీల్ ప్లాంట్‌లకు నిధులు తెచ్చుకోగలిగామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సమిష్టి కృషితోనే ఇదంతా సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. మనమంతా కలిసికట్టుగా ఉండడం వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగామన్నారు. మంగళవారం ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్.. టీడీపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలతోపాటు బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని వారికి సూచించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అభినందించారు.అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్‌తో సహా అనేక సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారితో నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన నారా లోకేష్‌తో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలతోపాటు బీజేపీ నేతలు కలిసి మాట్లాడారు. ఈ మేరకు నారా లోకేష్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.ఇక లోకేష్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలుకున్నారు.రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**ఇంటర్ విద్యార్థి ప్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం కృష్ణా జిల్లా కానూరులో జరిగింది. కానూరులోని ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి గుర్రం.వేణునాథ్ (18) తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయాన్ని గమనించిన సహచర విద్యార్థులు సమాచారాన్ని హస్టల్ నిర్వహణాధికారికి తెలిపారు.వెంటనే ఆయన విషయాన్ని పోలీసులకు తెలియజేసారు. వేణునాథ్ స్వస్థలం తోట్లవల్లూరు మండలం గురువిందపల్లిగా తెలుసుకున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.వేణునాథ్ మానసిక వత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> తీసుకోనుంది. తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా మండలిలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-02-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
అష్టమి రా.12.36
భరణి రా.8.32
వర్జ్యం : ఉ.6.39-8.32
దు.మ.12.07-12.53
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆధ్యాత్మిక చింతన. ప్రముఖుల నుండి శుభవార్తలు వింటారు. వస్తులాభం. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం :** బంధువుల నుండి ధనలాభం పొందుతారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మిథునం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. వస్తు కొనుగోలు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటర్వ్యూలు అందుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు.

**సింహం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వస్త్రా కొనుగోలు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కలవరపాటు కలిగిస్తుంది. సోదరుల కలయిక.

**తుల :** చోరభయం. కుటుంబసభ్యులు ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం. జీవిత భాగస్వామి నుండి సాయం అందుతుంది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. ధనవ్యయం. ఆరోగ్యసమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వస్తుసేకరణ.

**మకరం:** కొత్త పథకాలకు రూపకల్పన చేస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. సేవకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పెడుతాయి. ఖర్చులు పెరుగుతాయి. బంధువుల కలయిక.

**మీనం :** ఉద్యోగ బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-02Pg3fVS.qxd:05-02Pg3fVS.qxd 1/1/02 7:37 AM Page 1





# నేత్ర పర్వం..అరసవిల్లి సూర్యుని నిజరూప దర్శనం

## - ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన దేవాదాయశాఖ

## - స్వామివారిని దర్శించుకున్న మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం అర్ధరాత్రి 12.30 గంటల నుంచి స్వామి వారికి క్షీరాభిషేకాలు ప్రారంభమయ్యాయి. స్వామి వారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూడా వేలాది భక్తులు తరలివచ్చారు. ముందుగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన దేవాదాయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాడ్రెన్ వినయ్ చంద్ పూజలు ప్రారంభించి ప్రభుత్వ లాంఛనాలతో పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి నిజరూప దర్శనాన్ని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ప్రజా ప్రతినిధులలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గ రమణమూర్తి, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంఎల్‌సి వరుదు కళ్యాణి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు ఉన్నారు.స్వామి వారి నిజరూప దర్శించుకున్న అధికారులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్,



జిల్ల ప్రధాన న్యాయమూర్తి జువైద్ అహ్మద్ మౌలానా, విశాఖపట్నం డిఐజి గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, వెంకటేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు భారీగా తరలి రావడంతో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అరసవల్లికి వచ్చే వాహనాల రాకపోకల ప్రత్యేకదారుల మీదుగా మళ్లించారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు చేపట్టిన పటిష్ట చర్యలతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా నిజరూప దర్శనం త్వరితగతిన జరిగింది. జిల్లా కలెక్టర్ పలుమార్లు స్వయంగా పర్యటించి క్యూలైన్‌లో ఉన్న వారికి క్యూలైన్‌లో దర్శనానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా భక్తులు ఏర్పాట్లుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదానాలు, మంచినీటి సరఫరా, పిల్లలకు పాలు, భక్తులకు మజ్జిగ వంటివి సరఫరా చేశాయి. ఇంద్రపుష్కరిణి గట్టుపై మహిళలు పిడకలపై ఆవుపాలు, బియ్యం, పంచదారతో పరమాన్నం తయారు చేసి, సూర్యనారాయస్వామికి నివేదించి పూజలు నిర్వహించారు.

# పోలవరం ప్రాజెక్టు కెపాసిటీ తగ్గించొద్దు

**రాష్ట్రానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం: ఎంపి మిథున్‌రెడ్డి**



**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. అవసరమైతే పార్టీలకు.రాజకీయాలకు అతీతంగా ఎంపీలతో కలిసి లోక్ సభలో పోరాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పోలవరం ప్రాజెక్ట్ కెపాసిటీని తగ్గించవద్దని మిథున్ రెడ్డి కోరారు. ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీలన్నారు.ఏడున్నర లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేలా ప్రాజెక్ట్ ని డిజైన్ చేశారని తెలిపారు. ప్రాజెక్ట్ ఎత్తును తగ్గిస్తూ బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టారన్నారు.. దీనివల్ల ప్రాజెక్ట్ కెపాసిటీ 194 టీఎంసీల నుంచి 115 టీఎంసీలకు పడిపోయిందని చెప్పారు. కేవలం 3.20 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు.

ఈ అన్యాయాన్ని ఎదిరించేందుకు టీడీపీ ఎంపీలతో కలిసి పని చేసేందుకు కూడా సిద్ధమేనని అన్నారు. కెపాసిటీ తగ్గిస్తే బనకచర్లకు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో క్రమంగా ఇంగ్లీష్ మీడియంను రద్దు చేస్తున్నారని విమర్శించారు.

# హంద్రీనీవా కాలువ వెడల్పు చెయ్యాల్సిందే!

**కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలి**

**ఎన్నికల వాగ్దానాన్ని కూటమి అమలు చేయాల్సిందే**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**అనంతపురం ఫిబ్రవరి 04 ప్రభాతవార్త బ్యూరో** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాయలసీమ ప్రజల మద్దతు కూడగట్టడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తెరమీదకు తెచ్చి హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యము చేపట్టి చివరి ఆయకట్టుకు నీళ్ల అందిస్తామని నమ్మబలికిన పెద్దలు అధికారం రాగానే మాట మార్చడం భావ్యం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని హంద్రీనీవా సుజల స్రవంతి జిల్లా కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలను, రైతు సంఘాల నాయకులను కలుపుకొని ధర్నా చేపట్టిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ కర్నూలు జిల్లా మల్యాల నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు కృష్ణా జలాలను మళ్లించడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వాలు రైతుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంచి చివరి ఆయకట్టుకు నీళ్ల ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు మాట మారుస్తున్నారన్నారుని ఆరోపించారు. పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో కాలువ వెడల్పు చేసి 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడంతో పాటు 30లక్షల మందికి త్రాగు నీరు అందించాలనేది ప్రధాన డిమాండు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని 50 సంవత్సరాలుగా పోరాటం జరుగుతుంది గుర్తు చేశారు. ప్రభుత్వం రైతులకు అనుగుణంగా క్రిష్ణా జనులను తోడి అందించాల్సింది పోయి కాంక్రీటు లైనింగ్ చేపట్టి రైతులను నష్టాలకు గురి చేస్తే ఉద్యమిస్తామన్నారు. మొదటి పేజ్ కింద 14 టీఎంసీల నీటి వాడుకోవాల్సి ఉండగా కాలువ సామర్థ్యం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెండోదశ కింద లైనింగ్ పనులు చేపట్టి కుప్పం వరకు నీళ్ల తీసుకెళ్లడానికి చంద్రబాబు చేసిన కుయుక్తులను బయటపెట్టారు. గోదావరి నీళ్ల బనకచర్ల వరకు కాలువ తవ్వి నీళ్ల ఇస్తామంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా కాలువ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నాడని ప్రశ్నించారు. రాయలసీమలోని చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లా రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులపై శీతకన్ను ఎందుకన్నారు. మదనపల్లిలో ఇప్పటికే రైతులు ఆందోళన మొదలుపెడితే అనంతపురం కర్నూలు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. 30 సంవత్సరాలుగా కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లింపు నినాదం కొనసాగుతూనే ఉందని 1995లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన విషయం గుర్తు చేశారు. ముఖ్యమంత్రులు మారిన రాయలసీమ రైతాంగ సమస్యలు మాత్రం అక్కడే ఉన్నాయన్నారు. మూతి ముందా తోక ముందా అనే చందంగా చంద్రబాబు వ్యవహారం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రెండో దశ లైనింగ్ పనులు వెంటనే ఆపివేయాలని కాలువ సామర్థ్యం పెంచి చెరువులకు నీళ్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కాలువ సామర్థ్యం నానాటికి తీశికట్టు చందంగా మారిందని అన్నారు. అనంతపురం జిల్లాలో శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి చెరువులుఉన్నాయన్నారు.



హంద్రీనీవా డిప్యూటీ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ, సిపిఎం నేతలు

# టిటిడిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

## - స్వామివారికి అలంకారం చేసిన 'పడవల' దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త** బెజవాడలో తొలిసారిగా టిటిడి కళ్యాణమండపం మాడవీధుల్లో శ్రీ స్వామి వారిని తిరుచ్చిపై భక్తులు ఊరేగించడం విశేషతను సంతరించుకుంది. టిటిడిలో మంగళవారం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకే రథ సప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు తోమాల సేవను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని వివిధ రకాల వర్ణాల పుష్పాలతో వీనులవిందుగా అలంకరించారు. 7.05 నిముషాలకు స్వామివారిపై సూర్య కిరణాలు పడిన వెంటనే పండితులు వేద మంత్రాల ఘోషను నిర్వహించగా,భక్తులు ఆదిత్య హృదయాన్ని పఠించారు. అనంతరం ముస్తాబైన స్వామివారి ఉత్సవ మూర్తిని 'తిరుచ్చి'పై ఆసనంగా ఉంచి మాడవీధుల్లో ఊరేగించారు. విశేష అలంకార ప్రియుడైన స్వామివారికి మూల,మూలల మహిళలు హారతులిచ్చారు.దాదాపు 400 మంది వరకు భక్తులు వీనులవిందుగా హారతులిచ్చిన వైనం కనువిందు చేసింది. ఆలయ అర్చకులతో పాటు ఆలయ ముఖ్య అధికారులు,సూపరింటెండెంట్ మల్లిఖార్జునరావు,లలిత,రమాదేవితో పాటు స్వామివారికి పూలతో విశేష అలంకారం నిర్వహించిన పడవల ఏడుకొండలు-శాంతిశ్రీ దంపతులు,విజయకుమార్-సునీత దంపతులు,ప్రసాదరెడ్డి, సుబ్రహ్మణ్యం దంపతులు,తులసి,రాజేశ్వరి,రామకృష్ణ,వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అర్చకుల వేదమంత్రాలు,భక్తుల గోవింద నామస్మరణలతో ఆద్యంతం టిడిపి ప్రాంగణం భక్తి పారవశ్యంతో మునిగిపోయింది.న భూతో బన భవిష్యత్ అనే రీతిలో టిటిడి ప్రాంగణంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆద్యంతం మహిళా భక్తులు విరివిగా తరలి రావడంతో, భక్తుల గోవింద నామాలతో టిటిడి ప్రాంగణం భక్తి పారవశ్యంతో మునిగి తేలింది.



మాడ వీధుల్లో స్వామి వారు

# సిబిఐ కోర్టు స్పెషల్ పిపిగా వెన్నా కళ్యాణ చక్రవర్తి



**విజయవాడ,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త** సిబిఐ కోర్టు సెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వెన్నా కళ్యాణ చక్రవర్తి నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో మూడేళ్ళ పాటు కొనసాగుతారు. ఈయన తండ్రి సీనియర్ న్యాయవాది అయిన వెన్నా రమేష్‌చంద్రబాబు గతంలో విజయవాడ మహిళా కోర్టుకు ఎపిపిగా సుదీర్ఘకాలం పాటు పనిచేశారు.ఆయన హయాంలో 95 శాతం సక్సెస్ రేటును సాధించి,నిందితులకు కఠిన శిక్షలు పడేటట్లు చేసి,అప్పటి పోలీస్ కమీషనర్ నుండి ప్రశంసలు కూడ అందుకున్నారు. ఆయన వద్ద నుండి మెళుకువలను సంగ్రహించిన ఆయన తనయుడైన కళ్యాణ చక్రవర్తి ఆయన అడుగుజాడల్లోనే నడిచి,అత్యంత ప్రతిష్టాత్మక మైన సిబిఐ కోర్టు ఎపిపి పదవికి నియమితులయ్యారు.

# ప్రపంచ విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్‌లలో జిఎంఆర్ఐటికి గుర్తింపు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిహెచ్ఈ) సబ్జెక్టు వారీగా ఇచ్చిన వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025లో ఇంజనీరింగ్ విభాగంలో జిఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జిఎంఆర్ఐటి) రాజాం చోటు దక్కించుకున్నట్లు జిఎంఆర్ఐటి మేనేజ్‌మెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్ 2025 కోసం 97 దేశాల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన 1488 విశ్వవిద్యాలయాలు పాల్గొనగా 18 కఠినమైన పనితీరు సూచికల ఆధారంగా విశ్లేషించి ర్యాంకింగ్‌లను ఇచ్చారని వారు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్, స్టాన్ఫర్డ్, ఎంఐటి మరియు ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తమ అగ్ర స్థానాలను కొనసాగించగా, ఉన్నత విద్య రంగంలో పెరుగుతున్న ప్రభావాన్ని సూచిస్తూ భారతదేశం నుంచి 87 విద్యాసంస్థలు ర్యాంకింగ్స్ పొందాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి 7 విశ్వవిద్యాలయాలు మరియు ఇతర విద్యాసంస్థలు ఈ ర్యాంకింగ్‌లో చోటు సంపాదించగా వాటిలో అటానమస్ విద్యాసంస్థ అయిన జిఎంఆర్ఐటి ర్యాంకింగ్‌ను దక్కించుకుని ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. ఈ గుర్తింపు ద్వారా జిఎంఆర్ఐటి తన పరిశోధనలలో నైపుణ్యతను, విద్యావిధానంలో నవీకరణల పట్ల అంకితభావాన్ని తెలియ జేస్తుందని, ఈ ఘనతను సాధించడంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారికి జిఎంఆర్ఐటి మేనేజ్‌మెంట్ అభినందనలు తెలిపారు.

# సిఎం చంద్రబాబు పాలన సుభిక్షంగా సాగుతుంది

## - ప్రముఖ అవధాని,మాడుగుల నాగఫణిశర్మ



మాడుగుల నాగఫణిశర్మకు జ్ఞాపికను అందిస్తున్న ముఖ్యమంత్రి

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత లేరని ప్రముఖ అవధాని,సరస్వతీ ఉపాసకులు పద్మశ్రీ అవార్డు ప్రకటించబడిన మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ. చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని...ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని...ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. పద్మశ్రీ వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు...ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందన్నారు..ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్ళ, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు ఊహించారని అన్నారు. ఐటీ కంపెనీలతో రూపురేఖలు మారిపోతాయన్నారు.

# తిరుమల సమాచారం

## సప్తవాహనాలపై సప్తగిరీశుడు అభయం

### - వరుసగా వివిధ అలంకరణల్లో స్వామివారు



**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథిసూర్యజయంతి పర్వదినాన మంగళవారం ఉదయం నుండి రాత్రి వరకు ఏడుకొండలస్వామి ఏడువాహనాలపై అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చాడు. సాధారణంగా ఏడాది బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు 16 వాహనసేవలు జరిగితే రథసప్తమిన ఒకేరోజు ఏడువాహనాలపై ఊరేగడం విశేషం. మంగళవారం ఉదయం తొలివాహనంగా 5.30గంటలకు శ్రీమన్నారాయణుడిగా సూర్యప్రభవాహనంపై దర్శనమిచ్చిన కలియుగదేవుడు ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభవాహనసేవలపై ఊరేగారు. చక్రస్నానమహోత్సవాన భక్తులు స్వామివారి పవిత్రపుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు. అత్యంత ప్రధానమైన గరుడసేవలోనూ లక్షలాదిమంది భక్తులు మాఢవీధుల్లోఉండి మలయప్పస్వామిని దర్శించుకుని ముక్తిపొందారు. గంట విడిదిలో ఊరేగిన ఒక్కో వాహనసేవను ఆద్యంతం భక్తులు భక్తితో వీక్షించి స్వామివారికి కర్పూరహారతులిచ్చారు. ఆపదమొక్కులవాడా గోవిందా...వేంకటరమణ గోవిందా,కరుణించుస్వామీ అంటూ వేడుకున్నారు. ఆలయ మాఢవీధుల్లో ఉన్న ప్రతి భక్తునికి సంతృప్తికరంగా, ఆనందంతో అన్నప్రసాదాలు, టీ, కాఫీ, మజ్జిగ, తాగునీరు ఇలా సకల సౌకర్యాలు అందించడంతో ఎంతో దూరంనుండి వచ్చిన భక్తులు పరవశమయ్యారు. ఈ వాహనసేవల్లో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు. టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం. ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యులు జ్యోతులనెహ్రూ, ఎంఎస్‌రాజు, భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సదాశివరావు, నరేశ్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ మణికంఠచందోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణుడుగా సూర్యప్రభపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసనప్తమితిథిన సూర్యజయంతి పురస్కరించుకుని మంగళవారం ఉదయం సప్తగిరీశుడు సూర్యప్రభవాహనంపై శ్రీమన్నారాయణుడిగా భక్తులను కటాక్షించాడు. ఏడాదిలో తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలు జరిగితే సూర్యజయంతిన ఒకేరోజు ఏడు వాహనాలపై శ్రీనివాసుడు దర్శనమివ్వడం ప్రత్యేకత. మంగళవారం ఉదయం 5.30గంటలకు మలయప్ప స్వామిని ఆనంద నిలయంలో కొలువు దీరిన శ్రీమన్నారాయణుడిగా అలంకరించిన అర్చకులు వాహనమండపం వద్ద సూర్యప్రభవాహనంపై కొలువుదీర్చారు. అర్చకులు కర్పూర హారతులిచ్చి అనంతరం వాహనం కదిలింది. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్థుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ముందురోజురాత్రి నుండి దేవుని దర్శనం కోసం నిరీక్షించిన భక్తులకు ఒక్కసారిగా దర్శనం కలగడంతో గోవింద నామస్మరణలతో మాఢవీధులు మారుమోగాయి. సప్తఅశ్వవాహనంతో రూపొందించిన సూర్యప్రభవాహనంపై శ్రీమలయప్ప స్వామి కన్నులవిందుగా భక్తులకు అభయమిచ్చాడు. మాఢవీధుల్లో స్వామివారికి భక్తులు కర్పూరహారతులిచ్చి గోవిందా... వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు.సూర్యుడు సకలరోగ నివారకుడు. ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత, ఔషధీపతిఅయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ వాహనంలో స్వామివారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. తొలివాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు.



టిటిడి ఇఒ శ్యామల రావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం. ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యులు జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సదాశివరావు, నరేశ్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ మణికంఠచందోలు పాల్గొన్నారు.


Ref.B1/25/2020, dt.04-02-2025

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

**ఫారమ్ నెం. VI (ఎ)**

(2013,భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ (19) సబ్ రూల్ (1) ననుసరించి)

**ప్రాథమిక ప్రకటన**

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన తూర్పు గోదావరి జిల్లా,గోకవరం మండలం, గోకవరం గ్రామం నందలిడి-పట్టా భూమి ప్రజాహిత కార్యాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం వలన దేవీపట్నం మండలంలో పూడిపల్లి గ్రామంలో ఇళ్ళు/కట్టడములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కాలనీ నిర్మాణం కొరకు భూమి స్థలసేకరణ నిమిత్తముభూమి అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున 2013,భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలలో నిష్పాక్షిక నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం నందలి 11 వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందు మూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ ప్రభావం మదింపు (ఇఐఏ) క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వ శాఖ వారి లేఖ నెం. జె-12011/74/2005-1ఎ1, తేది. 25.10.2005 ప్రకారం జారీ చేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రభావిత కుటుంబాలకు పునరావాసం మరియు పునస్థాపన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖ ది. 10.05.2020వ తేదీన జారీ చేసిన జి.ఓ.యం.యస్. నెం.42 ప్రకారం ప్రాజెక్టు నిర్వాహకులు నియమించబడినారు.

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారము యిచ్చియున్నారు.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ఈ ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదాఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్-15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనను ప్రచురించబడిన తేదీ నుండి 60(అరువది) దినములలోగా కలెక్టరు/ ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

జిల్లా : తూర్పుగోదావరి మండలం : గోకవరం గ్రామం : గోకవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం./ స.డి.నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ.సెంట్లు | భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ. సెంట్లు | సంబందిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | చెట్లు/కట్టడము లు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1. | 381/3ఎ | ప్ర. నంజ | 4.99 | 1.00 | శ్రీమతి కొట్టేటి మహాలక్ష్మి (భర్త)(లేటు) సింహాచలం | స.నెం 382 | స.నెం 384 | స.నెం 381-3B | స.నెం 380 | టేకుమామిడి-26 పామాయిల్-2 ఉసిరి-1 వేప-4 టేకు-4 |
| మొత్తం : | | | 4.99 | 1.00 | | | | | | |

ప్రదేశం: రాజమహేంద్రవరం.
తేది: 04-02-2025

సం/- ఎస్. సరళ వందనం
ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్
రాజమహేంద్రవరం

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే ఏకైక లక్ష్యం సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# విద్య ఎవరి పరం?


నిధులు, విధుల కోసం కొట్లాడిన తెలంగాణకు ఇప్పుడు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విసి నియామకాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల నియామకానికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలను వ్యతిరేకించే పరిస్థితి ఎదురైంది. కొత్తమార్గదర్శకాలను బట్టి నిధులు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కించే యుజిసి ఉన్నత విద్య నియామకాలపై ఆంక్షలు పెట్టడం సమంజసంగా లేదనే అభిప్రాయాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంలు వ్యక్తం చేస్తున్నారు. యుజిసి ముసాయిదా ప్రకారం వర్సిటీల స్వతంత్రత దెబ్బతింటుందని విద్యావేత్తలు భావిస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించడం యుజిసికి తగదని చెప్పారు. ఈ మార్గదర్శకాల ముసాయిదాపై కేరళ, తమిళనాడు రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. యుజిసి ప్రతిపాదిత ముసాయిదాను అమల్లోకి వస్తే వర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకాల్లో రాష్ట్రాలకు ఏలాంటి నియంత్రణ అధికారం ఉండదు. కేంద్రం ఎవరినైనా నియమించవచ్చు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందే అవకాశం ఇస్తే వారి బోధన సరైన స్థాయికి ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యుజిసి తీరు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నందున అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. యుజిసి కొత్త విద్యా విధానం 2020 కొత్త మార్గదర్శకాలను అమలు ఆధారంగా ఉన్నత విద్యాసంస్థలకు గ్రేడింగ్‌ని అందజేస్తాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకం కాబట్టి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. విద్యపై రాష్ట్ర ప్రభుత్వమే 85 శాతం వ్యయపరుస్తోంది. అలాంటప్పుడు రాష్ట్ర విశ్వవిద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉంచాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఈ మార్గదర్శకాలు రాష్ట్ర విద్యావ్యవస్థకు విరుద్ధంగా ఉన్నాయన్న విషయం ఈపాటికేవన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష గ్రామీణ, ఆంగ్లేతర మాధ్యమ విద్యార్థులకు సీట్లనివ్వ నిరాకరిస్తే అది పెద్ద సంక్షోభానికి దారితీస్తుంది. విద్యార్థుల పాలిట నాలుగు సంవత్సరాల డిగ్రీ ఒక భారం మాత్రమే. బహుళ ప్రవేశ, నిష్క్రమణ వ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తును నష్టం చేయగలవు. ఉపాధ్యాయులకు లెక్కకు మించిన క్రమశిక్షణా చర్యలు వారిలో నైపుణ్యాన్ని తగ్గించగలవు. వైస్ ఛాన్సలర్లుగా బయట నిపుణులను నియామకం చేస్తే వ్యవస్థ వినాశనానికి దారితీస్తుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో ప్రవేశించి వారి ధోరణిలో వారు ప్రసంగించడం, రాజకీయ ప్రస్తావనలు వలనవిద్యా సంస్థలను కలుషితం చేయవచ్చు. ఇలాంటి ప్రతిపాదనలు విశ్వవిద్యాలయాల విద్యా నైపుణ్యాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సంఘాలు కొత్త మార్గదర్శకాలతో నష్టపోతాయి. యుజిసి కొత్త మార్గదర్శకాలలో చెప్పుకోదగిన ప్రతికూలతలున్నాయి. ఇంతవరకు నడచిన విద్య విధానాలలో కేవలం అకడమిక్ అర్హతలున్న వారినే వైస్ ఛాన్సలర్‌గా ఎంపిక చేసేవారు. కొత్త ప్రతిపాదనలను బట్టి చూస్తే ఎంతో అత్యంత ప్రధానమైన ఈ పదవికి విద్యావేత్తలు కానక్కర్లేదు. విద్యార్హతలు లేనివారిని కూడా నియమించుకోగల అవకాశంఉంది. యూనివర్సిటీల ఛాన్సలర్‌లుగా గవర్నర్లను నియమించరాదని జస్టిస్ మదన్ మోహన్ పూంచి కమిటీ నిర్దేశించింది. కానీ దానికి భిన్నంగా విసిల నియామక కమిటీ ఛైర్పర్సన్ నియామకానికి గవర్నర్‌కు అధికారమిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాదినేతకు గవర్నర్‌కు సఖ్యత లేక తమిళనాడులో చాలా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చివరికి వారి వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. ఇలాంటి పరిస్థితే గతంలో తెలంగాణలో కూడా ఉండేది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది. కేంద్ర ప్రభుత్వజోక్యం ఎక్కువయ్యే పరిస్థితి ఉంటుంది. ఇక కాంట్రాక్టు టీచర్ల విషయానికొస్తే ఇంతవరకు ఉన్న పది శాతం నియామక నిబంధనకు నీళ్ళొదిలేశారు. ఇలాంటి నిబంధనలతో యుజిసి ముసాయిదాను యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఎన్నో నిబంధనలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నందున యుజిసి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం మేలు. కాలేజీ టీచర్ల నియామకాలు, ప్రమోషన్‌లకు నిర్దేశించిన విధానాలు, విద్యా ప్రమాణాలు నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఫిబ్రవరి 5 లోగా అభిప్రాయాలు తెలపాలని కోరుతున్న యుజిసి ప్రతిపాద నలపై ఉన్నత విద్యావేత్తలు పెదవి విరుస్తున్నారు. ఆ నిర్ణయాలు ఏవీ ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేవి కావని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ముసాయి దాను బట్టి ఉన్నత విద్యా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తప్పించా లన్నదే యుజిసి ఆలోచనగా కనపడు తోంది. అకడమిక్ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా టీచర్లు పనితీరు లెక్కించే విధానం ఉండేది. అలాగే ప్రమోషన్లు కూడా. తాజా నిబంధనల్లో ప్రతిభ ఆధారిత ప్రమోషన్ల విధానం ఆహ్వానించదగినదే! కాగా అందు కోసం రూపొందించిన సంక్లిష్టమైన విషయాలపై విద్యా వేత్తలు, మేధావుల సంఘాలతో చర్చించి నిర్ణయించడం మేలు! ఈ నిబంధనలు కొత్తగా ఉద్యోగాల్లోకి చేరే వారికి సమంజసం కాదని టీచర్ల సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

అభిప్రాయాలు మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

# క్లీన్ ఎనర్జీ దిశగా భారత్ అడుగులు

*శిలాజఇంధనాల కంటేచాలా సురక్షితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యంగల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతిని కాంక్షించే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి.*

**యేచన్ చంద్ర శేఖర్**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల పారిశ్రామికీకరణ ప్రధానంగా బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం వంటి శిలాజ ఇంధనాల ద్వారా సాధ్యమైంది. ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే ప్రపంచ దేశాలు సౌర పవన శక్తి వంటి ప్రత్యామ్నాయ, పునరుత్పాదక వనరులకు తెరలేపాయి. 1950లలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన అణు విద్యుత్ కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు శిలాజ ఇంధనాల కంటే చాలా తక్కువ కాలుష్య కారకాలను వెదజల్లే ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తి అవకాశాన్ని అందించాయి. 1970లలో తలెత్తిన ఇంధన సంక్షోభం ఆకాశాన్నంటిన చమురు ధరల నేపథ్యంలో మరిన్నిదేశాలు అణువిద్యుత్ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా 1970 నుండి 1985 మధ్యకాలంలో చాలా రియాక్టర్లు నిర్మించబడ్డాయి. నేడు, అణుశక్తి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో దాదాపు 10 శాతం తీరుస్తోంది. 32 దేశాలలో ప్రస్తుతం 439 అణువిద్యుత్ కేంద్రాలు పనిచేస్తుండగా దాదాపు 55 కొత్త రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయి. 2020లో, 13దేశాలు తమ మొత్తం విద్యుదుత్పత్తిలో కనీసం 25 శాతం అణుశక్తి ద్వారా సాధించాయి. అణుశక్తి ఉత్పాదనలో ఇప్పటివరకు అమెరికా, చైనా,ఫ్రాన్స్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెరికా60శాతంశిలాజ ఇంధనాల ద్వారా 40 శాతం పునరుత్పాదక అణుశక్తిద్వారా విద్యుదుత్పత్తి చేస్తోంది. చమురు దిగుమతులను విచ్ఛిన్నం చేయాలనే అంతిమ లక్ష్యంతో ఫ్రాన్స్1970లలో తన అణు విద్యుత్ పరిశ్రమను విస్తరించనారంభించింది. ఈ చర్యభారీ పరిమాణంలో ఉద్గారాలను తగ్గించడంతో పాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసింది. ప్రస్తుతం ఫ్రాన్స్ 56 ఆపరేటింగ్ రియాక్టర్లతో మొత్తం విద్యుదుత్పత్తిలో 70శాతం అణుశక్తిపై ఆధారపడుతోంది. భారత ప్రభుత్వం కూడా 2030 నాటికి మొత్తం దేశీయ విద్యుదుత్పత్తిలో 50 శాతం అణుశక్తి వంటి కార్బన్‌ఉద్గారాలను విడుదల చేయనివనరుల నుండి ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగడంతో పాటు 2040నాటికి 11,000 మెగావాట్ల కొత్త అణు విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని కూడా జోడించాలని ఆశిస్తోంది. అణుశక్తి తక్కువ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తిచేస్తుంది కాబట్టి దీనిని స్వచ్ఛమైన శక్తి (క్లీన్ ఎనర్జీ) వనరుగా పరిగణిస్తారు. 2024-25 ఆర్థికసర్వేలో, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు భారతదేశం తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మారడంలో అణుశక్తి ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించడం, ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద తక్కువ కార్బన్ విద్యుత్ వనరు కావడంతో 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణుశక్తిని అభివృద్ధిచేయాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.20,000 కోట్లతో అణుశక్తి మిషన్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఈ మిషన్ 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. చిన్న అణు విచ్ఛిత్తి రియాక్టర్లను కర్మాగారాల్లో అభివృద్ధి చేసి, తరువాత ఇతర ప్రదేశాల్లో స్థాపించవచ్చు. ఇవి సాధారణంగా సాంప్రదాయ అణు రియాక్టర్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రస్తుతం, భారతదేశంలో శిలాజేతర ఇంధన వనరులనుండి చేపడుతున్న మొత్తం శక్తి ఉత్పత్తిలో అణుశక్తి వాటా కేవలం 2.49శాతం మాత్రమే. దేశంలో అణుశక్తి ఉత్పాదన నెమ్మదిగా ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుతో, వేగం పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో అణు విద్యుత్ కేంద్రాలను నిర్వహిస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐఎల్), మొదటిసారిగా భారత్ చిన్న రియాక్టర్లను



ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ కంపెనీల నుండి పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశ అణువిద్యుత్ రంగాన్ని వికేంద్రీకరించడానికి అధికారిక చర్యలు చేపట్టింది. ఆరు సంవత్సరాల తర్వాత, గత సంవత్సరం, గుజరాత్‌లోని ఒక అణు విద్యుత్ కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లను ప్రారంభించిన ఎన్పీసిఐఎల్ ఇప్పుడు సంవత్సరానికి ఒక అణు రియాక్టర్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టాటా పవర్ ఈ రంగంలోకి ప్రవేశించాలని యోచిస్తున్న ప్రైవేట్ కంపెనీలలో మొదటిది కాగారిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టి, అదానీ గ్రూప్, వేదాంత కూడా అణుశక్తిలో పెట్టుబడులకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వలన సాంకేతికపురోగతి, కార్యాచరణ సామర్థ్యం పెంపు, ఉత్పాదక ఖర్చుల తగ్గింపు, భద్రతా ప్రమాణాలను మెరుగు, అధిక మూలధన అవకాశం, భారీ అణుప్రాజెక్టుల ఆర్థిక సవాళ్ల పరిష్కారం, పోటీతత్వం, ఉత్తమ పద్ధతుల అమలు, అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞాన లభ్యత, ఉపాధి అవకాశాలు లాంటివి సానుకూల అంశాలు. కాగా, ఖర్చులను తగ్గించే విధానాల కారణంగా భద్రతా ప్రమాణాల రాజీవలన ప్రమాదాలకు ఆస్కారం, సున్నితమైన అణు సాంకేతిక పరిజ్ఞానాల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం, ప్రైవేట్ భాగస్వామ్యం వలన కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాలపై విదేశీ యాజమాన్యం, నియంత్రణ,పరిమితనియంత్రణ, లాభదాయకతపై దృష్టి కారణంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల భద్రత అణుశక్తి దీర్ఘకాలిక స్థిరత్వంపై రాజీ పడే అవకాశం లాంటివి ప్రతికూలాంశాలు. దాదాపు సున్నా కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేయని కారణంగా అణుశక్తిని తరచుగా క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ అని పిలుస్తారు. ఇతర పద్ధతుల ద్వారా శక్తి ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను కాల్చడం ద్వారా వెలువడే కాలుష్య కారకాలను అణుశక్తి ఉత్పత్తితో నిరోధించవచ్చు. ఇది యురేనియం అణువులను విభజించి విచ్ఛిత్తి ప్రక్రియ ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. విచ్ఛిత్తి ద్వారా విడుదలయ్యే వేడిని ఆవిరిని సృష్టించడానికి ఉపయోగిస్తారు. ఇది శిలాజ ఇంధనాల ద్వారా విడుదలయ్యే హానికరకమైన ఉప ఉత్పత్తులు లేకుండా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి టర్బైన్‌ను తిరిగేలా చేస్తుంది. బొగ్గు, చమురు లేదా గ్యాస్ విద్యుత్ ప్లాంట్ల మాదిరిగా అణు విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ ఉత్పాదన సమయంలో కార్బన్ డై ఆక్సైడ్ ను ఉత్పత్తి చేయవు. ప్రపంచంలోని కార్బన్ రహిత విద్యుత్తులో మూడింట ఒక వంతు విద్యుత్తు అణు రియాక్టర్ల ద్వారా ఉత్పత్తి కావడమే కాకుండా వాతావరణ మార్పు లక్ష్యాలను చేరుకోవడంలో కూడా కీలక భూమికనిర్వహిస్తాయి. ఉద్గారాలను తగ్గించడంలో ఫ్రాన్స్ సాధించిన విజయాన్ని అణుశక్తి ప్రధాన అనుకూలాంశానికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొనవచ్చు. అణుశక్తి శుభ్రంగా ఉండి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేయకుండా కాలుష్యరహిత శక్తిని అందిస్తుంది. చాలామంది భావిస్తున్నట్లుగా కాకుండా, అణు కర్మాగారాలలోని శీతలీకరణ టవర్లు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడంతో వాతావరణంలోకి ఎటువంటి కాలుష్యకారక లేదా రేడియోధార్మిక పదార్థాలు విడుదల కావు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అన్ని శక్తి ప్రత్యామ్నాయాలతో పోలిస్తే, అణుశక్తి నిజానికి అత్యంత పరిశుభ్రమైన వనరులలో ఒకటి. అణుశక్తిని గ్రీన్‌సోర్స్ ఆఫ్ ఎనర్జీగా వర్గీకరించడం ద్వారా యూరోపియన్ కమిషన్ ఇటీవల అణుశక్తిపై స్పష్టమైన వైఖరిని తీసుకుంది. అణు రియాక్టర్ల నుండి వచ్చే అత్యంత రేడియోధార్మిక విషపూరిత ఉప ఉత్పత్తులు పదివేల సంవత్సరాల పాటు రేడియోధార్మికతను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, వాతావరణ మార్పు కంటే కూడా దీనిని చాలా సులభంగా పరిష్కరించగల పర్యావరణ సమస్యగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే, అణుశక్తిఉత్పత్తి ద్వారా ఉత్పత్తి అయ్యే అణువ్యర్థాలలో 90శాతం వరకు పునర్వినియోగించవచ్చు. శిలాజఇంధనాల కంటేచాలా సురకితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యం గల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వ శాంతినికాంక్షించే దేశంగా వసుదైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి. ●

# రూపాయి పతనాన్ని ఆపలేరా..!

**మేకిరి దామోదర్**

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్‌టైం కనిష్టానికి పడిపోయి, రూ.87.29 క్షీణించి పాతాళానికి పడిపోయింది. ఇంతేకాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధికమొత్తంలో చెల్లించాల్సి వస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్లమేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి. ఈపరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు, విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థికలోటు తీవ్రమోతుంది. రూపాయి విలువ క్షీణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి90కి వరకు చేరిన ఆశ్చర్యపడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడేఇబ్బందులు తగ్గుతాయని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్యమార్కెట్లో రూపాయివిలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ట దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 87.29 కనిష్ట స్థాయికి దిగజారింది. 2015 66.15/ 2016,67.93/ 2017 63.87/2018,69.77/ 2019,71.38/2020,73.07/ 2021,74.34/ 2022,82.74/ 2023,83.21/2024, 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. తాజాగా 3,జనవరి, 2025న, రూ. 87.29పాతాళానికి దిగజారింది.ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ, దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. దుబారా పెరిగిపోవడం ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం,35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి.అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికిదారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి.అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం,పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతిప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి.మన దేశంలో అవినీతి,నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ●

# ప్రజావాక్కు



## ఈసారి కూడా నిరాశే!

కేంద్ర ప్రభుత్వం గత శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రైవేటు రంగం పి.యస్.యుసంస్థల్లో దశాబ్దాలుగాపనిచేసి పదవీ విరమణపొందిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995 (ఇ.పి.యస్95) పథకం కింద వచ్చే పెన్షన్ 7500కు పెంచేప్రకటన ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా పెన్షన్ దారులు అంతా ఎంతో ఆశతో ఎదురుచూసారు. వేతనజీవులకు మాత్రమే కొంతఊరట కల్పించి పెన్షన్ దారుల విషయంలో ఏ విధమైన ప్రకటన లేకుండా చేతులు దులుపుకుంది. ఈసారి కూడా బడ్జెట్‌లో మినిమమ్ పెన్షన్ పెంపు ప్రకటన రాకపోవటంతో పెన్షన్‌దారులు అంతా చాలా నిరాశ చెందుతున్నారు.ఈ మధ్యకాలంలో కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏ చదువు,ఉద్యోగం చేయని వారికి నెలకు నాలుగు వేల రూపాయలు వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## చేతివృత్తులకు ఆర్థిక సహాయం

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన పథకాలలో పీఎం వి స్వనిధి కూడాఒకటి.చిరువ్యాపారులకు ఇది కల్పవృక్షం లాగా ఉంటుంది.ఈబడ్జెట్‌లో కూడా దీనికి అధిక నిధులు కేటాయించడం చిన్నవ్యాపారులకుబాసటగా ఉంటున్నది. దేశంలో ఈ పథకంకింద ఇప్పటికే 6.8మిలియన్ల మంది విధి వ్యాపారులు ఈపథకం కింద లబ్ధిపొందుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఇన్ ఫార్మల్ రంగం వారు చేతి వృత్తులు చేపట్టే వారికి ఆర్థిక సహాయం చేయ డం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇక అంత మాత్రమే కాదు వీరికి జీవిత బీమా కూడా వర్తింప చేస్తే ఈ పథకం ఒక గేమ్ చేంజర్ అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

## భారత రత్నగోల

బ్యాంకుల్లో కానీ పేరున్న మంచిసంస్థల్లోకానీ పెద్ద హోదాలో పనిచేస్తున్న వారు తమ పలుకుబడిని, పరపతిని ఉపయోగించి తమ వారుసులకి ఉద్యోగం ఇప్పించుకోవటమనేది గతంలోబాగా జరుగుతుండేది.అవార్డుల విషయంలోనూ ఇప్పుడు అలానేజరుగుతోంది.దేశానికి ఎంతగొప్ప సేవ చేసినవారికి ఇచ్చే భారతరత్న అవార్డును ఇవ్వాలంటూ కొందరు చాలా ప్రయత్నం చేస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

## పరిష్కారం కాని కేసుల పరిస్థితి ఏమిటి?

తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్‌విచారణ వలన ఏమైనా ప్రయోజనం ఆశించవచ్చా? ఇప్పటికే కల్తీ నెయ్యిపై జరిగిన దర్యాప్తు పరిస్థితి తెలియదు.అలాగే గతంలో పింక్‌డైమండ్ పోయిందని, దానిపై పలుఆరోపణలు చోటుచేసుకోవడం, పరువునష్టం దావా న్యాయస్థానం విచారణలో కొనసాగుతోంది?ఇవేకాకుండా టిటిడి నమోదు చేయించిన పలు కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు! మరి ఇలాంటి విచారణలు ఎవరిని మభ్య పెట్టడానికి? తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తులు, విచారణల స్థితి గతులతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలి. అలాగే వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో కూడా ప్రజలకు చెప్పాలి! భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పాలక మండలి పూర్తి పారదర్శకంగా పని చేస్తేనే విలువ, గౌరవం పెరుగుతుంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ప్రభుత్వ బడులను మెరుగుపరచాలి

ఇటీవల జరిగిన సర్వేలో పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో కన్నాచాలా తక్కువ కనిపించింది. ప్రభుత్వపాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశాలు తక్కువగాఉన్నాయి. కారణాలెన్నో అయినా ప్రభుత్వం ప్రభుత్వ బడులను ఇంకా మెరుగు పరచాలి. ఇచ్చట రాయితీలున్న, బోధన,నాణ్యత, అజమాయిషీ ఇంకా పెరగాలి. బిడ్డల వయస్సు ప్రకారం అందరూ ప్రవేశానికి ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక కార్యకర్తలకు పిలుపు నివ్వాలి. ఉత్తమ ప్రభుత్వ పాఠశాల్లో ఫలితాలను చెప్పాలి. మెరుగైన ఫలితాలు ఏ తరగతి గదిలో వారైనా కృషి ప్రధానం. మనం ఎన్నుకున్న ప్రభుత్వ ప్రయత్నాలకు మనసారా కృషి చేయాలి. వీలయితే ఖాళీ సీట్లు ఉన్నాయని పత్రిక ప్రకటన ఇవ్వొచ్చు.

-బొల్లోజు మెఘానాథం విశాఖపట్నం

## పేరు, ఫొటోలతో పనేంటి!


మాజీ ప్రధాన మంత్రి పేరుమీద పేదవారికి ఇండ్లు ఇవ్వకూడదట. బియ్యం, పప్పుదినుసులు చౌకగా లభించే రేషన్ దుకాణాల్లో ప్రస్తుత ప్రధాని ఫొటో ఉండి తీరాల్సిందేనట. లేదంటే మేం ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదని అంటున్నారు. ఇలా అంటున్న వారికి కావలసింది మోడీకి మంచి పేరు రావడం బిజెపికి ప్రచారం లభించడం అంతేకాని ప్రజలకు మంచి జరగటం వీరికి అవసరం లేదు.ఎవరి ఫొటోలు ఉంటే ఏంటటా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

# డొనాల్డ్ ట్రంప్ అనాలోచిత చర్య!

**కనుమ ఎల్లారెడ్డి**

ఇటీవల 47 వ అధ్యక్షుడిగా అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పలుచర్యలు తీసుకుంటున్నారు.అందులో చాలా వరకు వివాదాస్పదమైనవిగా ఉన్నాయి. దేశాలపై సుంకాలు విధించటం ప్రక్కన పెడితే, జన్మతః పౌరసత్వం కలకలం సృష్టించింది. ఫిబ్రవరి 20,2025 లోపు పిల్లలకే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై దుమారం చెలరేగడంతో డెమొక్రటిక్ పాలిత రాష్ట్రాలు కోర్టుకు ఎక్కాయి. ట్రంప్ ఉత్తర్వు తాత్కాలికంగా నిలుపు చేస్తున్నాం అని ప్రకటించాయి. అమెరికా రాజ్యాంగంలో ఉన్న 14వ అధికరణం అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం కల్పిస్తోంది. ట్రంప్‌కు విశేషమైన అధికారాలు ఉండొచ్చు. అయితే అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పనికాదు. అయినా ట్రంప్ మొండిగా ముందుకు వెళుతున్నారు. అమెరికా, అమెరికా వాసులకే అని స్పష్టమైన ఆర్డర్ జారీ చేశారు. బాగానే ఉంది. పూర్వం నుంచి విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ఎందరో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. ఉదాహరణకు భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ అమెరికా పతాకాన్ని రెపరెప లాడించారు.అంతేందుకు ఉపాధ్యక్షుడు భార్య ఉష, ట్రంప్ భార్య, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన డెమొక్రటిక్ నేత కమల హ్యారీస్ విదేశీయులే వారికి అమెరికా పౌరసత్వం ఉంది. అలా ఎంతో మంది అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. వీరి పౌరసత్వం మాటేమిటి? దూకుడు నిర్ణయాలలో ఇవి కూడా ఉండాలి. అలా ఏమి ఉండదు. అందరికీ ఒకే నిర్ణయం ఉండాలి. అమెరికా గడ్డ మీద అమెరికా వాసులే ఉండాలి అనే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు. వాళ్లు ఎప్పటి నుంచో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారనే కదా! మీకు ఉన్న అధికారంతో వారి పౌరసత్వం కూడా రద్దు చేయవచ్చుకదా! దీనికి నిబంధనలు అడ్డువస్తాయి. విమర్శలు చెలరేగుతాయి. అందుకే వారి జోలికి వెళ్లకుండా తన అధికారంతో ఇప్పటి నుంచి విదేశీయులు ఎవరికీ అమెరికాలో జన్మించినా పౌరసత్వం ఇవ్వకూడదు అనే ఆర్డర్ జారీ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని పలువురు అభిప్రాయపడ్డారు. ట్రంప్ కన్నా ముందు ఉద్దండులైన వారు అమెరికా పీఠం ఎక్కారు. వారు కదపని పౌరసత్వాన్ని ట్రంప్ కదపటంతో మేధావులు పెదవి విరుస్తున్నారు. ఇది అమలులోకి రావటం కష్టంగా ఉంటుంది.



అంతలోపు మరో అధ్యక్షుడు వచ్చి యధాతథం అంటారు. అప్పుడు మళ్ళీ విదేశీయుల పిల్లలు అమెరికాలో పుడితే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ప్రకటన చేస్తే, ట్రంప్ నిర్ణయం అభాసు పాలుఅవుతుంది. ట్రంప్ ఇటువంటి నిర్ణయాలు కాదు తీసుకోవాల్సింది అమెరికా అగ్రభాగంగా ఉండాలి. పౌరులు ఎవరైనా భద్రత కలిగి ఉండాలి. సుస్థిర ప్రగతి, దేశాలతో చక్కని దౌత్యవిధానాలు, అందరికీ అంగీకారమైన చర్యలు తీసుకోవాలి. విశ్వం శాంతిగా ఉండాలి అంటే అమెరికా విదేశీ విధానం అందరూ హర్షించే విధంగా ఉండాలి. పలు సంస్కరణలు తీసుకురావాలి కానిపౌరసత్వం వంటివి కాదు. ముందు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిని శాశ్వత సభ్యుల సంఖ్య పెంచాలి. యుద్ధం అనే మాట ఎక్కడా వినపడకూడదు. శాంతికి బాటలు వేయాలి. దుర్భేధ్యంగా అమెరికా రక్షణ వ్యవస్థ ఉండాలి. విదేశీ, స్వదేశీ ఉద్యోగులకు స్వర్గధామంగా ఉండాలి. నేరం చేసింది ఎవరైనా శిక్షలు కఠినంగా ఉండాలి. అమెరికాలో ఎక్కడా అవాంఛనీయ చర్యలు జరగకుండా చూడాలి. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో విషయాలు వస్తాయి. వీటన్నిటి మీద పాలన దృష్టి పెట్టి, పారదర్శక పరిపాలన అందించాలి. అనాలోచిత విషయాలు విడనాడాలి. స్వదేశి, విదేశీ పౌరులనుఒక్కటిగానే చూడాలి. వివక్ష ఎక్కడా ఉండకూడదు. అమెరికా అంటే దేశాలన్నీ తలతిప్పె విధంగా ఉండాలి. కనుక ఎటువంటి అనాలోచిత, వివాదస్పద నిర్ణయాలు తీసుకోకుండా పరిపాలన మెరుగ్గా సాగించాలి. ప్రస్తుతం అమెరికాలోఉద్యోగాలు కొంత తగ్గినా, ప్రతిభ ఉన్నవారికి వెతుక్కుంటూ వస్తున్నాయి. కొందరికి రావడం లేదు. ఉద్యోగాలు రాని వారి పరిస్థితి ఆందోళనగా ఉంది. వారు ఎక్కడా అంటే వివిధ మాల్స్, రెస్టారెంట్‌లలో పని చేయకూడదు అని ట్రంప్ ఓ కండిషన్ పెట్టారు. ఇది వరకు ఏ అధ్యక్షుడు ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఏ దేశం వారైనా ఎక్కడైనా చట్టబద్ధంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించాలి. ఇప్పటికే అనేక వినతులు భారత ప్రధానికి వెళ్లాయి. ఆ పరిస్థితి చర్చించటానికి మరికొన్ని దౌత్య విషయాలలో రెండు దేశాల పటిష్ట సంబంధాల కోసం భారత ప్రధాని అమెరికా రాబోతున్నారు అనే అంచనా ఉంది. మోడీ పర్యటనలోనైనా అమెరికాలో విద్యనభ్యసిస్తున్న పౌరులకు మేలుకలుగవచ్చు. తద్వారా పరిస్థితులలో మార్పులు రావొచ్చు. ఒకింత భారత్‌కు మేలుజరగవచ్చు అనే ఆశాభావం కనిపిస్తోంది. మోడీ కూడా ట్రంప్‌ను భారత్‌కు ఆహ్వానించవచ్చు. రెండు దేశాలు కలసి ముందడుగు వేస్తే ఇక తిరుగు ఉండదు. ప్రపంచచిత్రపటంలోనే కొత్త శకానికి నాంది అవుతుంది. ప్రగతి పథంలో రెండు దేశాలు పయనిస్తాయని ఆశిద్దాం. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

5-2Pg5.qxd:5-2Pg5.qxd 1/1/02 5:48 AM Page 1




# అంతరిక్షంలో ఏం జరుగుతోంది?

### మన నావిగేషన్ ఉపగ్రహం పనిచేస్తుందా! కూలిపోతుందా?

### భూకేంద్రాల నుంచి అలుపెరగకుండా శ్రమిస్తున్న శాస్త్రవేత్తలు

### ఇప్పటికీ అసలు కక్ష్యను చేరని ఎన్‌వీఎస్-2



రాకెట్ ప్రయోగానికి ముందు క్లీన్ రూంలో నావిగేషన్ ఉపగ్రహానికి తుది పరీక్షలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

**శ్రీహరికోట (షార్), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్2 ఇస్రో శాస్త్రవేత్తలను కంటికి కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలో పరిభ్రమించకుండా ఒక్కచోటనే ఉండిపోయినట్లు తెలుస్తోంది. నావిగేషన్ సేవల కోసం శ్రీహరికోట నుంచి గత నెల 29న జీఎస్ఎల్‌వీ-ఎఫ్15 రాకెట్ ద్వారా 2,250 కిలోల బరువు ఉన్న ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని ఇస్రో అంతరిక్షంలోకి చేర్చింది. సాధారణంగా నిర్దేశ కక్ష్యకు కొంచెం అటుఇటుగా వెళ్లినప్పటికీ ఉపగ్రహంలోని లామ్‌ను మండించి ఖచ్చితమైన కక్ష్యకు చేరుస్తారు. ఈ వ్యవస్థ ఒక్క జీఎస్ఎల్‌వి రాకెట్లోనే ఉంటుంది. భూమి నుంచి కనీసం 36 వేల కిలోమీటర్ల జీఎస్‌ఓ ఆర్బిట్‌లో ఉపగ్రహం పనిచేయాల్సి రావడంతో లిక్విడ్ అపోజీ మోటార్ (లామ్)ను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఈ లామ్ పనిచేయడం లేదు. దీనితో ఉపగ్రహంలోని త్రస్టర్లను మండించడానికి శాస్త్రవేత్తలు ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరు సమీపంలోని హాసన్‌లో ఉన్న మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని నియంత్రించే కార్యక్రమంలో ఉన్నారు. వాస్తవానికి 29న ప్రయోగించిన 100వ రాకెట్ ఈ ఉపగ్రహాన్ని క్షేమంగానే విడిచిపెట్టింది. గత నెల 30న అందులో సాంకేతిక లోపం తలెత్తింది. మొదటిసారి రైజింగ్ ఆపరేషన్ చేయాలనుకున్నప్పుడే లోపం శాస్త్రవేత్తలు గమనించినట్లు సమాచారం. మళ్లీ ఈనెల 1న రెండోసారి రేజింగ్ ఆపరేషన్ సమయాన ఉపగ్రహం పనితీరు సక్రమంగా లేదని గుర్తించారు. ఆక్సిడైజర్ వీఎల్‌వ్‌లు అందిస్తే ఉపగ్రహం పూర్తిగా తమ ఆధీనంలోకి వచ్చి అనుకున్న కక్ష్య చేరవచ్చని మిగిలిన నావిగేషన్ ఉపగ్రహాలతో కలిసి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అయితే అది సాధ్యమేనా అనే అనుమానాలు లేకపోలేదు. ఒకవేళ ఉపగ్రహం అక్కడే కదలకుండా ఉంటే అంతరిక్షంలో ఏదయినా ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదని కొందరు అంటున్నారు. ఈ ఉపగ్రహాన్ని వేరే ఉపగ్రహాలు ఢీకొనడం వంటి సంఘటనలు జరిగే అవకాశాన్ని కాదనలేక పోతున్నారు. అలాకాకుండా ఉపగ్రహాన్ని క్రమేణా భూ వాతావరణంలోకి తీసుకొచ్చి ప్రమాదం తప్పించవచ్చన్నది ఒక ప్రయత్నంగా ఉంది. అయితే ఎన్‌వీఎస్02 నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా కావాల్సిన సమాచారం రాబట్టకపోవడం మాత్రమే చేస్తున్నారు. త్రస్టర్లను మండించకపోవడం, వృత్తాకార కక్ష్యకు ఉపగ్రహం చేరకపోవడం వలన కక్ష్యలో వచ్చే మార్పుల కారణంగా ఉపగ్రహం ముక్కలై మండిపోవడం జరుగుతుందన్నది ఒక వాదన. భవిష్యత్ తరం నావిక్ వ్యవస్థలో భాగంగా ఇస్రో ఇప్పటికే ఎన్‌వీఎస్01ను ప్రయోగించింది. ఇది రెండవ ఉపగ్రహం. మరో మూడు ఇలాంటి ఉపగ్రహాలు ప్రయోగించి ఒక దానికొకటి సహకారంతో మన జీపీఎస్ సేవలు విస్తృతం చేయాలని శాస్త్రవేత్తలు నమ్మకం పెట్టుకొని దీన్ని ప్రయోగించారు. కనీసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఉపగ్రహం ఏమయినా అయితే మళ్లీ మరో నాలుగు ఉపగ్రహాలను రూపొందించాల్సిన అవసరం ఇస్రో శాస్త్రవేత్తలకు ఉంది. దానికి కొంత సమయాభావం పడుతుందని లెక్కలు వేస్తున్నారు. మొత్తంమీద పూర్తి స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ మనకు అందుబాటులోకి రావాలంటే ఈ ఉపగ్రహం పనితీరు మెరుగుపడాలని ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైజరిగిన చర్చలప్రారంభంలో రాహుల్‌చేసిన ప్రసంగం సభాహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేసారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులో స్వయంగా చైనీ దళాలు భారత గడ్డపై ఉన్నాయని ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తీవ్రంగా స్పందిస్తూ రాహుల్ అబద్ధాలు వల్లెవేస్తున్నారంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. రాహుల్ ప్రసంగంలో చరిత్రాత్మక అంశాలను విస్మరించారని, మన దేశాన్ని అపహాస్యం చేసారని, భారత గణతంత్ర వ్యవస్థను కించపరిచారంటూ దూబే తన లేఖలో స్పీకర్‌కు వివరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే అంశంపై ప్రసంగించిన రాహుల్ తన ప్రసంగంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కారు, ప్రధాని మోడీపై ధ్వజమెత్తారు. ఉత్పత్తిరంగాన్ని నిర్వీర్యం చేసారని, మేకిన్ ఇండియా కార్యాచరణ మంచిదే అయినా భారత్ వినియోగించుకోలేకపోయిందని, అందుకు బాధ్యత ప్రధాని మోడీదేనని అన్నారు. అంతేకాకుండా చైనా దళాలు భారత గడ్డపైకి ప్రవేశించడానికి కూడా ప్రధాని మోడీయే బాధ్యుడనితెలిపారు. కాంగ్రెస్ నాయకుడు బోగస్ వార్తలనుప్రచారంచేస్తున్నారని ఇలాంటి అసంబద్ధ వాదనలు, భావజాలం, భాషను ఇకపై వాడకూడదని గుర్తుచేస్తున్నామని మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఓంబిర్లాను కలిసి గాంధీ వ్యాఖ్యలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా బిజెపి ఎంపిలు గాంధీపై సభాహక్కుల నోటీస్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సాక్ష్యాధారాలు చూపించకపోతే హక్కుల ఉల్లంఘననోటీస్ తప్పదని వారంటున్నారు. పార్లమెంటను తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించినసభ్యులపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీచేసే హక్కు పార్టీ ఎంపిలకు ఉంటుంది. పార్లమెంటులో ప్రసంగిస్తూ రాహుల్ గాంధీ నిరుద్యోగం అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఉత్పత్తిరంగ ఉద్యోగాలను చైనాకు అప్పగించేసామని, చైనా దళాలు మనభూభాగంలోని 4వేల కిలోమీటర్ల లోపలికి చొచ్చుకువచ్చాయని ఆరోపించారు. మేకిన్‌ఇండియా విఫలం కావడంతోనే చైనా మన భూభాగంలోకి వచ్చేస్తోందని ఉత్పత్తిరంగానికి కూడా చైనాకు అప్పగిస్తున్నామని ఆయన ఆరోపించారు.

# ట్రంప్ చర్యకు చైనా ప్రతిచర్య



### దిగుమతులపై సుంకాలు పెంచిన జిన్‌పింగ్

### భయాలు రేకెత్తిస్తోన్న ఇరు దేశాల వాణిజ్య యుద్ధం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధానికి చైనా నుంచి బలమైన ప్రతిస్పందన వచ్చింది. చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్య నిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేయగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గు, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్‌లపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. చమురు, వ్యవసాయ పరికరాలపై ఆ టారిఫ్ 10 శాతం ఉంటుందని స్పష్టం చేసింది. టంగ్‌స్టన్ సంబంధిత పదార్థాల ఎగుమతులపై నియంత్రణ విధించింది. పివిహెచ్ కార్పొరేషన్, ఇల్యూమినా ఇంక్ వంటి అమెరికా సంస్థలను విశ్వసనీయత లేని వాటి జాబితాలో చేర్చింది.

ఇదేగాకుండా అనైతిక వ్యాపార పద్ధతులు అవలంబిస్తున్న అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం గూగుల్‌పైనా చైనా విచారణ జరపనుంది. ఈ రెండు పెద్ద దేశాలు ఒకదానిపై ఒకటి సుంకాలు విధించుకోవడంతో ట్రేడ్ వార్ భయాలు మొదలయ్యాయి. ఇప్పటికే చైనా కరెన్సీ యువాన్ విలువ పతనమైంది. ఆ ప్రభావం ఇతర దేశాల కరెన్సీలపైనా పడింది. ఆస్ట్రేలియా డాలర్, న్యూజిలాండ్ డాలర్ విలువలు పడిపోయాయి. ట్రంప్ సుంకాలు విధించడంపై ఇప్పటికే చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండిపడింది. దాన్ని డబ్ల్యుటిఓలో సవాల్ చేస్తామని ప్రకటించింది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులు కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇతర ఉత్పత్తులపై 25 శాతం చొప్పున టారిఫ్ విధించారు.

అయితే ఈ రెండు దేశాల విషయంలో తర్వాత ట్రంప్ కాస్త ఉపశమనం కల్పించారు. ఇరు దేశాలల అధినేతలు అమెరికా సరిహద్దుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో టారిఫ్‌ల అమలును నెల రోజుల పాటు నిలిపివేశారు. దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదరించకుండా, ఫెంటానిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

తాజాగా సుంకాల రూపంలో కౌంటర్ ఇచ్చింది. ఇదిలా ఉంటే ముందు నుంచీ హెచ్చరిస్తున్నట్లుగానే తమ పొరుగుదేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మెమోరియల్‌కు స్థలం కేటాయించిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ డిసెంబర్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన స్మారకం ఏర్పాటుకోసం కేంద్రం భూమి కేటాయించిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ఇచ్చిన స్థలం పక్కనే ఉన్న ఈ భూమిని సింగ్ కుటుంబ సభ్యులకు ఇచ్చిందని పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ కోసం సింగ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ కోసం ప్రభుత్వం వేచి చూస్తోందని మీడియా కథనాలు తెలిపాయి. ఒకసారి



అది ఏర్పాటైన తర్వాత ఆ స్థలాన్ని అప్పగించనుంది. అంతేకాకుండా నిర్మాణం నిమిత్తం రూ.25 లక్షలు ఇవ్వనుంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలోని రాష్ట్రీయ సమితి కాంప్లెక్స్‌లో ప్రణబ్‌ముఖర్జీ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ విషయాన్ని గత నెల ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీ ధృవీకరించారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# నేడు మహాకుంభ మేళాకు ప్రధాని మోడీ

### త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 5న ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి చెప్పినట్లు సమాచారం. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళతారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళతారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయలుదేరుతారు అని సదరు సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోడీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రధాని వెంట యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉండనున్నారట. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144యేళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

# ఢిల్లీ సిఎం అతిశిపై పోలీసుల ఎఫ్‌ఐఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్దిగంటల్లో పోలింగ్‌ప్రారంభం అవుతున్న తరుణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఎమ్మెల్యే అతిషి మొర్లేనాపై పోలీసులు కేసునమోదు చేసారు. ఆమె కల్కాజీ అసెంబ్లీస్థానంనుంచి పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించారంటూ ఆమెపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. స్థానిక గోవింద్‌పూరి పోలీస్‌స్టేషన్‌లో ఢిల్లీసీఎం అతిశిపై పలు సెక్షన్లకింద కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు సాగుతోందని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫతేసింగ్ మార్గ్‌లో ఆప్ అభ్యర్థి అతిషి 50నుంచి 70 మంది మద్దతు దారులతోపాటు పది వాహనాలతో కనిపించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆప్రాంతాన్ని ఖాళీ చేయాలని పోలీసులు ఆదేశించారు. కానీ ఆ అధికారిని తన విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారని పోలీసులు వాదిస్తున్నారు. మరోవైపు సీఎం అతిశి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. బిజెపి అభ్యర్థిరమేష్ బిదూరి తోపాటు వాళ్లకుటుంబ సభ్యులు బహిరంగంగా దాడులకు దిగుతున్నారని విమర్శించారు. వీరిపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు చేపట్టదన్నారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్‌పై ఆమె విమర్శలు గుప్పించారు.

# శీఘ్రంగా అణుబాంబు తయారీపై ఇరాన్ సైంటిస్టుల దృష్టి

**టెహ్రాన్, ఫిబ్రవరి 4:** ఇరాన్ ప్రభుత్వం అణుబాంబు తయారుచేయాలనుకోవాలనే దానిని సిద్ధం చేసేందుకు ఉన్న మార్గాలను అక్కడి శాస్త్రవేత్తలు రహస్య యత్నాలు మొదలుపెట్టారు. ఈ విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది. దేశ నాయకత్వం నుంచి అణుబాంబు తయారీకి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న యూరేనియం నిల్వలతో కొనిన నెలల్లోనే దానిని సిద్ధం చేసేలా ప్రణాళిక వేస్తున్నారు. ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని బైడెన్ అధికారంలో ఉన్నప్పుడే సేకరించారు. తాజాగా ఇప్పుడు ట్రంప్ కార్యవర్గంతో కూడా దీనిని పంచుకొన్నారు.

ఇటీవల సిరియా, పాలస్తీనా, లెబనాన్‌లో చోటు చేసుకొన్న పరిణామాలతో పశ్చిమాసియాలో ఇరాన్ పట్టు సడలిపోయింది. దానిని పరోక్ష బలగాలను ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో



సిరియా తిరుగుబాటుదారులు అణచివేశారు. ఇజ్రాయెల్ క్షిపణి, వైమానిక దాడులతో ఆయుధ తయారీ సామర్థ్యం కూడా దెబ్బతిన్నది.

మరోవైపు ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే ఇజ్రాయెల్‌లో నెతన్యాహును బలోపేతం చేశారు. ఇక ఇరాన్ కూడా బాంబుగ్రేడు యూరేనియంను ఉత్పత్తి చేసే దిశగా తన సంట్రిఫ్యూజ్ లో మార్పులు చేసి 60 శాతం వరకు శుద్ధి చేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి చెబుతోంది. పౌర అణు అవసరాల కోసం ఏ దేశం కూడా ఆ స్థాయిలో యూరేనియంను శుద్ధి చేయదని చెబుతున్నారు.

వాస్తవానికి ఒక అణుబాంబు తయారీకి 42 కిలోలు 90 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం ఇరాన్ వద్ద 200 కిలోల మేరకు 60 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంది. గత వారం ఇరాన్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ తమ అణు స్థావరాలపై దాడులు చేస్తే చాలా వేగంగా, బలంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇది ఆలౌట్ వార్‌కు దారి తీస్తుందని పేర్కొన్నారు.



# విదేశీయులను వెంటనే పంపించేయండి

### అసోం ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమంగా రాష్ట్రంలోకి వచ్చిన విదేశీయులను వెంటనే పంపివేయకుండా నిర్బంధ కేంద్రాల్లో నిరవధికంగా ఉంచడంపై మండిపడింది. వారిని స్వస్థలాలకు పంపడానికి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారా అని ప్రశ్నించింది. నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మందిని రెండు వారాల్లోగా పంపించేయాలని న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారని తెలిసినప్పుడు వారిని పంపివేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపించమంటే వారి చిరునామా తెలియదని పేర్కొంటూ మీరు తరలింపు ప్రక్రియను ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారు. అది మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంకాదు. అలాగే వారిని జీవితాంతం కేంద్రంలో ఉంచి పోషించలేం కదా వెంటనే వారిని వారి దేశాలకు తరలించండి. దానికి ఏమైనా ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా? అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. అస్సాంలో ఉన్న అన్ని నిర్బంధ కేంద్రాల నుంచి ఇప్పటి వరకు ఎంత మందిని వారిదేశాలకు పంపించారన్న నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. అస్సాం సహా మరి కొన్ని రాష్ట్రాల్లో అక్రమ వలసదారులు పెద్ద ఎత్తున పెరిగిపోవడంతో స్థానికుల్లో అభద్రతా భావంఅధికమవుతోంది. తమ వనరులు పొరుగు దేశస్తుల పాలవుతున్నాయని తాము మైనారిటీలుగా మారే ముప్పుందని వారు వాపోతున్నారు. వలసదారుల్లో కొందరు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యక లాపాలకు పాల్పడుతూ దేశభద్రతకు ముప్పుగానూ పరిణమిస్తున్నారు. ఈనేపథ్యంలో అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని తమ దేశాలకు పంపడంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం పై విధంగా స్పందించింది.

# మైయిటీలను రెచ్చగొడుతున్న సిఎం బీరేన్‌సింగ్

### సుప్రీంలో కుకీ మానవహక్కుల సంస్థ పిటిషన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4:** మణిపూర్‌రాష్ట్రంలో జాతుల వైరాన్ని ముఖ్యమంత్రి బీరేన్‌సింగే రెచ్చగొడుతున్నారని దాఖలయిన పిటిషన్లపై విచారణకు ముందు సిఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చిన తర్వాత నిర్ణయిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. లీక్ అయిన ఆడియో టేపులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీకి పంపించామని, ఆ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌దేనా అని నిర్ధారించిన తర్వాత పిటిషన్ల విచారణపై నిర్ణయానికి వస్తామని చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన బెంచ్ ప్రకటించింది. సిఎఫ్ఎస్ఎల్ నివేదిక ఆరువారాల్లోపు సీల్డ్ కవర్‌లో అందచేయాలని ఆదేశించింది. పిటిషన్ విచారణను మార్చి 24వ తేదీకి వాయిదా వేసింది. తదుపరి వాయిదాకు ముందు ఈ కేసును మళ్లీ లిస్టింగ్ చేసుకోవాలని అప్పటికి సిఎఫ్ఎస్ఎల్ నివేదిక అందుతుందని న్యాయమూర్తులు వెల్లడించారు. కుకీ ఆధ్వర్యంలోని మానవహక్కుల ట్రస్టు ఈ ఆడియో టేపులపై స్వతంత్ర విచారణ జరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసింది. విచారణలో భారత సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మణిపూర్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. పిటిషనర్ వేర్పాటువాద ఆలోచనలతో ప్రత్యేక సిద్ధాంతాలను అమలుచేసదిగా ఆతని వైఖరి ఉందని వాదించారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు నియమించిన జడ్జిల ప్యానెల్ కూడా ఇలాంటి సంఘటనలను ప్రస్తావిస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. మణిపూర్‌లో ఈ రావణకాష్టం అలాగే కొనసాగేందుకు ఈ తెగలు కృషిచేస్తున్నాయని కలవరం వ్యక్తంచేసిన అంశాన్ని గుర్తు చేసారు. కోర్టుముందుంచిన ఆడియో టేపులపై సిఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చాకగాని నిర్ణయానికి రాలేమని అన్నారు. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ ఈ ఆడియో టేప్‌లను ఒక ప్రైవేటు ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్ ట్రూత్ ల్యాబ్స్ విశ్లేషించిందని 93శాతం ఈ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు చెందినదిగానే వెల్లడించినట్లు గుర్తుచేసారు. ప్రభుత్వ సంస్థల నివేదిక కంటే ట్రూత్‌ల్యాబ్ నివేదిక హేతుబద్ధంగా ఉంటుందని ప్రశాంత్‌భూషణ్ చెప్పారు. కుకీ గ్రూప్ సంస్థ తన పిటిషన్‌లోకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని ఆడియో క్లిప్‌లపై సత్వర విచారణచేయాలని కోరింది. క్రైస్తవులు ఎక్కువగా ఉన్న కుకీలకు, హిందూత్వం ఎక్కువ తీసుకున్న మైయిటీ కులస్తులమధ్య జాతులవైరం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్‌యూనియన్ ఆఫ్ మణిపూర్ (ఆట్సుమ్) 2023 మే 3వ తేదీ నిర్వహించిన ర్యాలీ అనంతరం ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. 2023మేనెలనుంచి కూడా మణిపూర్‌లో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పారా మిలిటరీ దళాలను పంపించి పరిస్థితిని అదుపు చేస్తున్నా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

# తొక్కిసలాట పెద్ద సంఘట కాదు..అనుకోకుండా జరిగిన దుర్ఘటన


### అయోధ్య ఎంపి హేమమాలిని



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌నగర్‌లో జరిగిన తొక్కిసలాట పెద్ద సంఘటన ఏమీ కాదని అనుకోకుండా జరిగిన సంఘటన అని దురదృష్టకరమని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహాకుంభ్‌మేళాకు భారీ ఏర్పాట్లు చేసారని ఇంత పెద్దఎత్తున జరిగిన ఆధ్యాత్మికమేళాలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, ఈ తొక్కిసలాట అనుకోకుండా జరిగిందని, దేశవిదేశాలనుంచి అనేకమంది వస్తున్నారని, లక్షలాదిగా వస్తున్న భక్తులను అదుపు చేయడం కూడా ఒకదశలో కష్టమే అవుతుందని అయోధ్య ఎంపి అన్నారు. ప్రతిపక్షసభ్యులు చేస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. వాస్తవంగా మృతులసంఖ్యను యుపి ప్రభుత్వం దాచిపెడుతుందన్న వాదనలపై ఆమె స్పందిస్తూ వాళ్లు ఏదనుకుంటూ అదే చెపుతుంటారని, తప్పుడు వార్తలు ప్రచారంచేయడం వారి నైజమని ఆమె విమర్శించారు. గతవారంలోనే హేమమాలిని త్రివేణి సంగమంలో పవిత్రస్నానం చేసారు. తనకు లభించిన అదృష్టమని, త్రివేణి సంగమంలోస్నానంచేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె అన్నారు. అయితే హేమమాలిని వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి తారిక్ అన్వర్ స్పందించారు. యుపిలోని కతిహార్‌కు చెందిన ఈ ఎంపి హేమమాలినికి ఇలాంటి తొక్కిసలాటలపై అవగాహన లేదని అన్నారు. ఆమె మహాకుంభ్‌మేళకు వెళ్లినపుడు ఆమెకు విఐపి మర్యాదలు అందాయని, అధికారులు మొత్తం విఐపిల మర్యాదల్లో మునిగి తేలుతున్నారని, క్షేత్రస్థాయిలో సామాన్యుల బాధలు వారికి ఎలా తెలుస్తాయని అన్నారు. ఇదొక పెద్ద సంఘటన కానేకాదని ఆమె చెప్పడం బాధితులపట్ల ఆమెకున్న వైఖరిని స్పష్టం చేస్తుందని విమర్శించారు.

### చిన్నారి మాటలకు ఫిదా అయిన మంత్రి..

# అంగన్‌వాడీ మెనూలో మార్పులు




**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** బుజ్జిబుజ్జి మాటలతో ఓ చిన్నారి చేసిన రిక్వెస్ట్ నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇది కాస్త మంత్రి దృష్టికి చేరడంతో ఆమె స్పందించారు. దానిని ఆమె ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. అంగన్వాడీలో ఉప్మాకు బదులు బిర్యానీ, చికెన్ ఫ్రై కావాలి అని కేరళకు చెందిన శంకు అనే చిన్నారి తన తల్లిని అడుగుతున్న వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ఇంట్లో బిర్యానీ తింటూ పిల్లాడు ఈ కోరిక కోరాడు. ఆ ముద్దుముద్దు మాటలను తల్లి వీడియో తీసి, పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. ఇది కాస్త మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వీణా జార్జ్ దృష్టికి చేరింది. దానిని ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశారు. ఇప్పుడు పెడుతున్న ఆహారాన్ని ఒకసారి పరిశీలిస్తాం. పోషకాహారం అందేలా ప్రస్తుతం వివిధ రకాల పదార్థాలను అందిస్తున్నాం. ఈ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ ద్వారా గుడ్లు, పాలు అందించే పథకం విజయవంతంగా అమలవుతోంది అని మంత్రి మాటాడారు. ఇక శంకు వీడియోను చూసి నెటిజన్లు ముచ్చటపడ్డారు. అంగన్వాడీ పిల్లలకు మరింత మెరుగైన ఆహారం అందించాలని కోరారు.

### టెక్సాస్ నుంచి వలసదారుల విమానం..

# స్వదేశానికి 205 మంది భారతీయులు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అక్రమ వలసదారులపై అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ సాగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు అక్రమంగా వలసవెళ్లిన భారతీయులను విమానంలో వెనక్కి తరలిస్తున్నారు. ఇప్పటికే ఓ విమానం భారత్‌కు బయల్దేరింది. అందులో 205 మంది భారతీయులు ఉన్నారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకుంటుందని తెలుస్తోంది.

సి-17 యుఎస్ ఎయిర్‌క్రాఫ్ట్ వీరిని తరలిస్తోంది. భారత్‌కు చేరుకోవాడానికి 24 గంటలు పడుతుందని అంచనా. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాలపై ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. త్వరలో ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారని తెలుస్తోంది. ఈ తరుణంలో అక్రమంగా వలస వెళ్లిన భారతీయుల తొలి విడత తరలింపు జరుగుతోంది.

# ఈ సంవత్సరం వెంకన్న ఉత్సవాలు

**అంబరాన్ని అంటాలి - భక్తులకు అసౌకర్యాలు కలిగించవద్దు**

**రాష్ట్ర హోం మంత్రి అనిత**

నక్కపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఈ సంవత్సరం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు అంబరాన్ని అంటే విధంగా ఉండాలని హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. మార్చి 10వ తేదీ నుంచి ప్రారంభయే స్వామివారి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు విషయమై ముందుగా ఆలయ అధికారులు గ్రామ పెద్దలతో కలిసి మంగళవారం చర్చించారు. ఈ ఏడాది ఎక్కడ కూడా భక్తులకు అసౌకర్యాలు జరగకుండా ప్రధానంగా మహిళలకు ప్రత్యేక వసతులు కల్పిస్తూ చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా ఏడాది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అధికంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు గతంలో జరిగిన పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆలయ అధికారులకు ఆదేశించారు. ప్రధానంగా త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఇప్పటినుంచే ప్రత్యేక ప్రణాళికతో ఉత్సవాలు జరిగినట్లు చూసుకోవాలని అన్నారు. ఉత్సవాలకు సంబంధించిన పూర్తిస్థాయిలో విజయవంతం చేసేటట్లు మరో సారీ గ్రామ పెద్దలు ఆలయ అధికారులు తో కలిసి చర్చించి కలిసికట్టుగా ఉత్సవాలను జయప్రదం చేసేటట్లు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆమెతోపాటు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కొండబాబు కురం దాసు నూకరాజు, వైబోయిన వెంకటరమణ, మెరుగు నాగేశ్వరరావు, ఎలమంచిలి బుజ్జి, తోలేటి శ్రీను కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), గింజల లక్ష్మణరావు, ఆకేటి శాంతి తదితరులు ఉన్నారు.

# వైద్యానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీయే ప్రభుత్వం విశేష ప్రాధాన్యమిస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరిలోవలోని ఒమేగా ఆస్పత్రిలో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వాహనాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్ చికిత్సను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో దేశంలో 200 జిల్లాల్లో క్యాన్సర్ కేంద్రాలను కేంద్ర బడ్జెట్ లో ప్రతిపాదించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, జీవన శైలి మార్చుకుంటే క్యాన్సర్ రాకుండా నిరోధించవచ్చన్నారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ను గుర్తించినా అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్స విధానాలతో నివారించవచ్చని తెలిపారు. క్రికెటర్ యువరాజ్ సింగ్, సినీనటులు మనీషా కొయిరాలా, గౌతమి, సోనాలి బింద్రే లాంటి సెలబ్రిటీలు క్యాన్సర్ ను జయించి స్ఫూర్తిగా నిలిచారన్నారు. రాష్ట్రంలో బసవ తారకం, ఒమేగా, హోమీ బాబా, మహాత్మా గాంధీ తదితర క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లు క్యాన్సర్ నివారణలో వస్తున్న ఆధునిక చికిత్స విధానాలను అందిపుచ్చుకుంటున్నాయని ప్రశంసించారు. చికిత్స తీసుకుంటూ మనో ధైర్యం కోల్పోకుండా ఉన్న క్యాన్సర్ రోగులు సాధారణ స్థితికి చేరుకుంటున్నారని, 23 ఏళ్ల క్యాన్సర్ పై పోరాడిన అర్జున్ సేన్ జీవితాన్ని ఉదహరించారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం రోజునే కాకుండా మిగిలిన రోజుల్లో కూడా ఆ వ్యాధిపై అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనతో ప్రారంభమైన హెల్త్ సిటీ విశాఖ వాసులకు ఒకే ప్రాంతంలో సకల వైద్య సదుపాయాలు అందుతున్నాయని చెప్పారు. ఒమేగా హాస్పటల్ ఎండీ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వాహనంలో మామోగ్రఫీ, పాప్ స్మియర్, అల్ట్రా సౌండ్ తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. డాక్టర్ సుబ్రమణ్యం కూడా పాల్గొన్నారు. ఏపీ స్టేట్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ స్థానిక కేంద్ర కారాగారాన్ని మంగళవారం సందర్శించారు. ఈ ఈ సందర్భంగా ఆదివాసీ ముద్దయిలుతో ఆయన సంభాషించారు. వాళ్ళకి ఈ కారాగారం లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా తెలుసుకోవడం తో పాటు వాళ్ల కేసులు వారు జైళ్లకు రావడానికి దారితీసిన పరిస్థితులు తెలుసుకున్నారు. వాళ్లకు అందుతున్న న్యాయ సహాయం గురించి తెలుసుకొని వాళ్ల బెయిల్ పరిస్థితి గురించి వాళ్ల యొక్క అడ్వకేట్ తో మాట్లాడి ముద్దాయిలకు తెలియచేయమని కారాగార పర్యవేక్షణ అధికారికి ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం జైలుకు రావడం వలన కలిగే ఇబ్బందులు వాళ్ల కుటుంబసభ్యులు పడే ఇబ్బందులను తెలియచేస్తూ ఇకపై జైలుకు రాకుండా ఉండే విధంగా సమాజం లో ఎలా గౌరవ ప్రదంగా నడుచుకోవాలో సూచించారు.వాళ్ల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాళ్ళు గంజాయి కేసులకు దూరంగా ఉండే విధంగా ఉపాధి కలిగించే దిశగా ఐటీడీపీ, జిసిసి వంటి సంస్థల సహకారం తీసుకొనే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి, ఉప పర్యవేక్షాధికారులు ఇతర క్రేంద్రకారాగార అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అభయాంజనేయ తీర్థ మహోత్సవాల్లో

# పాల్గొన్న స్పీకర్ దంపతులు

నర్సీపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: స్థానిక శివపురంలోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 26వ సంక్రాంతి తీర్థ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. మహోత్సవానికి హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడుని ఆలయ కమిటీ సభ్యులు పైల గోవిందు, వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, దనిమిరెడ్డి బుజ్జి తదితరులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అభయాంజనేయ స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మహోత్సవంలో భాగంగా నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోలాటం, శక్తి వేషాలు,కాంతార వేషధారణలు ప్రజలని ఆకట్టుకున్నాయి.

# రౌడీలపై సీపీ పంజా..!

**రౌడీ షీటర్లు,గంజాయి స్మగ్లర్ల పై పిడి యాక్ట్ ! - శాంతి భద్రతల పరిరక్షణ కోసం చర్యలు**

**హద్దు దాటి ప్రవర్తించే వారి పై చర్యలు తప్పవన్న సిపి**

**నేడో రేపో మరికొందరకి సిద్ధం..!**

విశాఖ క్రైం : ప్రభాత వార్త

విశాఖలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ అహర్నిశలు కృషి చేస్తున్నారు. నేరస్థులపై దూకుడు పెంచుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్నారు.నేరాల నియంత్రణకు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు పాత నేరస్తులు,రౌడీ షీటర్లు అలాగే గంజాయి స్మగ్లర్ల పై నిఘా పెట్టారు.చట్టం అతిక్రమించిన ప్రతి ఒక్కరిని కటకటాల వెనక్కి పంపిస్తున్నారు.దీనిలో భాగంగా ఇటీవల కొందరిపై పీడీ యాక్ట్ విధించారు. వీరిలో రౌడీషీటర్లు అలాగే గంజాయిస్ స్మగ్లర్లు ఉన్నారు.మూడు నెలల వ్యవధిలో ఆరు క్రిమినల్ కేసుల్లో ఇన్ వాల్వ్ అయిన ఆరుగురి పైన అలాగే గంజాయి కేసుల్లో ఉన్న మరో ఏడుగురిపై పిడి యాక్ట్ అమలు చేసేందుకు ప్రభుత్వానికి పోలీస్ కమిషనర్ సిఫారసు చేశారు.సీపీ సిఫార్సులను పరిశీలించిన ప్రత్యేక కమిటీ వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఒకసారి పీడీ యాక్ట్ కింద జైలుకు వెళితే కనీసం ఆరు నెలలుపాటు జైలులోనే ఉండాల్సి ఉంటుంది. బెయిల్ పిటిషన్ వేయడానికి కూడా అవకాశం ఉండదు.ఆరు నెలలు గడిచిన తర్వాత మరో ఆరు నెలలు చొప్పున. ఇలా మూడేళ్ల వరకు పోలీసులు వారిని జైలులోనే ఉంచేందుకు అవకాశం ఉంటుంది.పీడీ యాక్ట్ ను తొలగించాలంటే నిందితుడి తరపున న్యాయవాది రాష్ట్రస్థాయి లోని ప్రత్యేక కమిటీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. నిందితుడు జైల్లో గడిపిన కాలంలో ప్రవర్తన మార్చుకున్నా దని, ఇకపై నేరాల జోలికి వెళ్లదని హామీ ఇచ్చేందుకు తగిన ఆధారాలను కమిటీకి అందజేయాల్సి ఉంటుంది. కమిటీ ఆయా ఆధారాల పట్ల సంతృప్తి చెందితేనే పీడీ యాక్ట్ తొలగింపునకు పరిశీలించాలంటూ రాష్ట్రప్రభుత్వానికి సిఫారసు చేసేందుకు వీలుంటుంది. కమిటీ సంతృప్తి చెందకపోతే మాత్రం జైల్లోనే నిందితుడు కాలం వెళ్లదీయాల్సి ఉంటుంది.

**అసాంఘిక శక్తులపై సిపి కొరడా..**

కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నప్పటికీ కొందరి నేరస్తులలో పశ్చాత్తాపం కలగడం లేదు. జైలు నుంచి బయటకు వచ్చాక కూడా మళ్లీ తమ పాత జీవితాన్ని ప్రారంభిస్తున్నారు. వరుసగా పలు నేరాలకు పాల్పడుతున్నారు. భూకబ్జాలకు పాల్పడుతూ, తరచూ నేరాల్లో తలదూరుస్తున్నారు. గంజాయి స్మగ్లర్లు కూడా మరింత రెచ్చిపోయి తమ కార్యకరపాలను కొనసాగిస్తున్నారు.

**రౌడీ షీటర్లతోపాటు అలాగే గంజాయి**

రవాణాదారులు, విక్రయదారులపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగి నిర్ణయించారు. అందులో భాగంగానే కొందరిపై పిడి యాక్ట్ విధించారు. హద్దు మీరి వ్యవహరించే వారి పట్ల ఉదాశినతగా వ్యవహరించకుండా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికి సిపి పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు..**

నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిపి అనేక చర్యలు తీసుకుంటున్నారు. రౌడీషీటర్లు గొడవలు, సెటిల్మెంట్లు, భూకబ్జాల్లో తలదూర్చకుండా నిరంతరం వారి కదలికలపై నిఘా పెట్టాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పోలీస్ నిఘా ఉన్న కొందరు రౌడీషీటర్లు పోలీసులు కళ్ళు కప్పి ఏదో ఒక చోట నేరాలు చేస్తూనే ఉన్నారు. పలువురు పై దాడులు, హత్యలు చేస్తూ అలజడులు సృష్టిస్తున్నారు. కొన్నిసార్లు మధ్యమధ్యలో స్థానికులనే కాకుండా పోలీసులపై కూడా విచక్షణ కోల్పోయి దాడులకు తెగబడుతున్నారు.ఇటీవల పోలీసులపై పలు రౌడీషీటర్లు దాడులు చేసిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని సీపీ డాక్టర్ శంబబ్రత బాగ్చీ పోలీస్ అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. నగరంలో ప్రమాదకరంగా వ్యవహరిస్తున్న వారిని గుర్తించాలని చెప్పారు. అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.

## ఎమ్మెల్యే వంశీ పుట్టినరోజు సందర్భంగా

# కూటమి శ్రేణుల సేవా కార్యక్రమాలు

**ప్రేమ సమాజంలో సేవా కార్యక్రమాలు - 30, 37 వార్డ్ లో భారీ అన్నదాన కార్యక్రమం**

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సందర్భంగా వివిధ వార్డ్ లలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు . అందులో భాగంగా 30 ,37 వ వార్డు కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో 4000 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నదాన కౌంటర్ ప్రారంభించి, పలువురికి స్వయంగా అన్నం వడ్డించారు . ప్రజలందరిసమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, భారీ స్థాయిలో యువత పాల్గొన్నారు. అనంతరం 31 వ వార్డ్ లో కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో ప్రేమ సమాజంలో వృద్ధులకు పండ్లు పంపిణీ, అన్నదానం అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ సేవా కార్యక్రమాలు పట్ల యువకులు ఆకర్షితులై అనేక కార్యక్రమాలలో పాల్గొనడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మూడు నామినేషన్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. 3వ తేదీన నోటిఫికేషన్ వెలువడిన తొలి రోజు ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. రెండో రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన కార్యాలయంలో సంబంధిత పత్రాలను సమర్పించారు. అనంతరం ఆర్వో సమక్షంలో ప్రమాణం చేశారు. ఏపీటీఎఫ్ మద్దతుదారుగా బరిలోకి దిగిన పాకలపాటి రఘువర్మ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేయగా, కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి ఒక్కో సెట్ పత్రాలను ఆర్వోకు సమర్పించారు. రఘువర్మ వెంట ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఇతర మద్దతుదారులు హాజరయ్యారు. ఏఆర్వో బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారి దయానిధి, ఎన్నికల సెల్ అధికారులు సంబంధిత సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి అభ్యర్థులకు సహాయ సహకారాలు అందజేశారు.

## సూర్య దేవాలయాన్ని

# అభివృద్ధి చేస్తాం

(6వ పేజీ నుంచి)

శ్రీనివాసరావు అన్నారు. కృష్ణాపురం గోశాల సమీపంలోని సూర్యనారాయణ స్వామి వారిని రథసప్తమి సందర్భంగా మంగళవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో తాను మంత్రిగా ఉన్నప్పుడు స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. రథసప్తమి రోజునే కాకుండా ఆదివారాల్లో కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని, రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి సూర్య దేవాలయంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి దర్శనానికి వచ్చిన గంటా శ్రీనివాసరావుకు ఏ.ఈ.ఓ. ఎన్.ఆనంద్ కుమార్, ప్రోటోకాల్ సూపరింటెండెంట్ విక్రమ్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ పి.వి.నరసింహం, టీడీపీ వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, స్థానిక నాయకులు సిరిపురపు సురేష్, గుసిడి అవినాష్, నాగరాజు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# మన్యంలో మాఫియా రాజ్యం

(6వ పేజీ నుంచి)

వేయాల్సిన అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని ఆరుగాలం పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పత్రికలో కథనాలు వచ్చినా, అధికారులు మాత్రం మాఫియాకు వెన్నుదున్నుగా నిలుస్తున్నారు. అక్రమార్కుల గురించి అధికారులకు మీడియా ప్రతినిధులు వివరాలు అడిగినా,ఏదైనా సమాచారం చేరవేసినా క్షణల్లో మాఫియాకు అధికారులే చేరవేయటం గమనార్హం. చింతూరు ఏజెన్సీలోని చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం మండలాల్లో 98 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే జీవిస్తున్నాయి. ఇక్కడ రైతులు పండిస్తున్న వరి, పత్తి,మిర్చి నువ్వులు, మినుములు, పెసలు జొన్నలు, అటవీ ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేస్తూ రైతులను దోచుకుని కోట్లకు పడగలెత్తుతున్నారు. వ్యాపారులు కొనుగోలు చేస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల్లో 2 శాతానికి మాత్రమే చెస్ కడుతుండగా మిగతా 98 శాతం చెస్ ఎగవేస్తున్నారు. అసలు కమర్షియల్ టాక్స్ అనేది అడ్రస్ ఏ లేదు. చింతూరు మండలం చట్టి వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్టు ఉంది. ఈ చెక్ పోస్టు ద్వారా జనవరి నెలలో ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం కేవలం రెండు లక్షలు డెబ్భై ఒక్క వేయి మాత్రమే. అధికారిక అనధికారిక లెక్కల ప్రకారం చింతూరు, ఎటపాక, విఆర్ పురం, కూనవరం మండలాల్లో నువ్వులను సుమారు 2000 ఎకరాల్లో సాగు చేశారు. మినువులు పెసలు జొన్నలు కలిపి 7000 ఎకరాల్లో, వరిని 45 నుంచి 50 వేల ఎకరాల్లో పత్తి పంట 4వేల ఎకరాల్లో, మిర్చి పంటను 5వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ లెక్కలు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఉన్న చిట్టా ప్రకారమే. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం నువ్వులు,మినుములు, పెసలు, జొన్నలు ఎకరాకు రెండు క్వింటాల చొప్పున సుమారు 9 వేల ఎకరాలకు 1800 టన్నులు పంట పండింది.దీనిని ప్రవేట్ వ్యాపారాలు కొనుగోలు చేశారు.ధాన్యం ప్రభుత్వ లెక్కల ప్రకారం 38వేల ఎకరాలు మాత్రమే నమోదు కాగా, 45 నుంచి 50 వేల ఎకరాల్లో వరిని ఈ నాలుగు మండలాల్లో సాగు చేశారు.ఎకరాకు 12 నుంచి 16 క్వింటాలు ధాన్యం పండింది. ప్రభుత్వం కొనుగోలు చేయని దొడ్డు రకాలైన 1010 లావు రకాలు సుమారు పదివేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ ధాన్యం మొత్తాన్ని ప్రైవేటు వ్యాపారులే కొనుగోలు చేశారు. పదివేల ఎకరాలు ఎకరానికి 16 కింటాలు చొప్పున 1,60,000 క్వింటాల ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం నమోదు చేసిన 38 వేలాఎకరాల్లో 60 శాతం ధాన్యం మాత్రమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చింది. మిగతా ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. కేవలం వరి ధాన్యాన్ని 4 మండలాల్లో రెండు లక్షల 40 వేల క్వింటాల ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేశారు. ఇప్పటికే కొనుగోలు చేసిన వాటిలో 95% వరి ధాన్యం మిల్లర్లకు చేరిపోయింది. మరి ప్రభుత్వానికి చెల్లించాల్సిన చెస్ ఎంత చెల్లించారు? వాణిజ్య పంటలు 9 వేల ఎకరాలకు 1800 టన్నుల పైనే మినుములు, నువ్వులు, జొన్నలు, పెసలు, కొనుగోలు చేశారు. మరి ప్రభుత్వానికి చెల్లించిన చెస్ ఎంత? ఒరిస్సా నుంచి వేల టన్నుల నల్ల నువ్వులు ఈ ప్రాంతానికి వచ్చి పడుతున్నాయి. ఒరిస్సా నుంచి వచ్చిన నువ్వులు 40 :60 శాతం లో ఇక్కడ నువ్వులతో కలిపి మిల్లర్లకు సరఫరా చేస్తున్నారు. ఒరిస్సా నుంచి వచ్చే నల్ల నువ్వులు రూ 65 నుంచి కేవలం రూ 80 రూపాయలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లకు మాత్రం సరాసరిన రూ 103 రూపాయలకు అమ్మేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన చెస్ కూడా పూర్తిస్థాయిలో చెల్లించకుండా ఎగవేయడంతో ఏడాదికి రూ 4కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. ప్రతి మారుమూల గ్రామంలో ఒక ఏజెంటు ను పెట్టుకొని వారికి కమిషన్ ఇస్తూ కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల వెంట తిరిగి కొనుగోలు చేసే చిరు వ్యాపారులు మార్కెట్ ధర 100 రూపాయలు ఉంటే 120 రూపాయలను రైతులు వద్ద కొనుగోలు చేస్తున్నారు. అంటే కాటాలు ఏ స్థాయిలో మోసం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో తిరిగి కాటాల్లో మోసం చేస్తూ కొనుగోలు చేసిన వ్యాపారులు సాయంత్రానికి చింతూరు చేరుకొని ఇక్కడి వ్యాపారులకు తక్కువ రేటుకు వారు సేకరించిన నువ్వులు, పెసలు, మినుములు అమ్మేస్తారు. క్వింటా రూ 12 వేల కొని,పదివేలకు అమ్ముతారు అంటే దీంట్లో మర్మం ఏంటి? ఇలా నిత్యం వ్యాపారుల చేతుల్లో రైతు తీవ్రంగా మోసపోతున్నాడు. డిజిటల్ కాటాలను రిమూట్ తో కంట్రోల్ చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇది ఏజెన్సీలో జరుగుతున్న మోసం. దాదాపు 5వేల ఎకరాల్లో మిర్చిని నాలుగు మండలాల్లో సాగు చేశారు. ఇక్కడ పండించిన మిర్చి తెలంగాణ, చత్తీస్గఢ్లకు, ఒరిస్సా కు తరలిపోనుంది.సుమారు 5వేల ఏ కరాల్లో ఏకరకు 15 క్వింటాళ్లు పండిన 5000%ఇ15=%75000వేల క్వింటాల మిర్చి ఇక్కడి నుంచి పక్క రాష్ట్రాలకు తరలిపోనుంది. ప్రస్తుతం ధర కింటాకు 13 వేల పైనే ఉంది. 75 వేల క్వింటాలకు క్వింటా పదివేల చొప్పున లెక్క వేసిన రూ :75 కోట్లు. చెస్ 1శాతం అంటే రూ 75లక్షలు ఆదాయం రానుంది. ప్రత్తి 4వేల ఎకరాల్లో సాగు చేశారు. ఎకరాకు 7 క్వింటాళ్ల చొప్పున సుమారు 28 వేల క్వింటాలు పండింది. కింటా ఖరీదు రూ :6000 వేసిన రూ :16 కోట్ల 80 లక్షల రూపాయలు మార్కెట్ విలువ ఉంది. అంటే అగ్రికల్చర్ మార్కెట్ చెక్ పోస్టు ఏర్పాటు చేస్తే సుమారు 16 లక్షల రూపాయలు చేస్ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. కేవలం పత్తిపై మాత్రమే.ఈ పంట ఇప్పటికే పూర్తి స్థాయిలో మార్కెట్ కు తరలిపోయింది. ఇంకా పొగాకు,జొన్న, మొక్కజొన్న, శనగలు అనేవి అదనపు పంటలు. ఈ కాక సీజన్లో గ్యార బద్దలు ఇప్ప పువ్వులు చింతపండు మామిడి తొక్క కొనుగోలు చేస్తారు కేవలం 4 మండలాల్లోని వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి నాలుగు కోట్ల రూపాయల ఆదాయం రాకుండా నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి రైతులు నిలువు దోపిడీ కాకుండా చూడగలగాలి, చెస్ రూపంలో ప్రభుత్వానికి రావలసిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడకుండా ప్రయత్నం చేయాలి, వాణిజ్య పంటల తరలింపు పై దృష్టి సారించాలి. వ్యవసాయ శాఖ చెక్ పోస్టులు, కమర్షియల్ చెక్ పోస్ట్ లను బలోపేతం చేయాలి. నాలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్ పోస్టు లు ఏర్పాటు చేయాలి, పత్రికలో వచ్చిన కథనాలపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి. వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి గ్రామంలో ఉన్న ఒక్కో రైతు ఏఏ పంటలను సాగు చేశారు?ఎన్ని క్వింటాల ధాన్యాన్ని పండించారు? పండించిన ధాన్యాన్ని ఏ వ్యాపారులకు ఎన్ని క్వింటాలు అమ్మేశారు? అనే దానిపై సర్వే చేయించగలిగితే, అక్రమ వ్యాపారుల గుట్టు రట్టువు తుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న అంశంపై పాలకులు ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీలో రైతులను నిలువునా మోసం చేస్తున్న అంశాలపై మరిన్ని కథనాలను ప్రభాత వార్తా ప్రచురించనుంది.

## కామాంధునికి మూడు నెలల

# కఠిన కారాగార శిక్ష

(6వ పేజీ నుంచి)

నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు మలక శామ్యూల్ కు మూడు నెలలు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000 ల జరిమానా ను అలాగే బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఈ కేసులో పోక్సో కోర్టు స్పెషల్ పీ.పీ. బి.వి.ఆర్.మూర్తి వాదనలు సమర్థిస్తూ విశాఖ పోక్సో కోర్టు జడ్జి తీర్పును వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు అధికారులైన అప్పటి పాయకరావుపేట ఎస్సైలు ఎల్.రామకృష్ణ, బి.జోగారావు, వాదనలు వినిపించిన స్పెషల్ పీ.పీ.పోక్సో కోర్టు ని అలాగే కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి,నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

# క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కలిగించాలి




ఆనందపురం, ఫిబ్రవరి4, ప్రభాత వార్త

వయసుతో సంబంధం లేకుండా క్యాన్సర్ అన్ని వయసులు వారికి సోకుతోందని దానిపై ప్రజలకు అవగాహన కలిగించాలని ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు చెప్పారు. ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వేములవలస జంక్షన్ లో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ పి. పాపారావు మాట్లాడుతూ క్యాన్సర్ సోకడానికి ఆహారపు అలవాట్లు, వాతావరణంలో కాలుష్యం వంటివి దోహదపడుతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జంగం జోషి మాట్లాడుతూ గుట్కా, పాన్ పరాక్ వంటివి తీసుకోరాదని, ఎవరికైనా తరచు ఒకే స్థానంలో నొప్పి, స్త్రీలలో అధిక రక్తస్రావం, చాతిలో గడ్డలు ఉన్నట్లు తెలిస్తే తప్పకుండా డాక్టర్ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి సంఘం మండల అధ్యక్షుడు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి కె ఎన్ రావు, పచ్చిపులుసు కనకారావు, రఘు, వినోద్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయానికి

# ధవళ వస్త్రాలు అందజేత



జగదాంబ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నగరంలోని శ్రీ బాల త్రిపుర సుందరి సహిత మల్లేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యులకు ఆలయంలో జరిగే అభిషేక్కార్చానలలో పాల్గొనేందుకు "ధవళ వస్త్రములను" స్వరార్చన అధినేత డి. భూపతి రావు, వెంకట రత్నం దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. నరసింగ రావు, భయ్యా శ్రీనివాస్, పట్టం వెంకటేష్, ఎ. వెంకట్, ఆలయ ధర్మకర్త ఎం.కృష్ణం రాజు, కార్యదర్శి వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన వ్యవసాయ శాఖ సిబ్బంది




ఆనందపురం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలో వెల్లంకి, వేములవలస గ్రామాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్.సంధ్య రత్న ప్రభ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రబీ వరి నారు మడులను సందర్శించారు. నాట్లు కోసం ప్రధాన పొలాన్ని సిద్ధం చేసుకునేటప్పుడు వరి నారు వయస్సు 25 నుండి 30 రోజులు మించకుండా చూసుకోవాలని చెప్పారు. నాట్లు వేసే ముందు రెండు నుండి మూడు సార్లు వారం రోజుల వ్యవధిలో పొలాన్ని దమ్ము చేస్తే కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చేయొచ్చని తెలిపారు . చివరి దమ్ములో ఎకరానికి 50 కిలోల డిఎపి, 10 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి.స్వాతి, వెల్లంకి సచివాలయం వ్యవసాయ శాఖ సహాయకుడు జి . రమేష్, రైతులు పాల్గొన్నారు.

# అలరించిన సినీ సంగీత విభావరి




జగదాంబ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో సాంస్కృతిక సంగీత సంస్థ శీతల్ స్వర్ ఈవెంట్స్ వ్యవస్థాపకురాలు బి.లక్ష్మీ స్వరూప ఆధ్వర్యంలో సంస్థ ప్రథమ వార్షికోత్సవం సినీ సంగీత విభావరితో వేడుకగా జరిగింది . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా విరాజిల్లుతున్న విశాఖలో కళాకారిణి బి లక్ష్మీ స్వరూప వ్యాఖ్యాతగా గాయనిగా ఆమె సేవలను కొనియాడారు. చెన్నా తిరుమలరావు , ఏ వెంకట్ , పి బాబ్జి , ఆంజనేయ రెడ్డి , నర్సింగ్ , ఎల్ వెంకటేష్ తదితరులు లక్ష్మీ స్వరూపను అభినందించారు . సభానంతరం నిర్వహించిన సినీ సంగీతభావరిలో నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు . ఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్ , బి శీతల్ , సిహెచ్వి సత్యనారాయణ , కొణతాల రాజు, తదితరులు పాల్గొన్నారు .

# సంఘటన స్థలానికి కూటమి, ప్రతిపక్ష నాయకులు..!

(నక్కపల్లి ప్రభాతవార్త )

మందుల పరిశ్రమ లో మంగళవారం రాత్రి జరిగిన సంఘటనపై విషయం తెలుసుకున్న నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, నక్కపల్లి ఉపసర్పంచ్ వీసం రాజు లు ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని కొప్పిశెట్టి వెంకటేష్ యాజమాన్యానికి కోరారు. హుటా హుటిన స్పందించిన వైద్య సిబ్బందిని వెంకటేష్ అభినందించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 05 ఫిబ్రవరి 2025




## అభయాంజనేయ తీర్థ మహోత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ దంపతులు

వివరాలు 6లో..



## హెటిరో తృటిలో తప్పిన ప్రమాదం 12 మందికి అస్వస్థత

8 లో

## సూర్య దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం


### భీమిలి ఎమ్మెల్యే గంటా





**సింహాచలం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలోని సూర్య భగవానుడి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా

తరువాయి 6లో..



# మన్యం మాఫియా రాజ్యం



- ప్రభుత్వ ఆదాయానికి ఏటా 4 కోట్ల గండి.
- ఏజెన్సీలో రైతుల నిలువు దోపిడి.
- నాలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో చెక్ పోస్టు కొరత.

**చింతూరు ఫిబ్రవరి 4 ప్రభాత వార్త.** చింతూరు ఏజెన్సీలో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి ప్రతి ఏ టా సుమారు 4 కోట్ల పైనే చెస్ రూపంలో గండి పడుతుంది. మన్యంలో అక్రమ వ్యాపారం చేస్తున్న మాఫియా రాజ్యమేలుతుంది. అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట

వివరాలు 6లో..



## వైద్యానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి

6 లో



## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మూడు నామినేషన్లు

- వార్త 6లో..





## రౌడీలపై సీపీ పంజా..!

- రౌడీ షీటర్లు,గంజాయి స్మగ్లర్ల పై పిడి యాక్ట్ !
- శాంతి భద్రతల పరిరక్షణ కోసం చర్యలు
- హద్దు దాటి ప్రవర్తించే వారి పై చర్యలు తప్పవన్న సిపి
- నేడో రేపో మరికొందరకి సిద్ధం..!






వివరాలు 6లో..

## కామాంధునికి మూడు నెలల కఠిన కారాగార శిక్ష

- రూ.30 వేల జరిమానా
- జరిమానా మొత్తాన్ని బాధిత కుటుంబానికి చెల్లించాలి
- పోక్సో కోర్టు సంచలన తీర్పు



**విశాఖపట్నం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** మైనర్ మూగ బాలిక పై అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి విశాఖ పోక్సో కోర్టు మూడు నెలల కఠిన కారాగార శిక్ష , రూ.30,000ల జరిమానా విధించి, ఆ జరిమానా మొత్తాన్ని పాటు బాధిత కుటుంబానికి చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2018,మే 27 తేదీ మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట మండలం,అరట్లకోట గ్రామానికి చెందిన నిందితుడు మలక శామ్యూల్ (41) బాధితురాలు తల్లి అమ్ముతున్న కల్లు తాగడానికి వచ్చాడు. అక్కడే వేరే గదిలో ఉన్న మైనర్ మూగ బాలికపై శామ్యూల్ అసభ్యంగా ప్రవర్తించాడు. అది చూసిన బాధిత బాలిక సోదరుడు అడ్డుకునే ప్రయత్నం చేయగా, నిందితుడు అతనిని నెట్టి అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో మే 27న శామ్యూల్ పై పోక్సో కేసు

వివరాలు 6లో..



## ఈ సంవత్సరం వెంకన్న ఉత్సవాలు అంబరాన్ని అంటాలి

### భక్తులకు అసౌకర్యాలు కలిగించవద్దు

### రాష్ట్ర హెూం మంత్రి అనిత

- వార్త 6లో..









## ఎమ్మెల్యే వంశీ పుట్టినరోజు సందర్భంగా కూటమి శ్రేణుల సేవా కార్యక్రమాలు

- ప్రేమ సమాజంలో సేవా కార్యక్రమాలు
- 30, 37 వార్డ్ లో భారీ అన్నదాన కార్యక్రమం

వివరాలు 6లో..




## ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ మద్దతును బలోపేతం చేసేందుకు సోను సూద్ ఫౌండేషన్‌తో షావోమి ఇండియా భాగస్వామ్య సహకారం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త):**
ఆరోగ్య సంరక్షణ, సమాజ సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరింత పెంచుకుంటున్న ప్రపంచ సాంకేతిక నాయకుడైన షావోమి ఇండియా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆరోగ్య సంరక్షణ మద్దతును పెంచేందుకు సూద్ ఛారిటీ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ప్రయత్నంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాల్లో అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందించేందుకు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు సూద్ ఛారిటీ ఫౌండేషన్, షావోమి ఇండియా సంయుక్తంగా నాలుగు టైప్ బి ('పేషెంట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్') అంబులెన్స్‌లను విరాళంగా ఇచ్చాయి. అధికారికంగా అంబులెన్సులను అందజేసే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, నటుడు, సమాజసేవకుడు మరియు సూద్ ఛారిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సోను సూద్, షావోమి ఇండియా చీఫ్ పీపుల్ ఆఫీసర్ వరుణ్ మదన్ తదితరులు పాల్గొన్నారు. అత్యవసర సమయాల్లో సకాలంలో మరియు సమర్థవంతమైన రోగి రవాణాను నిర్ధారించడం ద్వారా మారుమూల ప్రాంతాలలో కీలకమైన వైద్య సేవలను బలోపేతం చేసేందుకు అంబులెన్సులను అధికారికంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో షావోమి ఇండియా చీఫ్ పీపుల్ ఆఫీసర్ వరుణ్ మదన్ మాట్లాడుతూ, "షావోమి ఇండియాలో, మేము సేవలందించే సమాజాలలో అర్థవంతమైన ప్రభావాన్ని చూపేందుకు మా వనరులు, నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడాన్ని మేము విశ్వసిస్తున్నాము. సూద్ ఛారిటీ ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థకు సహకార సామాజిక బాధ్యత మరియు ఆవిష్కరణ-నేతృత్వంలోని పరిష్కారాల పట్ల మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. మారుమూల ప్రాంతాలను ప్రాణాలను రక్షించే అంబులెన్స్‌లతో సన్నద్ధం చేయడం ద్వారా, కీలకమైన ఆరోగ్య సంరక్షణ అంతరాలను తగ్గించడం, స్థానిక సమాజాలను శక్తివంతం చేయడాన్ని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని తెలిపారు. ఈ ప్రయత్నం షావోమి ఇండియా శాశ్వత మరియు సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించడానికి విస్తృత నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. తన కార్పొరేట్ సామాజిక బాధ్యత ఫిలాసఫీలో భాగంగా, షావోమి ఇండియా తన కార్పొరేట్ సామాజిక బాధ్యతను సమర్థిస్తూనే సాంకేతిక ఆవిష్కరణల ద్వారా జీవితాలను మెరుగుపరచడానికి ప్రయత్నిస్తుంది. కంపెనీ దృష్టి కేంద్రాలలో ఉత్పత్తులు, వినియోగదారులు, పర్యావరణం, సమాజం ఉండగా, స్థిరమైన అభివృద్ధి మరియు సమ్మిళిత వ్యాపార పద్ధతులపై బలమైన ప్రాధాన్యత ఇస్తోంది. సూద్ ఛారిటీ ఫౌండేషన్ వెనుక ఉన్న చోదక శక్తి సోను సూద్ హృదయపూర్వకంగా మాట్లాడుతూ, "సూద్ ఛారిటీ ఫౌండేషన్‌లో, కీలకమైన ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడం ద్వారా సమాజాలకు మద్దతు ఇవ్వడం, ఉద్ధరించడం మా లక్ష్యం. మారుమూల ప్రాంతాల ప్రజలు సకాలంలో వైద్య సహాయం పొందేలా, చివరికి ప్రాణాలను కాపాడేలా ఈ అంబులెన్స్‌లు కీలక పాత్ర పోషిస్తాయి" అని తెలిపారు. ఈ అంబులెన్స్‌లు, కేవలం వాహనాల కన్నా ఎక్కువగా, ఒక వాగ్దానాన్ని సూచిస్తాయి. అతను సంబంధించిన వాగ్దానం, సంరక్షణ వాగ్దానం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు వాగ్దానం. ప్రాణాలు రక్షించే, సులభమైన చలనశీలత సౌకర్యాలతో కూడిన ఇవి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయి. అవసరమైన వారికి కీలకమైన వైద్య సంరక్షణను అందిస్తాయి. ఈ భాగస్వామ్యం సహకారం శక్తికి నిదర్శనం, లెక్కలేనన్ని వ్యక్తుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చేందుకు కలిసి పనిచేసే సాంకేతికత కారణ్యానికి సంబంధించిన కథ.

## అప్పన్న క్షేత్రంలో వివాహాల టెండర్లులో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### వివాహ లా సీజన్లో లక్షలలో చేతులు మారిన సొమ్ములు





**సింహాచలం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త...**
ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పెళ్లిళ్ల కాంట్రాక్టు పై విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తొలి పావంచ వద్ద రెండవ రాజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సింహాద్రినాధుని క్షేత్రంలో వివాహ ల నిర్వహణ కోసం పిలిచిన టెండర్ లో అవకతవకులు ఉన్నట్లు, కొంత రుసుము లక్షల్లో చేతులు మారినట్లు పలువురు భావిస్తున్నారు. దానికి తగ్గట్టుగా పాత గుత్తేదారుడే తిరిగి కొండపై వివాహాలు జరిపించడం వాటికి అడ్డు ఆపు లేకుండా భక్తుల వద్ద నుండి అత్యధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు పెళ్లిళ్లు చేసుకుంటున్న నిర్వాహకులే లబోదిబోమంటున్నారు. కానీ దేవస్థాన అధికారులను వివరణ అడిగిన ఎటువంటి స్పందన లేక అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత అధికారి %ూజుఉ% వారి ని అడిగినా పొంతన లేని సమాధానం తప్ప ఎటువంటి చర్యలు కూడా లేవు. వివాహాల అనంతరం వేసిన మండపాలు తొలగించకుండా యదేచ్ఛగా అక్కడే ఉంచడం అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం, భక్తులకు రాకపోకలకు ఇబ్బందులు కలిగిన అధికారులు చూసి చూడనట్లు ఉండడంతో భక్తులు పెదవి విరుస్తున్నారు. గుత్తేదారుడు కాంట్రాక్టు గత నెల జనవరి 31 తో ముగిసిన దర్జాగా కళ్యాణాలు చేయడం వెనక రహస్యం ఏమిటి? పాత గుత్తేదారున్ని కొనసాగించేందుకు లక్షల్లో చేతులు మారినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. గతంలో వేసుకున్న టెండర్ లో నష్టం వచ్చిందని, తననే కొనసాగించాలంటూ సదరు వ్యాపారి కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఇదే ప్రక్రియ కొనసాగితే ప్రతి ఒక్కరూ నష్టం వచ్చిందని టెండర్లు కొనసాగాలని దేవస్థానం పై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంటుందని ధార్మిక సంస్థలు అంటున్నారు. వాస్తవానికి ఈనెల ఒకటి నుండి టెండర్ రద్దుచేసి , టెండర్ లో అత్యధికంగా వేసిన వారికే వివాహాల నిర్వహణ బాధ్యతలు అప్పగించాలి . ఇది దేవస్థానానికి లాభదాయకం.ముఖ్యంగా ఆ వ్యాపారి దేవస్థానానికి బకాయి పడిన, కోర్టును ఆశ్రయించిన అలాంటి వ్యక్తికి దేవస్థానం పరిధిలో వ్యాపారం చేసుకునే అవకాశం ఉండదని దేవస్థానం షరతులలోనే వున్నదని అక్కడ వారే అంటున్నారు. ఫిబ్రవరి నుండి జూలై వరకు అధిక వివాహాలు ఉండడంతో పాత గుత్తేదారుడికే కొత్త టెండర్ అవకాశాన్ని అనధికారకంగా అప్పజెప్పేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి అర్హులకే అందలమెక్కించాలని, అలాకాని ఎడల మొత్తంగా సింహాద్రి అప్పన్న కొండపై ప్రైవేటు వ్యక్తులకు వివాహ ల రద్దు వ్యవహారాన్ని అప్పగించకుండా దేవస్థాన అధికారులే నిర్వహణ ముందుకు రావాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆర్థిక వ్యవహారాల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆధ్యాత్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై చర్యలు తీసుకొని ఎడల ఏడో తేదీ నుండి అమర నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడబోమని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలియపరిచారు.

## క్యాన్సర్‌పై అవగాహన తప్పనిసరి : భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరకు క్యాన్సర్ పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, మొదటి దశలోనే క్యాన్సర్ ను గుర్తించినట్లయితే క్యాన్సర్ ను నయం చేయడం సులభదాయకమవుతుందని భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం హెల్త్ సిటీ ప్రాంగణంలో ఉన్న ఒమేగా ఆసుపత్రిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంచార క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్ర వాహనాన్ని గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో క్యాన్సర్ పై అవగాహన తక్కువని, ఇటువంటి పరిస్థితుల్లో సంచార వాహనం సేవలో గ్రామీణ ప్రాంతాలకు ఎంతగానో దోమతపడుతుందన్నారు. ఆసుపత్రి ఎండి డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ.. సంచార వాహనంలో మోమోగ్రఫీ, పాప్ స్మీయుర్, అల్ట్రా సౌండ్ మెడికల్ అనోకాలజీ కన్సల్టెన్సెస్ అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి నుండే రెండు నెలల 50% స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి క్యాన్సర్ని ముందుగా నిర్ధారించుతామన్నారు. ప్రపంచంలో ప్రధాన వ్యాధులలో క్యాన్సర్ ఒకటిగా మారడం విచారకరమని, ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే నయం చేయడం సులువుతుందని తెలిపారు.

## స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ కృషిలో చంద్ర బాబు పాత్ర కీలకం

**జగదాంబ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**
స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ కృషిలో చంద్ర బాబు పాత్ర కీలకమని ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్. బూసి వెంకట రావు, పలువురి నేతలు పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఉక్కు త్యాగాలు తెలిసిన తెలుగు సిఎండి మాత్రమే ప్యాకేజీతో ప్లాంటును గాడి లో పెట్టగలరన్నారు. మంగళవారం విశాఖ నగరం అంబేద్కర్ భవన్ లో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెంకట రావు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్రకటించిన ప్యాకేజి లో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు పాత్ర కీలకమని ప్యాకేజి ద్వారా ప్లాంటును కాపాడాలన్న చిత్త శుద్ధి కూటమి నేతలకు ఉంటే ఆ సొమ్మును భాద్యత లేని అధికారులు చేతిలో పోస్తే లక్ష్యం నెరవేరదన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో పరిశ్రమను ను తిరిగి నిలబెట్టడానికి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం , ప్రాణ త్యాగం అర్థం తెలిసిన తెలుగు అధికారులు కావాలన్నారు . సిఎండి తోపాటు కీలక మైన ఆపరేషన్, కమర్షియల్ , ఫైనాన్స్ డైరెక్టర్లనూ తెలుగు వారినే నియమించేలా చంద్ర బాబు కేంద్రాన్ని ఒప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సోడ దాసి సుధాకర్, జాజీ ఓంకార్, దళిత సేన నుండి గొల్ల మాల అప్పారావు గుడాల ఈశ్వర రావు, బూల భాస్కర్ రావు, భీమ్ సేన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, రవి శేఖర్, రవి సంతోష్ తదితరులు పాల్గొన్నారు...

## అపోలోలో 'యూనిఫై టూ నోటిఫై' జాతీయ క్యాంపెయిన్



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం అపోలో క్యాన్సర్ సెంటర్ లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తో పాటు రాష్ట్ర ఆంకాలజీ సంఘాలు సంయుక్తంగా 'యూనిఫై టూ నోటిఫై' అనే జాతీయ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వాణి గౌరవ అతిథిగా ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మురళీమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఈ క్యాంపైను భారత ప్రభుత్వ క్యాన్సర్ గుర్తించదగిన వ్యాధిగా గుర్తించాలనే విజ్ఞప్తితో ముందుకి వెళు తుందన్నారు. క్యాన్సర్ ను గుర్తించదగిన వ్యాధిగా గుర్తించడం వల్ల రియల్ టైం డేటా సేకరణ, ఖచ్చితమైన నివేదికలు సాధ్యమవుతాయి అన్నారు. తద్వారా వ్యాధి స్థాయిని సరిగ్గా అంచనా వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో క్యాన్సర్ సెంటర్ సీనియర్ మెడికల్ హేమటాలజీ ఆంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ, MEDIC ఆంకాలజిస్ట్ డాక్టర్ వెంట్రపాటి ప్రదీప్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**గాజువాక,ఫిబ్రవరి 03,ప్రభాతవార్త :**
ఉచిత క్యాన్సర్ వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీవీఎంసీ 68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ కోరారు. జీవీఎంసీ 68వ వార్డ్ అక్కిరెడ్డిపాలెం జి వి ఎమ్ సి కమ్యూనిటీ హాల్ లో వరల్డ్ కేన్సర్ డే సందర్భంగా వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ ఆధ్వర్యంలో మంగళవారం మెడికవర్ పర్యవేక్షణ లో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులకు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేసారు. ఈ కార్యమంలో మెడికవర్ వైద్యులు,సిబ్బంది,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్, వైస్సార్సీపీ నాయకులు సంద్రాన నూక రాజు , వరదాడ వెంకటరమణ, మహేష్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ సొత్తు రికవరీ



**ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**
ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను ఆరిలోవ క్రైమ్ సిబ్బంది అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. క్రైమ్ ఎస్సై హరికృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. ఎల్వి ప్రసాద్ హాస్పిటల్ వద్ద బొడ్డు శివ కృష్ణ అనే వ్యక్తి షడ్ నిర్మించుకుని నివాసం ఉండేవాడు. గత ఏడాది మే నెలలో తాను ఉంటున్న షెడ్ లో ఒక సెల్ ఫోను అదే విధంగా తనతో పాటు ఉంటున్న వారి నాలుగు సెల్ ఫోన్లు, రెండు చార్జర్లు, ఇయర్ బడ్స్ గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. దీంతో ఆరిలోవ క్రైమ్ సిబ్బందికి బాధితులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆరిలోవ టీ ఐ సీ పాయింట్ కు చెందిన పూడి వంశీ, నిశాంత్ రెడ్డి అనే ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకొని విచారించారు. వీరిద్దరిని విచారించగా తీగ లాగితే డొంక కదిలినట్టు వీరు చేసిన నేరాలు ఒక్కొక్కటిగా బయటపడడంతో పోలీసులు షాక్ కు గురిఅయ్యారు. ఆరిలోవలో పల్సర్ బైకు, ఆనందపురంలో మోపిడ్ సైకిల్, గోపాలపట్టణంలో పల్సర్ బైకు, పెందుర్తిలో మరో పల్సర్ బైకు దొంగలించినట్లు విచారణలో తేలింది. దీంతో నిందితుల వద్ద నుండి నాలుగు సెల్ ఫోన్లు, చార్జర్లు ఇయర్ బడ్స్ తో పాటు 39,000 నగదు స్వాధీనం చేసుకొని మిగిలిన నేరంలో గల చోరీ సొత్తును నిందితుల వద్ద నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎంతో చాకచక్యంతో ఈ కేసును చేదించిన ఆరిలోవ క్రైమ్ పోలీసులకు నగర పోలీస్ కమిషనర్ సంఖబ్రత బాగ్జీ అభినందనలు తెలియజేశారు.

## దివ్యశ్రీకి అభినందనలు



**గాజువాక,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**
ఇటీవలి జనవరి 26న ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ సేవా పథకం నుండి సెయింట్ ఆన్స్ కళాశాల వాలంటీర్ కుమారి పొలిమేర దివ్యశ్రీ పాల్గొని - రాష్ట్రపతి, ప్రధానమంత్రి, తదితర పెద్దల అభినందనలు అందుకొని మంగళవారం నగరానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమెను సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు. అభినందన సమావేశంలో దివ్యశ్రీ మాట్లాడుతూ- తనకు ఇంత పెద్ద అవకాశాన్నిచ్చిన జాతీయ సేవా పథకానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికారులకు, సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు తాను రుణపడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మాట్లాడుతూ- పారిశ్రామిక ప్రాంతం నుండి తమ కళాశాలకు చెందిన దివ్యశ్రీ రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొనడం గర్వకారణం అని అన్నారు. ఆమె తల్లిదండ్రులకు, ప్రోగ్రాం అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అభినందన సమావేశంలో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై . అనసూయా దేవి, ఇతర ప్రోగ్రాం అధికారులు వి. అంజలి దేవి, ఎన్. నదియ, ఎ.సంధ్యారాణి తదితరులు, పెద్ద సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

### కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో

## రథసప్తమి వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారిదేవస్థానంలో రథసప్తమి సప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య భగవానునికి మంగళవారం ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఆవుపాలతో పరమాణ్ణం చేసి స్వామివారికి నివేదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వాహణాది కారి కే.తిరుమలేశ్వర రావు, ఆలయ పర్యవేక్షకులు,తిరుపతి రావు, ఆలయ వేద పండితులు, అర్చక స్వాములు, సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ అమ్మవారి దేవస్థానం నందు ప్రతి మంగళవారం నిర్వహించు స్వర్ణ పుష్పర్చన, ప్రతి నెల మొదటి మంగళవారం నిర్వహించు లక్ష కుంకుమర్చన కూడా నేడు వైభవంగా నిర్వహించారు.

## విశాఖ జిల్లాలో భాజపాను బలోపేతం చేయడంలో మండల కమిటీలు ముఖ్య పాత్ర పోషించాలి



**గాజువాక,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**
విశాఖ జిల్లాలో భాజపాను బలోపేతం చేయడంలో మండల కమిటీలు ముఖ్య పాత్ర పోషించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎంఎంఎన్ పరశురామరాజు అన్నారు. గాజువాక పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పరుశురామ్ రాజు పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని,రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి అభివృద్ధి,సంక్షేమ%శీ%లో దూసుకుపోతో%శీ%దని తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనేలా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధానేష్ , డాక్టర్ గొర్లె సత్యనారాయణ,దేనంకొండ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు ముంచుకొస్తున్నా ముస్తాబు కాని అనంత పద్మనాభస్వామి ఆలయం.



**పద్మనాభం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**
పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి వార్షిక కళ్యాణోత్సవాలు,అలాగే అనంతుని ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాల ముహూర్తాలు ముంచుకొస్తున్నా ఆలయం మాత్రం ముస్తాబు కాలేదు. సుమారు అరవై లక్షల రూపాయలతో ఈ ఆలయ పునఃనిర్మాణానికి గత సంవత్సరం ఫిబ్రవరి రెండువ తేదీన అప్పటి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేసారు.అప్పటి నుండి ఆలయ శిఖర పనులను చేస్తున్నారు. మిగిలిన పనులను అసలు ముట్టకోలేదు. దీంతో అధికారులు, కాంట్రాక్టరు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని భక్తులు ఆరోపిస్తున్నారు.ఈ ఆలయ పునఃనిర్మాణ పనులు గత కొండమెట్లు దీపోత్సవానికి ఎందుకు పూర్తి చేయలేకపోయారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులు, కాంట్రాక్టరులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినప్పటికీ కాంట్రాక్టరు, ఇంజినీరింగ్ అధికారులు పనులను వేగవంతం చేయలేదు. మార్చి రెండవ వారంలో స్వామివారి కళ్యాణం ఉత్సవాలు, ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాలను చేపట్టడానికి ఆలయ అధికారులు,అర్చకులు ముహూర్తం పెట్టారు. ఆలయానికి ప్రహరీ, రంగులు, ఈశాన్య దిశలో రొడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే అప్పటికి ఆలయ నిర్మాణపనులు పూర్తివుతాయా లేదా అని అనుమానం భక్తులలో కలుగుతుంది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవ తీసుకొని ఈ ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## సిఐఎస్ఎఫ్‌లను తొలగించడం సరికాదు

### ఉక్కు యాజమాన్యం తప్పుడు నిర్ణయాలు మానుకోవాలి



**గాజువాక,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త:**
విశాఖ ఉక్కు కర్మాగారం లో అతి కీలక మైన సీ ఐ ఎస్ ఎఫ్ కు చెందిన 438 మంది సిబ్బంది ని తొలగించడం సరైంది కాదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి. ఆదినారాయణ ,పోరాట కమిటీ నేత వర సాల శ్రీనివాస్ రావు అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కూర్మ న్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు మంగళ వారం 1454 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎల్.ఎం ఎం ,ఎం ఎం ఎస్ ఎం , ఎస్ టి ఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ, వర సాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ పై స్పష్ట మైన వైఖరి ప్రకటించకుండా ద్వంద వైఖరి అవలంభిస్తోందని అన్నారు. ఇప్పటికే ఉక్కు ఉద్యోగుల తొలగింపు లో బాగంగా వీ ఆర్ ఎస్ ప్రకటించిందని అన్నారు. అంతే కాకుండా సోమవారం ఉక్కు లో ఎంతో కీలక మైన సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బందిని 438 మందిని తొలగించారని విమర్శించారు. ఉక్కు ఉద్యోగులకు 5నెలలు గా వేతనాలు చెల్లించక పోయినా,ఉద్యోగులు అంకిత భావంతో ఉక్కు ఉత్పత్తి లో నిమగ్న మవుతున్నారని అన్నారు. ఉక్కు కర్మాగారం అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్న ఉద్యోగులకు జీతాలు సకాలం లో చెల్లించ కుండా ,పార్ట్ పేమెంట్ రూపం లో జీతాలు చెల్లించడం దుర్మార్గమన్నారు.ఉక్కు లో సి ఐ ఎస్ ఎఫ్ స్థానం లో హెూం గార్డులు లను నియమిస్తే ఉక్కు లో అవినీతి ,అక్రమాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఉక్కు సి. ఐ ఎస్ ఎఫ్ వద్ద అధునాతన ఆయుధాలతో పాటు ఉక్కు రక్షణ కు ఎంతోకీల కంగా విధులు నిర్వహిస్తారని అన్నారు . తక్షణమే ఉక్కు యాజమాన్యం తప్పుడు నిర్ణయాలు మానుకొని ఉక్కు ప్రగతికి కృషి చేయాలని డిమాండ్ చేసారు. ఇంకా ఈ దీక్షల్లో ఏ. ఐ టి యూ సి నాయకులు డి. దేముడు , ఎం .త్రినాధ్ , జి. ఆనంద్ , ఎం.కె వి రాజేశ్వర్ రావు , నంబారు సింహాద్రి , పోరాట కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై విరుచుకుపడ్డ మానవ మృగం

### హౌసింగ్ బోర్డు కాలనీలో దారుణ ఘటన
### మైనర్ బాలికపై అత్యాచారం
### పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు
### కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల డిమాండ్



**విశాఖక్రైం, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:**
మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు కఠిన చట్టాలు తీసుకువస్తున్న అత్యాచారాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వయసుతో తేడా లేకుండా మహిళలు కనిపిస్తే చాలు కొన్ని మానవ మృగాలు రెచ్చిపోయి వారిపై అత్యాచారానికి పాల్పడు తున్నారు. దేశంలో పోక్సో చట్టం అందుబాటులో ఉన్నప్పటికీ కూడా వీరిపై అఘాయిత్యాలు తగ్గడం లేదు. స్థానిక హెచ్.బి.కాలనీ,సింహాద్రి పురంలో మంగళవారం మైనర్ బాలికపై అత్యాచార ఘటన మంగళవారం చోటుచేసుకుంది. అభంశుభం తెలియని ఓ పదేళ్ల మైనర్ బాలికపై ఓ దుర్మార్గుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక ఎదురింట్లో నివాసముంటున్న పెయింటర్ గణేష్ (35) వద్దకు నీళ్ల బాటిల్ కోసం వెళ్ళింది. ఆ బాలికకు మాయమాటలు చెప్పి బలవంతంగా ఆమె పై అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు వెంటనే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేశారు.నిందితున్ని పోలీసులు అదుపులో తీసుకుని విచారిస్తున్నారు. నిందితుడు పై ఫాక్స్ చట్టం కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తోంది. పదేళ్ల మైనర్ బాలిక పై అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుడి ని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

## హెటిరో తృటిలో తప్పిన ప్రమాదం - 12 మందికి అస్వస్థత





**( నక్కపల్లి, ప్రభాతవార్త)**
మండలంలోని రాజయ్యపేట వద్ద ఉన్న మందులు పరిశ్రమలో తృటిలో ప్రమాదం తప్పింది..! మంగళవారం రాత్రి యూనిట్ యూనిట్ తొమ్మిది లో ఉన్న 6, 7 బ్లాక్లో ప్రమాదవశాత్తు విష వాయువు లీక్ అవడంతో ఆ సమయంలో విధుల్లో ఉన్న 12 మంది అస్వస్థకు గురయ్యారు. స్పందించిన యాజమాన్యం హుటాహుటిన నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి ప్రత్యేకమైన అంబులెన్సులో తరలించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే నక్కపల్లి సిఐ కె. కుమారస్వామి, ఎస్. రాయవరం సీఐ రామకృష్ణ లు చేరుకొని పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అస్వస్థత గురైన వై .శివ (నక్కపల్లి ),పవన్ కుమార్ (శ్రీకాకుళం) శివప్రసాద్ (విజయనగరం )వెంకట ప్రసాద్, (శ్రీకాకుళం) రామకృష్ణ( నక్కపల్లి) శ్రీనివాస్ (అనకాపల్లి) సతీష్ (విజయనగరం )మైలపల్లి దేవుడు (నక్కపల్లి) దినేష్ (విజయనగరం) వీరు పరిస్థితి నిలకడగా ఉండడంతో వైద్యం అందిస్తున్నారు. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో యాజమాన్యం మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశ్యముతో విశాఖపట్నం తరలించారు. వీరబాబు నక్కపల్లి గౌర్నాయుడు విజయనగరం సుబ్రమణ్యం పాయకరావుపేట వీరిని రామ్ నగర్ కేర్ ఆస్పత్రికి తరలించారు ప్రస్తుత వారి పరిస్థితి కూడా నిలకడగా ఉందని యాజమాన్యం తెలిపారు. పరిశ్రమలో జరిగిన సంఘటనపై హెూం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. సిఐ కుమారస్వామి పరిస్థితిని వివరించారు. ఆర్డిఓ వివి రమణ వివి రమణ ఆదేశం మేరకు ఆసుపత్రికి ఇన్చార్జి తాసిల్దార్ ఎస్. రాయవరం తాసిల్దార్ రమేష్ బాబు, డిటి అన్నాజీరావు, ఆర్ఐ కన్నబాబు, వీఆర్వో లు అప్పారావు, కామరాజు, సత్యనారాయణ తదితరులు చేరుకొని పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేశారు.

## మత్స్యకారులకు చేపల వేట నిషేధ భృతి తక్షణమే చెల్లించాలి : సిపిఐ డిమాండ్



నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మత్స్యకారులకు వేట నిషేధిత సమయంలో భృతి చెల్లించాలని మండలంలోని రాజయ్యపేట గ్రామంలో మత్స్యకారుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు సముద్రంలో చేపల వేట నిషేధ భృతి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రభుత్వం నుంచి ఇంతవరకు మర బోట్ల ద్వారా సముద్రంలో వేట సాగించే సుమారు రెండువేల మంది మత్యకారులకు రూ.10వేల చొప్పున రెండు కోట్ల రూపాయల అందించాల్సి ఉందన్నారు. మత్స్య సంపద పునరుత్పత్తి సమయంలో ఏటా ఏప్రిల్ 16వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు సముద్రంలో చేపల వేట ను ప్రభుత్వ నిషేధించింది ఇది చాలా ఏళ్లు నుంచి ఈ సమయంలో మత్స్యకారులకు జీవన ఉపాధి ఉండదు. వీరికి చేపల వేట మినహా మరో పని చేయటం తెలియదు అన్నారు. ఆర్థికంగా ఆదుకోవాలన్న మత్యకారుల విజ్ఞప్తి మేరకు 1996లో అప్పటి టిడిపి ఒక్క మతికారుడికి రూ.2 వేల చొప్పున పరిహారం అందజేయడం ప్రారంభించింది అన్నారు. అప్పటినుంచి ఏటా క్రమం తప్పకుండా చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు మృతి అందుతున్నది కాలక్రమేన ప్రభుత్వం భృతిని పెంచడంతో గత ఏడాది పదివేలకు చేరింది ఏటా సముద్రంలో చేపల వేట నిషేధ సమయంలోనే మత్స్యశాఖ వద్ద నమోదైన వివరాలు అందజేసింది చెప్పారు. అయితే గత ఏడాది సమయంలో ఎన్నికల కోడ్ మత్యకారులకు పరిహార (భృతి) అంధకారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకపోవడం దారుణం అన్నారు. గత ఏడాది ఆగస్టు నెల నుంచి డిసెంబర్ వరకు సముద్రంలో ఏర్పడిన అల్పపీడనాలు, వాయుగుండాలి, తుఫాన్ల ప్రభావంతో రోజుల తరబడి చేపల వేటకు వెళ్లలేకపోయామని దీంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మత్స్యకారులు వాపోతున్నారని ఆయన అన్నారు. మరో రెండున్నర నెలలో చేపల వేట నిషేధం అమల్లోకి వస్తుందని, గత ఏడాది నిషేధ సమయంలో ఇవ్వాల్సిన పరిహారం సొమ్మును కనీసం ఇప్పటికైనా విడుదల చేయాలని అంతేకాక గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది చేపల వేట నిషేధ కాలంలో ఒక్కో మత్స్యకారుడికి 20 వేల చొప్పున వచ్చి అందజేయాలని లేనిపక్షంలో సిపిఐగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు సన్యాసిరావు, జిల్లా సమితి సభ్యులు అర్జున్, మండల కార్యదర్శి అజయ్, మత్స్యకార సంఘ నాయకులు బొంది బాబ్జి, పిక్కి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి అనిత..!





నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రథసప్తమి పర్వదినం సందర్భంగా ఉపమాక వెంకన్న స్వామిని దర్శించుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా దర్శనానికి వచ్చిన ఆమెకు పార్టీ కార్యకర్తలు నాయకులు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులతోపాటు పురోహితులుఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ మేరకు హోం మంత్రి అనిత కుమారుడు నిఖిల్ తో కలిసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురహితులు మంత్రికి ఆశీర్వచనం చేసి,స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఇంచార్జ్ గెద్దం బుజ్జి, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జడ్పిటిసిలు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, జిల్లా బీసీ సెల్ నాయకులు గింజల లక్ష్మణ రావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, గుద్దడి సత్తిబాబు, (కర్రి) వెంకట సత్యనారాయణ (కేవీ), అల్లాడ సన్యాసిరావు, తాతారావు, బీసీ నాయకులు కోసూరి శీను, కొప్పిశెట్టి వీరబాబు ఉన్నారు.

## హోంమంత్రి అనితను సత్కరించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితను నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు. ఆమెను కలిసిన వారిలో ఉపాధ్యాయుల వెంకటరమణ, సత్యవతి లతోపాటు పలువురు ఉన్నారు.

## వెంకన్న ఆలయంలో హోం మంత్రికి ఘన స్వాగతం



నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయకత్వంలో మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, వైబోయిన వెంకటరమణ, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), ఆకేటి శాంతి తదితరులు ఉన్నారు.

## నూకాలమ్మను దర్శించుకున్న రాష్ట్ర హోం మంత్రి అనిత





నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని గోకులపాడు గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న నూకల అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆ పార్టీ నాయకులు ముందుగా స్వాగతం పలికారు. మహిళలు పువ్వులు జల్లి ఆలయం వరకు తీసుకెళ్లారు. ఆమె అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించారు. అనంతరం అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆమెతోపాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, రాష్ట్ర నాయకులు గుర్రం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఉత్సవ గోడ పత్రిక విడుదల.!

నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఈనెల 10న అత్యంత వైభవంగా జరిగే మండలంలోని సిహెచ్ఎల్ పురం భావనా ఋషి శూలాల సంబరం పండగ గోడ పత్రికలు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా నిర్వాహకులు మంగళవారం ఉపమాకలో విడుదల చేశారు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బుజ్జి కొండబాబు, కూరందాసు నూకరాజు తదితరులు ఉన్నారు.



నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామిని రథసప్తమి సందర్భంగా దర్శించుకోవడానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పూజా కార్యక్రమం అనంతరం తన కుమారుడు నిఖిల్ కు చల్లగా ఉండాలి నాన్న అంటూ స్వామివారి ప్రసాదం అందజేసి ఆశీర్వదించిన దృశ్యం..( నక్కపల్లి- ప్రభాతవార్త)

## క్యాన్సర్ గురించి భయపడవద్దు, ఆందోళన చెందవద్దు




అగనంపూడి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం భారత ప్రభుత్వ అణుశక్తి శాఖకు చెందిన గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇన్స్టిట్యూట్ అయిన విశాఖపట్నంలోని టాటా మెమోరియల్ కేంద్రం, హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్, పరిశోధన కేంద్రంలో మంగళవారం 'పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంను' నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోమి బాబా కాన్సర్ హాస్పిటల్, పరిశోధన కేంద్రం నిర్వహించే పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ రోగుల సంరక్షణకు చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తూ, క్యాన్సర్ గురించి భయపడవద్దు, ఆందోళన చెందవద్దు, ఋతు పరిశుభ్రతను కాపాడుకోండి అని తెలిపారు, స్థానికులకు అవగాహన కల్పించండి, నివారణ చర్యలు తీసుకోండి, ముందస్తు గుర్తింపు చికిత్స కోసం ముందుకు రండి అని పిలిపునిచ్చారు సంరక్షణ,నివారణ కోసం చేసే ఆసుపత్రి ప్రయత్నాలను ఉపయోగించు కోండి అని ప్రజలను ఉద్దేశించి ఆమె అన్నారు. హోమి బాబా కాన్సర్ హాస్పిటల్, పరిశోధన కేంద్రం విశాఖపట్నం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పాటన్ శెట్టి మాట్లాడుతు ప్రియమైన నా సైనికులారా మీ అందరి సేవలు (ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఎ.ఎన్.ఎమ్.లు, మెడికల్ అధికారులు), అద్భుతమైనవి, మీలో ప్రతిఒక్కరు ఒక ఛాంపియన్ ఎందుకంటే ఒకప్పటి కష్టసాధ్యమైన కెన్సర్ మొదటి దశ గుర్తింపు పై, మీ అందరికీ మేము ఇచ్చిన ప్రాథమిక స్థాయి శిక్షణ మొదటి దశలో కాన్సర్ ను గుర్తించడనికి అవకాశం కల్గుతుందని దీని వలన కాన్సర్ నివారణ, చికిత్స సాధ్యమవుతుందని తెలిపారు దీనికి అందరం కలిసుకట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ గులియా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. రవి కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కె చంద్ర శేఖర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఎ.ఎన్.ఎమ్ లు, మెడికల్ అధికారులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రథసప్తమి వేడుకలు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా పట్టణంలోని గొల్లల కొండపై వెలసిన శ్రీ శ్రీ సూర్యనారాయణ మ స్వామి వారి దర్శనం కోసం భక్తులు తెల్లవారు జామునుండే క్యూలైన్లో వేచి ఉన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. భారీగా భక్తులు తరలిరావడంతో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం స్వామివారిని పట్టణ వీధుల్లో ఊరేగించారు.

## వైయస్ఆర్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ బోదుపు గోవింద్...

ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన నియోజవర్గ యువ నేత ఎంపీపీ బోదుపు గోవిందు... ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గోవింద్‌తో నియోజవర్గంలోని కార్యకర్తలతో కలిసి ఉండాలని ప్రజల సమస్యల పట్ల పోరాడాలని సూచించారు. గోవింద్‌తో పాటు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన పెరగాలి...

గొలుగొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాధి నియంత్రణకు ఆరోగ్యవంతమైన జీవనశైలి అవగాహనతోటి నియంత్రించవచ్చని వైద్యాధికారి డా.శ్యామ్ కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీవనశైలిలో వస్తున్న మార్పులు ఆహారపు అలవాట్లు క్యాన్సర్ మూలాలకు నిలయాలుగా మారుతున్నాయని డాక్టర్ అన్నారు. మెరుగైన జీవన జీవన శైలిని అలవర్చుకొని వైద్యుల సలహాలు పాటించి నియంత్రణ మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ నియంత్రణకు క్యాన్సర్ నియంత్రణకు పాటుపడాలని స్క్రీనింగ్ టెస్ట్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని ప్రాథమిక నిర్ధారణ చేసుకున్న అనంతరమే చికిత్స ఉంటుందని నియంత్రణ మార్గాలను సూచిస్తూ నినాదాలు వినిపించారు. సహాయ వైద్యాధికారి డాక్టర్ కీర్తి, సూపర్వైజర్ పకీరు నాయుడు, సిహెచ్ఓ ప్రసాద్ హెచ్ వి అరుణ కుమారి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు అందరికీ ప్రత్యేక గుర్తింపు కార్డులు - ఆర్‌డిఓ వివి రమణ




నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతులకు సహాయపడటానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని నిర్ణయించడం జరిగిందని ఆర్డీవో వివి రమణ తెలిపారు. ఇందుకు సంబంధించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. ఈ ప్రక్రియలో భాగంగా, రైతులకు ఆధార్ తరహా 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి "ఫార్మర్ రిజిస్ట్రీ"ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఆధార్ తరహా ఐడీ కార్డులను అందజేస్తామని చెప్పారు. ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య రైతులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది వ్యవసాయ రుణాలను పొందటానికి, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పంట నష్టపరిహారం,పంటల బీమా తదితరాలు అర్హులైన వారికే చేరేలా సహాయపడుతుందని తెలిపారు. ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను సులభతరం చేస్తుంది అన్నారు. మండలంలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో ఈ ఐడీ నెంబరు నమోదు చేసుకోవచ్చు సూచించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్ ఫార్మర్ రిజిస్ట్రీ కోసం వాటి అవ్వస్యకత కోసం వివరించడం జరిగింది. ఈ నమోదు ప్రక్రియను రెవెన్యూ సిబ్బందితో అనుసంధానం చేయాలని ఆర్‌డిఓ సూచించారు. ఆర్ఐ కన్నబాబు ఉన్నారు.

## గౌరీపట్నంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

చోడవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



చోడవరం మండలం గౌరీపట్నం గ్రామం సూర్య చంద్రుల దేవాలయంలో మంగళవారం రథసప్తమి ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కొమ్మోజు రాజు, స్థల దాత కోన శ్రీను, కోన సురేష్ గ్రామ ప్రజలు సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గౌరీపట్నంతో పాటు చుట్టుపక్క గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదల ఈ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఆలయం వద్ద కోలాటంతో పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

## హోం మంత్రిని కలిసిన టిడిపి నాయకులు..!



నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితను నక్కపల్లి మండలంకు చెందిన టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు విషయాలు సర్పంచ్ ప్రగడ వీరబాబు మంత్రి దృష్టి తీసుకెళ్లారు. ఆయనతోపాటు మండల పార్టీ సీనియర్ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ) కలిసిన వారిలో ఉన్నారు.

## హాకీ క్రీడాకారులకు చేయూతనిచ్చి దుర్గారావు..

ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రథసప్తమి సందర్భంగా పట్టణంలోని సీనియర్ హాకీ క్రీడాకారులు ఫిజికల్ డైరెక్టర్ దుర్గారావు పట్టణంలోని హాకీ క్రీడాకారులకు 50 హాకీ క్రీడ బంతులను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.




## శ్రీనివాస యోగా లైఫ్ ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు

చోడవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ యోగా గురువు అద్రేపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా సామూహిక సూర్య నమస్కారాలు యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ స్టూడెంట్స్ వాసవి యూత్ క్లబ్. వాకర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే కస్తూరిబాయ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. 40 మంది విద్యార్థులకు అడపా భూలక్ష్మి కాంపక్స్ బాక్సులు అందజేశారు. అలాగే ఇక్కడ వచ్చిన వాళ్ళందరికీ అమృత ఆహారం శ్రీనివాస యోగా లైఫ్ స్కిల్స్ స్టూడెంట్స్ అందించారు. పివి రమణమూర్తి,బత్తుల శ్రీనివాస్, అడపా భూలక్ష్మి, రత్న శ్రీదేవి, నాగేశ్వరి, కొత్త రాజు, జ్యోతి, దొంకాడ శ్రీనివాసరావు, కిరణ్మాయి,దేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సు



చోడవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మంగళవారం కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.కిరణ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ ఐవి వి సత్యవతి పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థిని క్యాన్సర్ గురించి అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఒకప్పుడు ప్రపంచంలోనే తక్కువ క్యాన్సర్ లక్షణాలు కలిగిన భారతదేశం ప్రస్తుతం మూడు కోట్ల పైగా క్యాన్సర్ రోగులు ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడిం చిందన్నారు. కేన్సర్ అంటే ప్రతి మనిషిలో ఉండే కనవిభజన వివిధ రకాలుగా తగ్గుయగ్గులు కలిగి ఉంటుందని, లోటు కలిగిన కణాలు వివిధ రకాలుగా వ్యాప్తి చెంది క్యాన్సర్ రోగంగా తయారవుతుందని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పిచ్చమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి జీవనశైలిలో మార్పు తెచ్చుకున్న వల్ల ఈ భారీ క్యాన్సర్ నుంచి తప్పించుకోవచ్చన్నారు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఈ కార్యక్రమంలో డి మాల్యాద్రి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ రాధాకృష్ణ, హెచ్ సుధీర్, ఎస్ ఎం రఫుద్దీన్, వి.అప్పలనాయుడు, డా.మల్లిబాబు, డాక్టర్ నారాయణ మూర్తి, డాక్టర్ కృష్ణారావు, జి వెంకటేష్ ,కోమల, సరస్వతి, పిడి మూర్తి, శ్రీనివాసరావు, తాతారావు ,గణేష్ ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి శత జయంతి ముగింపు ఉత్సవాలు

అనకాపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మంటపంలో విఘ్నేశ్వర పూజ, రక్ష సూత్ర బంధనం, సూర్య నమస్కారాలు, ఉత్సవ ప్రారంభం నీరాజుల మంత్రపుష్పం జరిగాయి. హోమ కార్యక్రమాలు ప్రారంభించారు. సాయంత్రం వెండి రథంపై నగర తిరువీధుల్లో మేళతాళాలతో అమ్మవారు ఊరేగింపు శోభయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ ఊరేగింపులో పులి వేషాలు, దేవతమూర్తుల నేల డాన్స్, కోలాటకం, పలు సంస్కృత కార్యక్రమాలు మహిళలైతే వాసవి మాత నామ సంకీర్తనలతో ఊరేగింపు బయలుదేరింది. పై కార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామాచార్యులు, రేజేటి సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీర వెంకట సత్యనారాయణ మూర్తి బేబీ, కొండమంచిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ కమల, ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చి రాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహాయ కార్యదర్శి గ్రంధి వి,వి,యుఎస్, మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆటల పోటీల్లో విద్యార్థులు ప్రతిభ




గొలుగొండ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

తమిళనాడులో నిర్వహించిన జాతీయ స్థాయి లంగడీ పోటీల్లో సౌజన్యం విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి తమిళనాడులో నిర్వహించిన లంగడి జాతీస్థాయి పోటీల్లో హైస్కూల్ నుండి 11 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొరని ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొని జట్టుకు పీఈటి ఉపాధ్యాయులుగా కుందూరు నూకరాజు వ్యవహరించి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అన్నారు. మన రాష్ట్రంలోనే మనుగడలో లేని లంగడీ పోటీలు పోటీలను ఇటువంటి ప్రావీణ్యం లేని విద్యార్థులు శిక్షణ తీసుకొని జాతి స్థాయిలో గెలుపొంది గుర్తింపు తీసుకొచ్చారు అన్నారు. ఈ సందర్భంగా అభినందిస్తూ స్కూల్ చైర్మన్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు సూచనలు చేసిన డిప్యూటీ డిఈఓ..



ఎలమంచిలి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంపపాలెం 10వ తరగతి చదువుతున్న, పరీక్షలకు సిద్ధమవు తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఎలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పి.అప్పారావు మంగళవారం ఏనుగుతుని గ్రామంలోని విద్యా ర్థులు ఇళ్లకు రాత్రి వెళ్లి విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తూ ఎటువంటి ఒత్తిడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులకు విద్యార్థులపై ఒత్తిడి లేకుండా ఉండాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవీ ఎస్ శాస్త్రి, ఉపాధ్యాయులు కేఆర్ నాయుడు, కృష్ణారావు, సుధాకర్, వెంకట శివ, నాగరాజు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, షబ్బీర్, సుబ్బారావు పాల్గొన్నారు.

## అనకాపల్లి పార్లమెంట్ బాధ్యత నీదే ధర్మన్న...

చోడవరం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్‌తో పాటు పార్లమెంట్ పరిధిలో గల ఏడు స్థానాలు గెలిపించి తీసుకురావాల్సిన బాధ్యత నీపై ఉందంటూ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ అనకాపల్లి పార్లమెంట్ వైసిపి పరిశీలకుడు ధర్మశ్రీతో అన్నారు. మంగళవారం ఆ పార్టీ నాయకులు బొత్స సత్య నారాయణ, గుడివాడ అమర్నాథ్‌తో కలిసి ధర్మశ్రీ విజయవాడలో జగన్‌ను మర్యాద దూరంగా కలిసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ పరిస్థితిని గురించి వాకబు చేస్తూ.. పార్లమెంట్ బాధ్యతలు అప్పగించిన వెనువెంటనే పార్లమెంట్ స్థాయిలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల్లో జోష్ పెంచావని కొనియాడారు. ఇదే ఉత్సాహం కొనసాగిస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో నూ, 2029 సాధారణ ఎన్నికల్లో కూడా పార్టీ విజయానికి తోడ్పాటు అందించాలని సూచించారు. అలాగే చోడవరం నియోజకవర్గంలో కూడా యధా ప్రకారం దృష్టి కొనసాగించాలని అమర్నాథ్‌కి అండగా ఉండాలని ధర్మశ్రీకి సూచించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ మా అధినేత జగన్ చాలా ఉత్సాహంగా ఉన్నారని మరలా అధికార పగ్గాలు చేపట్టగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు నాయకులు కూడా మరింత ఉత్సాహంతో పనిచేయాలని కోరారు.

## గౌరీ దేవి పేటలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలి...



ఎటపాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

గౌరీ దేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దేవినాగ్ ఆద్వర్యంలో సిబ్బంది స్థానిక హై స్కూల్ విద్యార్థులతో కలిసి గౌరీదేవి పేటలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.దేవి నాగ్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా సన్నవిస్తున్న మరణాలలో క్యాన్సర్ వ్యాధి కారణంగా అత్యధికంగా మరణాలు సంభవిస్తున్నాయని ముందస్తుగానే గుర్తించినట్లయితే ఈ మరణాలను నియంత్రించవచ్చని తెలియజేశారు. అలానే క్యాన్సర్ ప్రాథమిక దశలోనే గుర్తించడానికి ఇప్పుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆద్వర్యంలో ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్నాయని ప్రజలందరూ సహకరించి ఈ పరీక్షలను చేయించుకొని తమ ఆరోగ్య సంరక్షణను కాపాడుకోవలసిందిగా తెలియజేశారు. ఎటువంటి దాపరికానికి భయానికి లోను కాకుండా వైద్య సిబ్బందికి సహకరించి ఈ ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించుకోవాల్సిందిగా స్పష్టం చేశారు. ఈ క్రమంలో సి హెచ్ ఓ నవీన్, ఏ ఎన్ ఎం. లు పూనేం నాగమణి, కె కృష్ణవేణి టీచర్లు - హెచ్.ఎం. కె.శేఖర్, పి. శ్రీనివాస్ దొర, బి. రవి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పిటిసి పుట్టినరోజు వేడుకలు

డుంబ్రిగుడ రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండలంలోని జెడ్పిటిసి చటారి జానకమ్మ పుట్టినరోజు వేడుకలను మంగళవారం అరకు సంత బయలు ఇంటి వద్ద మాజీ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గుణ మాట్లాడుతూ పార్టీ బలైపోతమే లక్ష్యంగా కొత్తలందరూ సమిష్టికి పనిచేయాలని రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం లక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాగా ఈశ్వరి, సర్పంచ్లు నాగేశ్వరరావు, శారద, ఎంపీటీసీలు విజయ, వైసిపి ఎంపీపీ లలిత, వైసిపి సీనియర్ నాయకులు బాకా. సింహాచలం, అశోక్ కుమార్,జోజి, కృష్ణారావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మురళి పట్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల అరికట్టడానికి పటిష్టమైన చర్యలు: జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



బాల్య వివాహల అరికట్టడానికి పటిష్ట మైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాలికల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు సమాజిక సమస్యగా గుర్తించి బాల్యవివాహాల నివారణపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో నూరు శాతం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించాలని సూచించారు. మండల స్థాయిలో సర్పంచులకు వార్డు మెంబర్లకు ఎంపిడిఓలు పర్యుషాపు నిర్వహించాలన్నారు. బాల్య వివాహాలపై 430 గ్రామాలలో అవగాహనా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బాల్య వివాహాలు రహిత గ్రామంగా ప్రకటించిన గ్రామాలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. గత సంవత్సరం పది పాసైన విద్యార్థులు ఎంత మంది ఇంటర్మీడియెట్లో చేరారని ఆరా తీసారు. పది ఫెయిలైన విద్యార్థులను గుర్తించి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. పదిహేరు రోజులకు ఒక సారి బాల్య వివాహాల నివారణ పై కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. మిషన్ వాత్సల్య పథకాన్ని పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, ఐసిడి ఎస్ పి. డి. ఎన్. సూర్య లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు, 11 మండలాల సిడిపిఓలు ప్రత్యక్షంగా పర్చువల్ పాల్గొన్నారు.

## 12వేల మంది విద్యార్థులతో యోగాసనాలు: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి4, ప్రభాతవార్త



వచ్చేనెల 8న 12 వేల మంది విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు సహాయ గిరిజన జి.మాడుగుల, హుకుంపేట, అరకు వ్యాలీ మండ లాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వలన ప్రయోజనాలపై ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎటిడబ్ల్యూఓలను అడిగి తెలుసుకున్నారు. యోగాసానాలు నేర్చుకున్న విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై ఆరా తీసారు. యోగా నేర్చుకున్న విద్యార్థులు, నేర్చుకోని విద్యార్థులకు గల వ్యత్యాసాలను అడిగి తెలుసుకున్నారు. యోగాసనాలకు ముందు తరువాత విద్యార్థుల ఆరోగ్యంపై నివేదించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వారానికి రెండు సార్లు యోగాసనాలు నిర్వహించాలని సూచించారు. పరీక్షలే జీవితం కాదని ఒక సారి పరీక్ష తప్పిపోయినా మళ్లీ పరీక్షలు రాయవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పరీక్షలు తప్పితే తీసుకోకూడదన్నారు. మెలగాలన్నారు. విద్యార్థులు తొందపాటు నిర్ణయాలు ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె.అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజనిపాడేరు, యోగాగురు పతంజిలి శ్రీనివాస్, జి.మాడుగుల హుకుంపేట, అరకు వ్యాలీ మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ శ్రమ కార్డులకు దరఖాస్తు స్వీకరణ..

పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఎవరైనా శ్రామిక్ కార్డ్ లేదా ఇ-శ్రమ్ కార్డ్ కోసం దరఖాస్తు నిమిత్తం పాడేరు ఉమా నీలకంఠ స్వామి ఆలయంలో జిల్లా కార్మిక శాఖ అధికారిని సుజాత, సహాయక శాఖ అధికారి సూర్య నారాయణ రావు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అసంఘటిత రంగాల కార్మికులు 60 ఏళ్ల తర్వాత పెన్షన్, మరణ బీమా, వైకల్యం ఉంటే ఆర్థిక సహాయం వంటి ప్రయోజనాలను పొందవచాచి దీని కింద, లబ్ధిదారులు భారతదేశం అంతటా చెల్లుబాటు అయ్యే 12 అంకెల నంబర్ను పొందుతారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం జాతీయ డేటాబేస్ అయిన ఈ – శ్రమ్ పోర్టల్ను పొందటం వల్ల వలస కార్మికులు, గృహ కార్మికులతో సహా అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ ప్రయోజనం చేకూర్చడానికి ఈ పోర్టల్ ప్రారంభించబడింది. అసంఘటిత రంగంలో పని చేసే ఎవరైనా ఇ-శ్రామ్ కార్డ్ లేదా శ్రామిక్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. ఈరోజు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 30 మంది కార్మికులకు కారులను అందించారు. ఈ రిజిస్ట్రేషన్ లో సమీప కామన్ సర్వీస్ సెంటర్స్ లోను మీసేవ సెంటర్లోనూ గ్రామ సచివాలయాల్లోనూ మొబైల్ నుండి ఈ శ్రమ కార్డులు పొందవచ్చని అన్నారు. రిజిస్ట్రేషన్ కావలసిన డాక్యుమెంట్లు మీయొక్క ఆధార్ కార్డులు బ్యాంక్ పాస్ బుక్ నామిని ఆధార్ కార్డ్ మీ సొంత సెల్ ఫోన్ తీసుకొని దరఖాస్తుదారుడు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వయసు గల కార్మికులు ముఖ్యంగా వ్యవసాయం సన్నకారు రైతులు అన్ని రకాల వాహనాల డ్రైవర్లు, క్లీనర్ల, హోటల్ కార్మికులు రైస్ మిల్ కార్మికులు అంగలవాడి ఆశా వర్కర్లు నర్సరీ భవన నిర్మాణ కార్మికులు వడ్రంగి కార్మికులు సాయికిరణ్ విక్రమించేవారు ఇటుకలు తయారు చేసే కార్మికులు వ్యాపారస్తులు ఆటో కార్మికులు మొదలైన వారు తప్పనిసరిగా ఈశ్వరం కార్డులు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కార్మిక శాఖ అధికారి సుజాత కార్మిక శాఖ సహాయక అధికారి (చోడవరం) సూర్యనారాయణ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుకురుపుట్టు ఘనంగా రథసప్తమి వేడుకలు

పాడేరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త



రథసప్తమి వేడుకలు పాడేరు మండలం సుకురుపుట్టు శ్రీ సూర్య నారాయణ ఆలయంలో మంగళవారం కన్నుల పండువగా జరిగింది. శ్రీ సూర్య భగవాన్ దర్శించుకోవడానికి ఏజెన్సీ మండలాల నలు మూలల నుంచి భక్తుల తరలి వచ్చి ఆలయం సూర్య భగవాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం రథసప్తమి సందర్భం గా ఆలయ నిర్వాహకులు పలు సాం స్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం సూర్య భగవాన్ దర్శించుకోవడానికి వచ్చిన వేలాది మంది భక్తులను అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించగా భక్తులు హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.రథసప్తమి వేడుకలు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమ హంస ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## అమ్మవారి ఆలయంలో అన్న ప్రసాద కార్యక్రమం



పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:

మంగళవారం కడప వాస్తవ్యులు వెంకట సూర్య తేజ్ వారి ఆర్థిక సహాయంతో పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, కరాటి మాస్టర్ బాకురు పాండురాజు చేతుల మీదగా ప్రారంభించారు. కలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు దన్నేటి పలాస రాము, బోనంగి వెంకటరమణ, చల్ల రామకృష్ణ, కారం దేవుడు, గోపాల్, గబలంగి శంకర్రావు, కిల్లు చంద్రమోహన్, విజయ దంపతులు, కారు రాము పలాసి రమణమ్మ లకె రత్నా బాయ్ కిల్లు అప్పలమ్మ కిల్లు వరలక్ష్మి కిల్లు శివకుమారి కూర నాగమణి ఆలయ కమిటీ గుమస్తాలు గూడపు సూర్య ప్రకాష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గొంది పాకల గ్రామాన్ని సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త




మండలంలోని గొందిపాకల గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం చింతపల్లి శాస్త్రవేత్తలు డాక్టర్. పి.బాల హుస్సేన్ రెడ్డి, ఏ.జోగారావు, ఇన్చార్జి మండల వ్యవసాయ అధికారి మధుసూదన రావు పర్యటించారు. సోమవారం వారు రైతులతో మాట్లాడుతూ నీటి వసతి కలిగి వరి నాటుతున్న రైతులకు ఎరువులు మరియు నీటి యాజమాన్యం పై తగు సూచనలు సలహాలను తెలియజేశారు. అలాగే చాలామంది రైతులు తక్కువ రసాయన ఎరువులను వాడి పంటలను సాగు చేస్తున్నందున రాబోయే ఖరీఫ్ సీజన్లో రసాయన ఎరువులకు బదులు జీవన ఎరువులను ఎక్కువగా రైతు సేవా కేంద్రాల ద్వారా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పంటి వ్యర్థాలను వర్మికం పోస్ట్ గా మారుస్తున్న గ్రామ వ్యవసాయ సహాయ అధికారి శోభన్ కృషిని వారు అభినందించారు. యువ రైతులు సిగ్గే సింహాచలం మరియు అమృత తమ సొంత నిధులతో కాఫీ పండ్ల ప్రాసెసింగ్ యూనిట్ ను నెలకొల్పి ఇతర రైతుల పంటలను కూడా ప్రాసెసింగ్ చేయడం ద్వారా అధిక మార్కెటింగ్ ధర లభించే దానికి కృషి చేస్తున్నందున వారిని శాస్త్రవేత్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో అభ్యుద రైతులు లవకుశలు, గొందిపాకల రైతులు పాల్గొన్నారు.

## కుక్కర్ పేలి పగిలి కాలిపోయిన స్కూల్ వంట కుక్కు

### పర్మమర్శించిన ఆదివాసి.. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మానపడాల్

చింతపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లోతుగడ్డ పంచాయతీ చెరుకుంపాకల గ్రామంలో మధ్యాహ్నం భోజనం పథకం కార్మికురాలు ఇంటి వద్దకు వెళ్లి చింతపల్లి మండలం ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవితో కలిసి సాగిన ధర్మన్న పడాల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మి మధ్యాహ్న భోజన పథకం కార్మికు రాలిగా చెరుకుంపాకల ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తుందని, కాగా శుక్రవారం మధ్యాహ్నం స్కూల్ పిల్లలకు వంట పనులు నిమిత్తం విధులకు హాజరై కుక్కర్లో పప్పు పెట్టి ఉడికింద, లేదని తీసి చూస్తుండగా కుక్కర్ పేలి వేడిగా ఉన్న పప్పు మొత్తం మొఖం, తల,మెడ, చేతులు పడటం జరిగిందన్నారు. తీవ్రంగా కాలిపోయిన పసుపులేటి లక్ష్మి ఇంటివద్దే వైద్యం చేయించు కుంటుందని, ఆర్థిక స్తోమత లేని లక్ష్మీపై ఉన్నత అధికారులు పరామర్శించి మెరుగైన వైద్యం చేయించాలని వారు కోరారు.ఇప్పటివరకు ప్రైవేటు వైద్యం చేయించుకున్న ఖర్చులు సైతం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. తీవ్రంగా కాలిపోయిన మధ్యాహ్న భోజన పథకం కార్మికు రాలు పసుపులేటి లక్ష్మికి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు అలాగే అంగన్వాడి కార్మికులకు ఇన్సూరెన్స్ సదుపాయం ప్రభుత్వం కల్పించాలన్నారు .మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వం చాలీచాలని జీతాలు ఇవ్వటంతో కుటుంబమ్ పొజించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, కుటుంబ సభ్యులు సాగిన వీరన్నపడాల్, పసుపులేటి మోహన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా పాడేరులో మంగళవారం అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి జమాల్ భాషా ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.సి జమాల్ భాషా మాట్లాడుతూ జిల్లా లోని 64 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధి గ్రామాలలో క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంధి ఆద్వర్యంలో అనుమానిత రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిఇస్తున్నామన్నారు. తదుపరి నిర్ధారణ, చికిత్సల కొరకు సమీప ఉన్నతాసుపత్రికి తరలించి చికిత్సలు అందించడం జరుగుచున్నది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను విధిగా చేసుకోవాలని సూచించారు. క్యాన్సర్ అనేది ప్రస్తుత కాలంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మారింది. అయితే, దీన్ని తొందరగా గుర్తించి సమయానికి చికిత్స తీసుకుంటే నివారించవచ్చు. ధూమపానం, మద్యపానం, అనారోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారపు లోపం వంటి కారకాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయ కాబట్టి ఆరోగ్యకరమైన అలవాట్లు అవలంబించి, క్యాన్సర్పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలను వినియోగించుకోవాలని, అనుమానిత లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్స, క్యాన్సర్ పై విజయానికి మార్గం ఆన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. హేమలత దేవి, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డా.విశ్వామిత్ర, యన్ సిడి సిడి ప్రోగ్రాం అధికారి డా.టిఎన్ ప్రతాప్,, వైద్యాధికారులు, పి.హెచ్.సి. మినుములూరు వైద్య సిబ్బంది, కార్యాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

## పశువుల ప్రాణాలు తోడేస్తున్న ప్లాస్టిక్ వ్యర్ధాలు.. నిరుపయోగంగా డంపింగ్ యార్డులు




వి.ఆర్.పురం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండల కేంద్రం రేఖపల్లి పరిసర ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రవేటు వ్యక్తులు పడేస్తున్న ప్లాస్టిక్ వ్యర్ధాలు పశువుల ప్రాణాలు తోడేస్తున్నాయి. రేఖపల్లి నుండి జీడిగుప్ప వెళ్ళే రహదారి మార్గంలోని చెరువు వద్ద పడేసిన ప్లాస్టిక్ వ్యర్ధపు కుప్పను మంగళవారం పశువులు ఆశ్రయించి ప్లాస్టిక్ కవర్లు తింటున్న దృశ్యం అటుగా వెళ్తున్న ప్రభాతవార్త కంట పడింది. గ్రామాల్లోని చెత్తను వేసేందుకు డంపింగ్ యార్డులు ఉన్నప్పటికి, డంపింగ్ యార్డుకు చెత్త తీసుకొని వెళ్ళే నాథులే లేకుండాపోయారు. ఫలితంగా డంపింగ్ యార్డులకు చేర్చాల్సిన ప్లాస్టిక్ వ్యర్ధాలతో కూడిన చెత్తను, ఊరి బయట ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. చాలా మంది మహిళలు తమ తమ ఇళ్ళలో కూరగాయలు కోసిన వ్యర్ధాలు, పాడైన అన్నం, ఇతర తిని బండారాలను ప్లాస్టిక్ కవర్లలో చుట్టి చెత్త కుప్పల్లో వేస్తున్నారు. అలా ఇళ్ళలో నుండి గ్రామ పంచాయతీ సిబ్బంది ద్వారా ఊరి బయటకు చేరుతున్న వ్యర్ధాలు ఇప్పుడు పశువులకు శాపమైపోయాయి. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో పచ్చిక దొరకక, పశువులు గ్రామాల వెంబడి పడేస్తున్న వ్యర్థాల కుప్పలను ఆశ్రయిస్తున్నాయి. అలా వ్యర్థాల కుప్పలపై పడి,ప్లాస్టిక్ కవర్లలోని తిని బండారాల కోసం కవర్లను సైతం తినేస్తున్నాయి. ఇలా మానవ తప్పిదాల కారణంగా ఆకలి మాటున పొరపాటున ప్లాస్టిక్ కవర్లు తింటున్న పశువులు, వాటి పొట్టల్లో ప్లాస్టిక్ కవర్లు పేరుకొనిపోయి,జీర్ణ వ్యవస్థ పనిచేయక,కడుపు నొప్పితో విల విల్లాడుతు మృత్యువాత పడుతున్నాయి. అడ్డగోలుగా పడేస్తున్న ప్లాస్టిక్ వ్యార్ధాల పట్ల ప్రజలకు అవగాహన రాకున్నా, ప్లాస్టిక్ వినియోగం పై అధికారులు చర్యలు చేపట్టకున్నా, రాను రాను పల్లెల్లో పాడి,పశుసంపద చాలా వరకు దెబ్బతినే ప్రమాదం పొంచి ఉందని పరిస్థితులను చూస్తుంటే అర్థమవుతుంది.

## రోడ్డుప్రమాద బాధిత కుటుంబాన్ని బిజెపినేతల పరామర్శ

కొయ్యూరు జనవరి 4 ప్రభాతవార్త



సోమవారం రాత్రి హైవే రోడ్డు పనుల్లో భాగంగా మండలంలోని కాట్రగడ్డ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వాటర్ ట్యాంకర్ బోల్తా పడి మృతి చెందిన ఎం. మాకవరం గ్రామానికి చెందిన గలివేరి నాగరాజు అలియాస్ చిన్న కుటుంబాన్ని మంగళవారం కూట మి నేతలు పరామర్శించారు. బిజెపి నేత, రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు, అలాగే మండల బిజెపి నేతలు అరిమెల రాజు, రీమేల చంద్రరావు, టీడీపీ నేత శ్యామల వరలక్ష్మి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అవకాశం ఉన్నంత మేర ప్రభుత్వం ద్వారా సాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.




## అవగాహన ఉంటేనే క్యాన్సర్ను అడ్డుకోవచ్చు..

చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



జీవనశైలిలో మార్పులు వైద్య పరీక్షలు చికిత్సపై అవగాహన పెంచుకోవడం ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని అడ్డుకోవచ్చని లంబసింగి పీహెచ్సీ వైద్యాధికారి వరప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా లంబసింగి లోతుగడ్డ పిహెచ్సిలో వైద్యులు వరప్రసాద్ లక్ష్మీకాంతలు ర్యాలీ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో రెండవ స్థానంలో క్యాన్సర్ మహమ్మారి ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధి ముదిరిన తర్వాతే నిర్ధారణ అవుతుందన్నారు. కాబట్టి ప్రజలు క్యాన్సర్ పై అవగాహన అప్రమత్తతో పాటు ఇంటింటా స్క్రీనింగ్ పరీక్షలు జరుపుకునేందుకు సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ మహమ్మారి పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు తదితర ఉత్పత్తులకు యువత మరియు పెద్దలు సైతం దూరంగా ఉండాలన్నారు. పొగాకు వల్ల ఎక్కువగా క్యాన్సర్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ,ఎంఎల్ హెచ్పి లు, ఆశ ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రెజ్లింగ్ పోటీలకు డిగ్రీ విద్యార్థి ఎంపిక



చింతపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

38వ జాతీయ స్థాయి సీనియర్ రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు చింతపల్లి డిగ్రీ కళా శాలకు చెందిన విద్యార్థి మహేష్ ఎంపిక య్యాదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.విజయభారతి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్స రం(బిఎస్సి కంప్యూటర్ సైన్స్) చదువుతున్న సిహెచ్ మహేష్ జాతీయ స్థాయి రజ్జుయినింగ్ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. ఈనెల 6 నుంచి 13 వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో హరిద్వార్లో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పోటీలలో మహేష్ పాల్గొంటున్నాడన్నారు. 60 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో మహేష్ పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్పీ అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిందే..!

### మర్రివాడ సర్పంచ్ మాదల సత్యవతి, ఉపాధి కూలీల డిమాండ్

కొయ్యూరు జనవరి4 ప్రభాతవార్త



ఉపాధి పనుల్లో అవకతవకలకు పాల్పడుతూ సొమ్ము తీసుకుంటున్న మర్రివాడ విఆర్పి జుర్రా సత్యనారాయణ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మర్రివాడ సర్పంచ్ మాదల సత్యవతి, పలువురు ఉపాధి కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక విలేకరులకు ఇచ్చిన ఒక ప్రకటనలో ఇలా ఆరోపించారు. విఆర్పి జుర్రా సత్యనారాయణ స్థానికంగా నివాసం ఉండకుండా, తన కుటుంబీకునితో ఉపాధి పనులు జరిపిస్తూ, పనులకు రాని వారికి, గ్రామంలో లేని వారికి మస్తర్లు వేస్తూ, పేమెంట్లు కూలీలు ఎకౌంట్లో పడ్డాక వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఎన్ఆర్ఈజీఎస్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ నేటికీ వీఆర్పీ సత్యనారాయణ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలో, అలాగే దొడ్డవరంలో జరిగిన ఉపాధి పనులపై సమగ్ర విచారణ నిర్వహిస్తే మరికొంత అవినీతి బయటపడుతుందని వారన్నారు. అధికారులు చర్యలు చేపట్టకపోతే తాము ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదల చిన్నారావు, దొడ్డవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి..



రంపచోడవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త


ఏజెన్సీలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయావ్యాధులకు ఉచిత మందులు అందజేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సంబంధిత వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం రంపచోడవరం మండలంలోని పెద గెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బి వెలమలకోట గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ముందుగా పెదగెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అదేవిధంగా రక్త నమూనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు రోగులకు అందజేయాలని ఆయన అన్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది. ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాములో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం బి వెలమలకోట గ్రామ సచివాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సచివాలయంలో ఎంతమంది సిబ్బంది ఉన్నది. ప్రజలకు ఏఏ సేవలు అందించుచున్నది అదేవిధంగా సచివాలయానికి సంబంధించిన దస్త్రాలు ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ప్రతిరోజు సచివాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది విధులకు హాజరై ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన అన్నారు.

## ఆదివాసీ చట్టాలు .. 1/70 చట్టం జోలికొస్తే సహించేది లేదు

### శ్రీకాకుళం థర్మల్ ప్లాంట్ ప్రతిపాదన వెంటనే ఆపాలి..

### ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీను

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఆదివాసీ పోరాటం ఫలితంగా ఏర్పాటు అయిన 1/ 70 చట్టాన్ని అవహేళన చేస్తూ మాట్లాడిన స్పీకర్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, శ్రీకాకుళంలో నిర్మించాలనే థర్మల్ పవర్ ప్లాంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మంగళ వారం ముఖ్య నాయకుల అంతర్గత సమావేశం ఎబి కాలనీ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుంజ శ్రీను మాట్లాడుతూ 1/70 చట్టంపై అవగాహన లేకుండా అవహేళన చేస్తూ ఆదివాసీలు మోసం చేసే వాళ్లంటూ ఏజెన్సీలోని 1/70 చట్టం సవరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది అనీ చట్టంపై పూర్తి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. ఇక్కడ ఆదివాసీలు పేరుతో పెట్టు బడులు పెడితే చట్టాన్ని అడ్డం పెట్టుకొని కొన్నేళ్ల తర్వాత ఆదివాసీలు పెట్టు బడి పెట్టిన గిరిజనేతరులను మోసం చేస్తారు అనీ వ్యాఖ్యా నించడం ఆదివాసీ సమాజాన్ని కించపరచడమే అవుతుందని అన్నారు. ఇలాంటి వ్యాక్యలు చేసిన అసెంబ్లీ స్పీకర్ పై గిరిజన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆరోపించారు. నిజంగా ఆదివాసీలు అలా మోసం చేసే వాళ్ళు అయితే నేడు ఏజెన్సీలో ఒక్క గిరిజనేతరుడు కూడా జీవించే వాళ్ళు కాదన్నారు. పాలకులు అధికారులు నాన్ ట్రైబల్స్కి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అవేద వ్యక్తం చేశారు. ఏజెన్సీలొ ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలగడం లేదన్నారు. ఇప్పటికే పోలవరం పేరుతో ఆ ప్రాంత ఆదివాసీల బ్రతుకులు నాశనం చేశారు, జీవో 3 తొలగించి ఉద్యోగాలను నిరుద్యోగ ఆదివాసీలకు దూరం చేశారు. ఇప్పుడు 1/70 చట్టం మెల్లగా అభివృద్ధి పేరుతో తొలగించాలని కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ ప్రజానీకం ఇప్పటికైనా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు తీగల బాబురావు, డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి చోడి ప్రదీప్ కుమార్, పీట ప్రసాద్, అన్నిక శ్రీను, గోకురి సత్యబాబు, నేసం దేవి, సాయిన బేబీ, పురుషోత్తం, కలింకోట శ్రీనివాస్, గిరిజనులు అందరూ పాల్గొన్నారు.

# మాకవరపాలెం హైస్కూల్ విద్యార్థికి జిల్లా ఫస్ట్



మాకవరపాలెం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు జిల్లాస్థాయిలో నిర్వహించిన(ఇఇ ఏంటి) పరీక్షల్లో విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ మేరకు మాకవరపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థి నాగజగదీశ్వర్ రావు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలబడడంతో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అచ్యుత రామయ్య, మండల విద్యాశాఖ అధికారి-2 మూర్తి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్యుతరామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే క్రమంలో ప్రభుత్వం జిల్లా స్థాయిలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థి జగదీశ్వరరావు ప్రథమ స్థానంలో నిలిచి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మూర్తి మాట్లాడుతూ పదవ తరగతి నాగ ౼జగదీశ్వరరావు ప్రథమ స్థానం సాధించగా, తూటిపాల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల చెందిన ఏడవ తరగతి విభాగంలో వెంకట నాగసాయి అనే విద్యార్థి కూడా ప్రథమ స్థానంలో నిలవడం మండలానికి గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో ఫిబ్రవరి 8వ తేదీన అమరావతిలో జరిగే కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు మెమెంటో, మెరిట్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించే మెరిట్ పరీక్షల్లో మాకవరపాలెం మండలానికి రెండు ప్రథమ బహుమతులు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తపరుస్తున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందన తెలియజేస్తూ ఆశీర్వదించారు.

## రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, కమిషనర్లను కలిసిన బోడపాటి



నక్కపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్‌లను విజయవాడ సివిల్ సప్లైస్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్తు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.

## హాస్టల్‌ను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారిణి రాజేశ్వరి

### మళ్లీ ఫిర్యాదు వస్తే సహించేది లేదని ఆగ్రహం




అనకాపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంను మంగళవారం సాయంత్రం జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి రాజేశ్వరి అకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు హాస్టల్ భవనం పైన తాత్కాలికంగా టెంట్లు వేసి వసతి కల్పించారు. పైకి వెళ్లడానికి మెట్లు లేకపోవడంతో ఐరన్ నిచ్చెన ఏర్పాటు చేశారు. విద్యార్థులు బితుకు బితుకుమంటూ నిచ్చెన ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. దీనిపై ఈనెల 2వ తేదీన వార్త దినపత్రికలో "కాలు జారితే అంతే " శీర్షికన హాస్టల్ విద్యార్థులు పడుతున్న అగచాట్లపై కథనం వెలువడింది. ఈ కథనంపై ఆమె స్పందించి అకస్మిక తనిఖీ జరిపారు. హాస్టల్ భవనం పై భాగంలో టెంట్లు వేసి విద్యార్థులకు వసతి కల్పించడం, పైకి వెళ్లడానికి నిచ్చెన ఏర్పాటు చేయడం వంటి విషయాలు ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్ల లేదని, సొంత నిర్ణయాలు ఎందుకు అమలు చేసారని, ప్రమాదవశాత్తు విద్యార్థులకు ఏమైనా జరిగితే పరిస్థితి ఏంటని నిలదీశారు. మరోసారి ఫిర్యాదు వస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం విద్యార్థుల తో మాట్లాడారు. మౌళిక సదుపాయాల గురించి ఆరా తీసారు. అంతా బాగుందని విద్యార్థులు చెప్పారు. అనంతరం కాంట్రాక్టర్‌తో ఆమె మాట్లాడుతూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు నాణ్యత తో చేపట్టాలని ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న బీసీ బాలుర వసతి గృహంను సందర్శించారు. వారితో ముచ్చటిస్తూ పదవ తరగతి పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓ ఈశ్వరరావు, హెచ్ డబ్ల్యూఓ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడిగా రామారావు ఎంపిక పట్ల హర్షం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



లోదొడ్డి సర్పంచ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావును సీపీఎం రాష్ట్ర కమిటీ సోమ వారం రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడిగా ఎంపిక చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా చికిలింత సర్పంచ్ కొండ్ల సూరిబాబు మాట్లాడుతూ రామారావు సర్పంచ్, పార్టీకి చేసిన సేవలును గుర్తించి పార్టీ ఆయనకి సముచిత స్థానం కల్పించిందని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొండ్ల సూరిబాబు, మండల నాయకులు పి రామరాజు, టి.శ్రీను, కొండపల్లి సర్పంచ్ కె.జగన్నాధం, పి సత్యనారాయణ, ఎం.రమేష్, పి.పాపారావు, బి.బాబురావు, ఎస్ అచ్చారావు పాల్గొన్నారు. గిరిజన సంఘం, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు, పలు పార్టీల నేతలు పార్టీలకు మంగళవారం అతీతంగా లోతా రామారావుకు విప్లవ అభినందనలు తెలిపారు.

## ఉపాధి కనీస వేతన పనిని కల్పించాలి... ఏ.పి.ఓ రెడ్డిబాబు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఉపాధిహామీ రోజువారీ వేతన పనిని కల్పిం చాలని రాజవొమ్మంగి ఏ.పి.ఓ రెడ్డిబాబు ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. మంగళవారం దూసరపాము గ్రామంలో జరుగుతున్న ఎని మిది భూమి అభివృద్ధి పనులను పరిశీలిం చారు. మస్తర్లను తనిఖీలు చేశారు. 182 మంది పనిలో ఉన్నారన్నారు. ప్రతీ 50 మంది వేతనదారులకు ఒక మేట్ ఏర్పాటుకు మండలంలో 110 మంది వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ.పి.ఓ.రెడ్డిబాబు, టెక్నీకల్ అసిస్టెంట్ రామలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ కె.వీరబాబు, వేతనదారులు పాల్గొన్నారు.



# లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు ప్రతిపాదనలు: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు నీడతోటలు పెంపకానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ అన్నారు. రానున్న ఐదేళ్లో లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశించారని స్పష్టం చేసారు. ప్రతీ సంవత్సరం 20 వేల ఎకరాల్లో కాఫీని విస్తరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో నిర్దేంచిన పనులు పూర్తి చేయకుండా కథలు చెప్పొ ద్దని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులు, వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, పౌర సరఫరాలు, సెరీకల్చర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎటపాక,పాడే, కొయ్యూరు, రాజ వొమ్మంగి, గంగవరం, కొయ్యూరు, అడ్డతీగల, వి. ఆర్.పురం మండలల్లో ఫారం పాండ్స్ లక్ష్యాలు అధిగమించాలన్నారు. రబీ సీజన్ ఇ క్రాప్ బుకింగ్ చేయాలని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన విభాగంలో 98 శాతం ఈ క్రాప్ బుకింగ్ చేసారని అన్నారు. క్రాప్ బుకింగ్ చేసిన మేరకు అథెంటికేషన్ పూర్తి చేయాలని చెప్పారు. వరి, రాజ్మా పంటలకు ఇకెవైసీ వేయించాలని సూచించారు. పి. ఎం.కిసాన్ వెరిఫికేషన్ పక్కాగా చేయాలని ఆదేశించారు. రెండు వారాల్లో ఇ కేవైసీ, ఇ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలన్నారు. కూనవరం, చింతూరు మండలాల్లో ఉద్యానవన నర్సీలు పెంపకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను అమలు చేయాలని పేర్కొన్నారు. పాడేరు, రంపచోడవరం డివిజన్లలో వెదురు నర్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. ముంచంగిపుట్టు మండలంలో కేజ్ కల్చర్ రెన్యువేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మరింత మల్బరీ సాగు విస్తరించాలని చెప్పారు. 200 ఎకరాలలో మల్బరీ సాగు లక్ష్యంగా నిర్దేశించగా 130 ఎకరాల్లో పూర్తి చేసారని, మిగిలినవి వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. షెడ్ల నిర్మాణాలకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. 25700 టన్నులు ధాన్యం 100 టన్నులు రాగులు టన్నులు సేకరణ చేసారన్నారు. మిగిలిన లక్ష్యాలను అధిగ మించాలన్నారు. రంపచోడవరం పి.ఓ కె సింహాచలం వర్చు వల్ గాను జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి ఎ.రమేష్ కుమార్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సెరీకల్చర్ అధికారి అప్పారావు, పాల్గొన్నారు.

## 'పాడి' రత్నంపేట వంతెన నిర్మించండి



కొయ్యూరు జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని కొండ గోకిరి పంచాయతీ కొత్త పాడి, పాత పాడి, రత్నం పేటల మధ్య ప్రధాన రహదారిపై శిథిలమై ఉన్న వంతెనను నిర్మించాలంటూ ఈ గ్రామాల గిరిజనులు కోరుతున్నారు. కొత్త పాడి,పాత పాడి గ్రామాలకు వెళ్ళే మార్గం మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా కూలిపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలుగజేసుకొని ఇక్కడ వంతెన నిర్మించాలని, ఈ వంతెన నిర్మాణంతో రత్నంపేట, గోకిరి పంచాయితీలేకాక సుమారు 7 పంచాయితీలలోని 25 గ్రామాల ప్రజల రాకపోకలకు వీలు కలుగుతుందని స్థానికులు కోరుతున్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స

చింతూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్సను పూర్తిచేసి ఒక పేషెంట్ ను డాక్టర్లు కాపాడిన అరుదైన ఘటన ఇది. వివరాల్లోకి వెళితే,కూనవరం మండలం, కొండాయి గూడెం గ్రామానికి చెందిన మాడకం సింగరమ్మ గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుంది., గత సెప్టంబరు-2024 లో భద్రాచలంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ చేయగా (ఓవరియన్ సిస్ట్) 2.700 కేజీల గడ్డ ఉన్నది అని డాక్టర్స్ తెలిపారు. ఆపరేషన్ చెయ్యాలంటే రూ 60-70 వేల రూపాయల ఖర్చు అవుతుంది చెప్పటంతో, అంత ఆర్థిక స్తోమత లేక అల్లాడుతున్న సమయంలో చింతూరు ప్రభుత్వ లో డాక్టర్స్ ఆపరేషన్ చేస్తారని తెలుసుకొని ఇక్కడి ఆసుపత్రిలో చేరింది.డాక్టర్‌లు అరోగ్య పరీక్షలు నిర్వహించి, అరోగ్య శ్రీ ద్వారా ఆపరేషన్ పూర్తి చేశారు. ఆపరేషన్లో విజయవంతంగా 2.700 కేజీల గడ్డ ను తొలగించారు. సింగారమ్మ కుటుంబ సభ్యులు డాక్టర్ కోటిరెడ్డి మరియు డాక్టర్ రమణారావుకు కృతజ్ఞతలు తేలి పారు. ఆపరేషన్ చేయించుకున్న మహిళ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు ఆసుపత్రి ప్రధాన వైద్య అధికారి కోటిరెడ్డి మీడియాకు తెలిపారు.

## ఆరోగ్యకర జీవనశైలితో క్యాన్సర్ నివారణంటూ ర్యాలీ



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఆరోగ్యకర జీవనశైలితో క్యాన్సర్ నివారణ చేయవచ్చం టూ జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారిణి డా. యామిని ప్రియ అన్నారు.మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ర్యాలీని నిర్వహించారు. డా.యామినిప్రియ మాట్లాడుతూ కేన్సర్‌ను తొలిదశలో గుర్తించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాయామం, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లి పాలు పట్టించడం వల్ల నివారణ జరుగుతుందన్నారు. ఈకార్యక్ర మంలో డా.యామిని ప్రియ, యం.పి.హెచ్.ఇ.ఓ కోసూరి లక్ష్మనరావు, యం.టి.ఎస్.పల్లాల సోమ రాజురెడ్డి, హెచ్.వి.లు. చిన్నయ్యమ్మ, రమణ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్దరాజు, రాంబాబు, గోవిందరాజులు, యం.ఎల్.హెచ్.పి.లు మురళి, రమ్య, భవాని, సరస్వతి, ఏ. ఎన్. యం లు శేషారత్నం, మంగ, నూకాలమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదు..



హుకుంపేట, ఫిబ్రవరి4,ప్రభాతవార్త

హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని సిఐ సన్యాసినాయుడు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వాహనాల తనిఖీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పలు వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాలకు పత్రాలు లేకపోయినా వారిపై జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాద సమయంలో తలకు తీవ్ర గాయాల పాలై మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని తెలిపారు. అదే కాకుండా ఈ మధ్యకాలంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ ఎక్కువ ప్రమాదాల గురవుతున్నారని, అందువలన తల్లి తండ్రులు పిల్లలకు వాహనాలకు వద్దని సూచించారు. ఒకవేళ మైనర్లు వాహనాలు నడుపుతూ తమకు దొరికినట్లయితే వాహనాలతో పాటు తల్లిదండ్రులకు కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండటం, పత్రాలు సక్ర మంగా ఉండటం వంటి వాటిపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ రోజు పత్రాలు సక్రమంగా లేనివారు సుమారు 18 మందిపై జరిమానా విధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అవునా వాహన చోదకులు తప్పనిసరిగా వాహనాల పత్రాలు సక్రమంగా ఉంటూ హెల్మెట్ తప్పక ధరించి ప్రమాదాల నివారణకు సహకారాలు అందించాలని ఆయన కోరారు.

# సొసైటీ రుణ వడ్డీలు చెల్లించకపోతే ఆస్తులు జప్తు అంటూ ప్రచారం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త



రాజవొమ్మంగి వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా పంట రుణాలను పొంది కనీసం వడ్డీ కూడా చెల్లించని వారు ఈనెలా ఖరు లోపు కట్టకపోతే ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందంటూ మంగళవారం మండలంలో అన్ని గ్రామాల్లో ప్రవేట్ వాహనంలో మైక్ ను అమర్చి ప్రచారం చేశారు. ఈసందర్భంగా అసిస్టెంట్ సి.ఇ. ఓ అప్పారావు మాట్లాడుతూ మండలంలో 1150 మంది రైతులు రూ. 7 కోట్లు రుణాలకు వడ్డీ చెల్లించాల్సి ఉందన్నారు. రైతులు వడ్డీ చెల్లించి సహాకార సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సి. ఇ. ఓ జాలెం గోపాలకృష్ణ కోరుతున్నారు.

## గిరిజనులు క్యాన్సర్ పై అప్రమత్తంగా ఉండాలి

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



గిరిజనులు క్యాన్సర్ పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ధారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమ బిందు అన్నారు. మంగళవారం ఆశా డే పురస్కరించుకొని ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు,ఆరోగ్య సిబ్బంది క్యాన్సర్ వ్యాధి లక్షణాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రధానంగా నోరు,గొంతు క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాల న్నారు. పొగాకు నమలడం, పొగ తాగడం వల్ల నోరు గొంతు క్యాన్సర్ వ్యాప్తి చెందుతుంది అన్నారు. అలాగే మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు ప్రబలే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. మహిళలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల రొమ్ము,గర్భాశయ క్యాన్సర్లను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే నివారణ సులభం అన్నారు. క్యాన్సర్ స్థాయి దాటితే నివారణ కష్టమని, ప్రజలు నోరు గొంతు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ లపై అవగాహన పెంపొందించుకోవాలని అవగాహన కల్పించారు.గ్రామాల్లో పారా మెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించాలన్నారు. క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యాధికారితో ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స పొందాలన్నారు. క్యాన్సర్ ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ప్రస్తుత సీజన్లో గ్రామాల్లో కలిగే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి సోకిన వెంటనే ఆసుపత్రికి వచ్చి మెరుగైన చికిత్స పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఉద్యోగులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త




శరభవరం పంచాయితీలో గల మూడు గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాన్ని నిర్వహించారు. శరభవరం, కొలనీ, వనకరాయి గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిభిరాల్లో 73 మందికి యం. ఎల్. హెచ్. పి. రామారావు వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి. రామారావు, ఏ. ఎన్. యం లు సూర్య, సత్యవతి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.. బుధవారం ఎర్రంపాడు గ్రామంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని డి.ఇ.ఓ శ్రీనివాస్ వెల్లడించారు

## ముమ్మరంగా కొనసాగుతున్న స్ట్రక్చర్ వాల్యుయేషన్ పనులు...!



కూనవరం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కూనవరం సచివాలయం పరిధిలోని టేకులబోరు గ్రామంలో పోలవరం నిర్వాసితుల ఇండ్లకు సంబంధించిన స్ట్రక్చర్ వేల్యూషన్ (ఇంటి విలువ అంచనాలు రూపొందించే ) పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆ గ్రామంలో 9 టీంలు పని చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ) కూనవరం యూనిట్1 నసరయ్య మంగళవారం రోజున పర్యటించారు. తేళ్ల వాయిలోని పోలవరం ప్రాజెక్టుతో ముంపుకు గురికానున్న వ్యవసాయ భూములను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. నిర్వాసితుల ఇంటి విలువకు సంబంధించిన అంచనా పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. స్ట్రక్చర్ వేల్యూషన్ పనులు పూర్తి అయిన అనంతరం నిర్వాసితులకు నోటీసులు అందజేయడం జరుగుతుందని, ఆ తదుపరి గ్రామ సభను నిర్వహించే అవకాశాలున్నట్లు తెలిపారు. అనంతరం సచివాలయ పరిధిలోని నిర్వాసితులకు గ్రామసభను నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఎస్డీసీ వెంట స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

## పాడేరు ఘాట్ కోమాలమ్మ పనుకు వద్ద జీడిపిక్కల వ్యాన్ బోల్తా

### ఘాట్‌లో ముడు గంటలకు పైగా ట్రాఫిక్ జామ్



పాడేరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త

పాడేరు ఘాట్ కోమాలమ్మ పనుకు సమీపంలో రాత్రి 7 గంటల సమయంలో మైదానం ప్రాతం నుంచి జీడి పిక్కల లోడుతో వస్తున్న వ్యాన్ రోడ్డుకు అడ్డంగా బోల్తాపడింది.మూడు గంటలకు పైగా ఘాట్‌లో ట్రాఫిక్ జామ్..రెండు జిసిబిలతో వ్యాన్ తీసి ట్రాఫిక్ క్లియర్ చేసారు. దీంతో తొమ్మిది గంటలకు ఘాట్ లో వాహన రాకపోకలు యదావిధిగా కొనసాగాయి.


వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS — వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RUKAIYA TAHERIBHAI CHHAPIWALA W/O CHHAPIWALA TAHERI KEZARBHAI, previously called PACHMERIWALA RUKAIYA ALIASGAR R/O F.NO.301 ANJANA BEACH RESORT APTS, YENDADA, VIZAG now changed my name from PACHMERIWALA RUKAIYA ALIASGAR to RUKAIYA TAHERIBHAI CHHAPIWALA Henceforth I will be called as RUKAIYA TAHERIBHAI CHHAPIWALA for all purposes.
(Ro.No.41342)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

05 - 02 Pg6exHMNWJQE.qxdo/p:05 - 02 Pg6exHMNWJQE.qxd 1/1/02 7:41 AM Page 1



# అనూహ్యరాజకీయ పరిణామాల నడుమ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి పట్టు

## -26ఓట్లతో డిప్యూటీ మేయర్‌గా టిడిపి కార్పొరేటర్ మునికృష్ణ


డిప్యూటీ మేయర్ మునికృష్ణ

**తిరుపతి,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** వారంరోజులుగా వైసిపి కార్పొరేటర్లలో నెలకొన్న ఆధిపత్యపోరు...సందిగ్ధత...సమన్వయంతో నడిపించలేని అనైక్యత చివరకు 35వ డివిజన్ ఒకేఒక టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ రెండవ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. అంచనాలు తారుమారుచేస్తూ వైసిపి కార్పొరేటర్లు ఆరునెలలముందునుండే కూటమిపార్టీల చెంతన చేరడంతో మంగళవారం ఉదయం జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికకు ముందే నాటకీయ పరిణామాలతో ఏకంగా 25మంది వైసిపి కార్పొరేటర్లు కూటమిపార్టీకి మద్దతు తెలపడంతో టిడిపి పాగా వేసినట్లయింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో 50మంది కార్పొరేటర్లుఉండగా ఒక డివిజన్‌లో 2021లో ఎన్నికలు వాయిదాపడ్డాయి. ఏడాదిన్నరక్రిందట 24వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ హనుమంతునాయక్ మరణంతో ఖాళీఅయ్యింది. గత ఏడాది మార్చిలో ఎన్నికల నేపధ్యంలో 4వడివిజన్ కార్పొరేటర్(పూర్వ డిప్యూటీ మేయర్)భూమన అభినయ్‌రెడ్డి రాజీనామా చేశారు. 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ ఒక్కొడే గతంలోనూ టిడిపి నుండి ఎన్నికైన వాడే. గత నాలుగేళ్ళలో ఆయన కౌన్సిల్‌లో ఎదుర్కొన్న పరాభవాలు, అనుభవాలు, చేదు సంఘటనలు ఇప్పుడు ఆయనకు కలిసొచ్చిన అవకాశంగా డిప్యూటీ మేయర్ పదవిని అందుకునేలా చేసిందనేది కూటమికి మద్దతుగా నిలిచిన 25మంది వైసిపి కార్పొరేటర్లు వాదన వినిపించడం విశేషం. 47మంది కార్పొరేటర్లు బలమున్న తిరుపతి నగరపాలక కౌన్సిల్‌లో వైసిపి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి(వైసిపి), తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు(జనసేన), ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం(వైసిపి) ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. మంగళవారం ఉదయం తర్జనభర్జనలు అనంతరం మొదలైన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో 26మంది కార్పొరేటర్లు టిడిపి మునికృష్ణకు ఓటువేశారు. వైసిపి అభ్యర్థి లడ్డు భాస్కర్‌రెడ్డికి 21మంది మద్దతుగా నిలిచారు. దీంతో వైసిపికి పూర్తిస్థాయి బలమున్నప్పటికీ కొందరు కార్పొరేటర్లు తీరుతో టిడిపి కార్పొరేటర్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్ ప్రకటించారు. తిరుపతి నగరపాలక కౌన్సిల్‌లో గత ఎనిమిదినెలలుగా వైసిపికి చెందిన కార్పొరేటర్లు 20మందివరకు కూటమివైపే మొగ్గు చూపుతున్నారు. గతంలోనే ఏకంగా వీరంతా కలసి టిడిపి పార్టీ కండువాలు వేసుకునేందుకు అమరావతివెళ్ళారు. అక్కడ టిడిపి అధినేత, సిఎం చంద్రబాబునాయుడు నుండి సంకేతాలు రాకపోవడంతో స్వతంత్రులుగానే కొన సాగుతున్నారు. వీరంతా ఇప్పుడు డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ ఓటును కూటమి బలపరిచిన ఆర్‌సి మునికృష్ణకే వేసి మద్దతు తెలిపారు. కాగా 2021 ఏప్రిల్‌లో జరిగిన తొలి కౌన్సిల్ ఎన్నికల్లో 50 మంది కార్పొరేటర్లకుగాను అప్పటి అధికారంలో ఉన్న వైసిపి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి 22 డివిజన్లలో వైసిపి కార్పొరేటర్లను ఏకగ్రీవం చేసుకున్నారు. మిగిలిన 28 డివిజన్లకు ఎన్నికలు 26మంది వైసిపివారే. తాజాగా ఉన్న 48మంది కార్పొరేటర్లలో ఒక టిడిపి కార్పొరేటంకు అనూహ్యంగా అవకాశం దక్కింది. ఇప్పటికీ మేయర్‌గా కొనసాగుతున్న డాక్టర్ శిరీష, ఉప మేయర్‌గా ఉన్న ముద్రనారాయణ రానున్న రోజుల్లో పదవులు వదలుకుంటారా?లేక కూటమిచెంత చేరుతారా అనేది కాలం నిర్ణయించనుంది.

తిరుపతిలో బలమైన బిసి వర్గానికి చెందిన రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయిసుబ్రమణ్యంను డిప్యూటీ మేయర్ ఎన్నికకు కొన్ని గంటల ముందు కూటమి పార్టీలు కిడ్నాప్‌చేశారని, ఫోన్‌లో కూడా అందుబాటులో లేరని వైసిపి వర్గీయులు ఆరోపించారు.

## అమరావతి మీదుగా ఎర్రుపాలెం నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ పనులు

**విజయవాడ.ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మీదుగా ఎర్రుపాలెం నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 56 కి.మీ. మేర నిర్మించే ఈ ప్రాజెక్టుకు రూ.2,545 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేసినట్లు వెల్లడించారు. విజయవాడలో డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ వేర్వేరుగా విలేకరులకు వెల్లడించారు ఏపీలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణలో జాప్యమయ్యేదని, సీఎం చంద్రబాబు వివిధ శాఖలతో ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ వల్ల సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. భూసేకరణ త్వరగా పూర్తయితే పనుల్లో వేగం పెరుగుతుందని చెప్పారు. గతేడాది బడ్జెట్‌లో ఏపీకి రూ.9,151 కోట్లు కేటాయించారు. ఈసారి రూ.9,417 కోట్లకు పెంచారు. రైలు ప్రమాదాలు నివారించే కవచ్ వ్యవస్థను కర్నూలు గుంతకల్లు మార్గంలోని 122 కి.మీ. మేర అందుబాటులోకి తెచ్చాం. బల్హార్ష విజయవాడ మార్గంలో ఏపీ పరిధిలో 36 కి.మీ, విజయవాడ గూడూరు మధ్య 293 కి.మీ, నల్వార్ గుంతకల్లు ఎర్రగుంట్ల రేణిగుంట మార్గంలో 401 కి.మీ, విజయవాడ దువ్వాడ మధ్య 330 కి.మీ. పరిధిలో కవచ్ ఏర్పాటు పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

## ఎపిలో కుల గణన సర్వే చేపట్టాలి

### : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ. ఫిబ్రవరి4. ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుక బడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్ లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శన మన్నారు.

## మార్చి ఆఖరు వరకూ ఖరీఫ్ ధాన్యం సేకరణ

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ గడువును ప్రభుత్వం పొడిగించింది. మార్చి నెలాఖరు వరకు సేకరించనున్నట్లు పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ మనజీర్ జిలాని తెలిపారు. మార్చి తర్వాత వచ్చినా, అవసరమైతే రబీలో సేకరించే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. నిజమైన రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని కొంటామని, రైతుల పేరుతో ఇతరులు విక్రయించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కృష్ణా జిల్లాల్లో పలుచోట్ల పంట కోసి, వరి కుప్పలువేశారు. అదే పొలంలో రెండో పంటగా అపరాలు వేసినందున , ఆపంట చేతికొచ్చే వరకు వరి కుప్పలు నూర్చే వీల్లేదు. శ్రీకాకుళం జిల్లాలోనూ ధాన్యం నిల్వలున్నాయి. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం ఆలస్యంగా వస్తుంది. ఆయా జిల్లాల రైతుల వినతుల మేరకు ధాన్యం సేకరణ గడువును ప్రభుత్వం పొడిగించింది. వైకాపా హయాంలో 2023 ఖరీఫ్‌లో 29 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 2024 ఖరీఫ్‌నకు సంబంధించి ఇప్పటికే 31.52 లక్షల టన్నులు సేకరించింది. మరో 4 లక్షల టన్నుల వరకు రైతుల వద్ద ఉన్నట్లు అంచనా. అప్పట్లో ధాన్యం అమ్మిన రైతులకు నెలల తరబడి డబ్బులు రాకపోగా, ఈ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తోంది. ఇప్పటికే రూ.7222 కోట్లు చెల్లించింది.

## ఇంద్రకీలాద్రిలో సూర్యోపాసన సేవ

### వైభవంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని మంగళవారం మాఘమాసం శుద్ధ షష్టి సందర్భంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించిన కళ్యాణ వేదికలపై వేంచేపు చేసి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో మాఘ మాసం షష్టి, రథసప్తమి తిథుల సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవను మంగళవారం నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యనమస్కారాలు ఆచరిస్తూ అరుణ పారాయణ గావించిన అర్చకులు శ్రీ స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. లోకసంక్షేమార్ధం నిర్వహించిన ఈ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ కె రామచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ద ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్ధశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.

## ఎగువ కాఫర్ డ్యాం పొడవునా బట్రెస్ డ్యాం

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరంలో విదేశీ నిపుణులు డి సిస్కో, డేవిడ్ పాల్ ఆధ్వర్యంలోసోమవారమూ కీలక చర్చలు జరిగాయి. ఇందులో పోలవరం అథారిటీ సభ్య కార్యదర్శి రఘురామ్ , కేంద్ర జలసంఘం నుంచి సరబ్‌జీత్‌సింగ్ బక్షి, రాకేష్, అశ్వనీకుమార్ వర్మ,రమేష్ కుమార్‌తో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, వివిధ కేంద్ర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ కోసం ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫాం వరదల సమయంలో సీపేజీ నీటితో మునిగిపోకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలి ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఈ సమావేశంలో చర్చించారు. పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం సీపేజీని నియంత్రించేందుకు ఆ డ్యాం పొడవునా బట్రెస్ డ్యాం నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న ఎగువ కాఫర్ డ్యాం 2458 మీటర్ల పొడవునా దిగువ వైపు దీన్ని నిర్మిస్తారు. డ్యాం గర్భం వద్ద నిర్మించడం వల్ల దిగువ వైపు నుంచి వస్తున్న సీపేజీని అరికట్టడానికి ఇది ఉపకరిస్తుందని పోలవరం విదేశీ నిపుణులు ఇప్పటికే తేల్చారు. అందుకు సంబంధించి సోమవారం నాటి సమావేశంలో చర్చించారు. ఇందులో చెప్పిన మార్పులు, చేర్పులు చేసి పంపితే తాము అనుమతులు ఇస్తామని కేంద్ర జలసంఘం పెద్దలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తొలిదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కోగలం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** నివారణ, ముందస్తు పరీక్షలు, తొలిదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కోగలమని ఏపీ ఆరోగ్యశాఖా మంత్రిసత్యకుమార్ యాదవ్ అన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ఎక్స్ వేదికగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశారు. నోటి , రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత ముందస్తు పరీక్షలు నిర్వహిస్తోంది. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలి మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు


సూర్య భగవానునికి ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించారు.

**శివయ్యసన్నిధిలో సూర్యభగవానునికి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

**సూర్యపుష్కరిణి జలాలతో . . .** ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్యపుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు.

**ఊరేగింపులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ జరిగింది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై అమ్మవారిని చప్పరంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు ఉభయదారులు సమీప గ్రామానికి చెందిన మునగాల భక్త వత్సల నాయుడు కుటుంబసభ్యులు వెంటరాగా కన్నుల పండువగా గ్రామోత్సవం జరిపారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసి తేరువీధిలోని వాహనాల మండపం వద్ద ఉత్సవ వాహనాల్లో ప్రతిష్టించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవంను ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్,సిఎస్ఓ నాగభూషణం యాదవ్,ద ఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

# ఎన్డీఏ కూటమి నాయకుల అనైతిక విధానాలపై ఇసికి ఫిర్యాదు

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** అడ్డదారిలో విజయం సాధించడమే లక్ష్యంగా మున్సిపల్ ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నాయకులు రౌడీయిజం చేస్తూ అనైతిక విధానాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేశామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంచార్జ్ మల్లాది విష్ణు వెల్లడించారు. తిరుపతిలో ఓటింగ్‌కు వెళ్తున్న తమ పార్టీ కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సు పై దాడి చేసి ధ్వంసం చేయడంతో పాటు, నలుగురు కార్పొరేటర్లను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. చివరకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కూడా టీడీపీ గూండాలు కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన ఘటన చూస్తే.. మనం ఏపీలో ఉన్నామో.. బీహార్‌లో ఉన్నామో అర్థం కాని పరిస్థితి అని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన అన్ని చోట్లా ఇదే పరిస్థితి నెలకొందని ఎస్ఈసీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడిన మల్లాది విష్ణు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఎన్నికలకు ముందు నుంచే ఎస్ఈసీకి చెప్పామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పోలీసుల దృష్టికి తీసుకెళ్తూ అప్రమత్తం చేస్తూనే ఉన్నామని మల్లాది విష్ణు తెలిపారు. తిరుపతి కార్పొరేటర్లకు భద్రత కల్పించమని ప్రాధేయ పడినా పోలీసులు పట్టించుకోలేదని, తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరించారని చెప్పారు. పవిత్రతకు మారుపేరైన తిరుపతి విశిష్టతను కూటమి నాయకులు దౌర్జన్యకాండతో కాల రాస్తున్నారని, కార్పొరేటర్లను, ఎమ్మెల్సీలను తమవైపు తిప్పుకునేందుకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు బరిలోకి దిగి ప్రలోభాలకు గురి చేశారని, లొంగని వారిని బెదిరించారని వెల్లడించారు.

అందుకే వరసగా మూడు రోజుల నుంచి ఎస్ఈసీకి ఫిర్యాదు చేస్తున్నామని వివరించారు. తిరుపతిలో తమ పార్టీకి కేవలం ఒకే కార్పొరేటర్ ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఆదేశాలతో, డిప్యూటీ మేయర్ పదవి కోసం టీడీపీ చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలే ఈసడించుకుంటున్నారని మల్లాది విష్ణు వివరించారు.

## పింఛన్ల పంపిణీ ఉదయం 7గంటలకు ప్రారంభించాలని సిఎం ఆదేశం

## హర్షం వ్యక్తం చేసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ప్రతినెలా 1వ తేదీన పంపిణీ చేసే పెన్షన్లు ఉదయం 5 కు కాకుండా 7 గంటలకు ప్రారంభించేలా ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే సాయంత్రం 5 గంటలలోపు ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్లను 100 శాతం పూర్తి చేయగలరని, దీన్ని దృష్టిలో వుంచుకుని ముఖ్యంమంత్రి ఉన్నతాధికారులు మరోమారు ఆలోచించి నిర్ణయించాలని కోరారు.

## తిరుపతి ఐఐటిలో నేషనల్ ఇంటిగ్రేషన్ టూర్


తిరుపతి ఐఐటిలో ఈశాన్య ప్రాంత విద్యార్థులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో మంగళవారం ఈశాన్య ప్రాంతాలకు చెందిన 25 మంది విద్యార్థులు హాజరై పాల్గొన్నారు. వారికి ఐఐటిటి డైరెక్టర్ ప్రొఫేసర్ కె.ఎన్ సత్య నారాయణ ఐఐటి విద్య గురించి లాబాలు, భవిష్యత్తు గురించి విద్యార్థులకు వివరించారు. 25 మంది విద్యార్థులు స్టూడెంట్స్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ ఇంటర్-స్టేట్ లీవింగ్ ప్రోగ్రాం కింద వారి నేషనల్ ఇంటిగ్రేషన్ టూర్‌లో భాగంగా తిరుపతి ఐఐటి క్యాంపస్ సందర్శనకు వచ్చారు. ఈ టూర్ లక్ష్యం ఏమిటంటే టూర్ ఉద్దేశ్యం విద్యార్థులు దేశ వ్యాప్తంగా వివిధ సాంస్కృతిక సంప్రదాయ పద్దతులను అవగాహన చేసుకోవటానికి అధ్యయనం చేయటానికి పరిచయం చేసుకోవటానికి సమీకరించటానికి అవకాశాన్ని అందించటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫేసర్ కె.యన్, సత్యనారాయణ డీన్ ఆఫ్ కాంపిటెన్సి డెవలప్‌మెంట్ అండ్ అవుట్‌రిచ్ యాక్టివిటీస్ ప్రొఫేసర్ అరుణ్ తంగిరాల జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు అత్యాధునిక ల్యాబ్‌లు మౌళిక సదుపాయాలు, వివిధ సాంకేతికతలు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్శన వారికి ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్ విద్యా,పరిశోధనా వాతావరణంలో విలువైన సమాచారాన్ని అందించారు. విద్యార్థుల్లో ఐక్యత,అవగాహను పెంపొందించానికి కీలక పాత్ర పోషిస్తూ దేశం సంబందాలను బలోపేతం చేసుకుంటుందన్నారు.

# ఉగాది నుంచి పి4 విధానం అమలు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## - ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్


పీ-4 విధనంపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ., ఫిబ్రవరి 4,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని ....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్‌ప్రైవేట్‌పీపుల్స్ పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కల్తీపాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో కల్తీపాల విక్రయం జోరుగా సాగుతోందని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజిలెన్స్ డిఎస్పీ నాగభూషణం హెచ్చరించారు. కల్తీ పాలను నేరుగా డైరీలకు పంపుతున్నారని, ఇది అనంతపురం జిల్లానే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కల్తీ పాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, దీనిపై నిగాబెట్టి రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున కల్తీపాల తయారీ విక్రయం కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రామిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కల్తీ పాలకు సంబంధించి తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనేక రకాలైనటువంటి కెమికల్ ఉపయోగించి పాలను తయారు చేస్తున్న విషయాన్ని గుర్తించామన్నారు. పాలలో చిక్కదనం కోసం పామాయిల్, ఉప్పున మాల్టోడెక్సిన్ అనే రసాయన పదార్థాలను కలుపుతున్నారని, తాము ఆ ఇంటిపై దాడి చేసినప్పుడు ఆ రసాయన పదార్థాల నిల్వలు ఉన్నాయని ఆయన చెప్పారు. రామిరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా చాలా కాలంగా ఈ పాలను తయారుచేసి విక్రయిస్తున్న విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ మిగతా వాళ్ళు కూడా కొందరు చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయని, ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. శాంపిల్స్ హైదరాబాద్‌లోని పరీక్ష కేంద్రాలకు పంపామని, ఫుడ్ సేఫ్టీ వాళ్లు కూడా పంపారని నివేదికలు వచ్చాక తగు చర్యలు తీసుకుంటా మన్నారు. కల్తీ పాలను పాల డైరీలు పంపుతున్నారని, నేరుగా వినియోగదారులు పంపలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. కల్తీ పాల వల్ల ప్రజలకు క్యాన్సర్ రావడమే కాకుండా అనేక రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బండమీదపల్లి గ్రామంలో నలుగురు వ్యక్తులు ఈ విధమైనటువంటి తయారీ చేసి నేరుగా పాల డైరీలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కల్తీపాల తయారీ భారీగా సాగుతోందని ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఇటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో జిల్లాలో అనేక చోట్ల ఈ రకమైన పాల తయారీ చేసి విక్రయాలు చేస్తున్న విషయాన్ని పసిగట్టగా ఆఖరికి బండమీద పల్లిలో తయారీదారుల వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు.

శ్రీకాకుళం వార్త



# కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీగోదావరి పోలమ్మ తల్లి



## తల్లి సన్నిధిలో మహాఅన్న సమారాధన

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

రథసప్తమి పర్వదినం శ్రీ గోదావరి పోలమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రం సంతబొమ్మాళి పోలమ్మతల్లి ఆలయం సన్నిధిలో మంగళవారం మహాఅన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఏటా రథసప్తమి రోజున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 31 ఏళ్ల నుంచి కొనసాగుతుంది. పోలమ్మతల్లి ఆలయ కమిటీ బృందం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీకి చెందిన ప్రజలు సంఘటితంగా తమ వంతు సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. అలాగే దండుగోపాలపురం, తాళ్లవలస, చిన్న తుంగాం, సవరపేట, వడ్డివాడ, కోటబొమ్మాళి గ్రామాల నుంచి దాదాపు ఆరు వేల మంది పైబడి భక్తులు ఈ అన్నసమారాధనలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. అలాగే స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఉపాధి సిబ్బంది అమ్మవారి ప్రసాదం ఆరగించారు. భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకుని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆరు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశారు. గ్రామపెద్దలు, యువతీ యువకులు గ్రామస్తులు అమ్మవారికి సేవలు అందించి తరించారు. ఈ సందర్భంగా సాయంత్రం అమ్మవారి సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించారు.

# రాష్ట్రంలో అధికారం మళ్లీ వైఎస్సార్ పార్టీదే

## పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో నర్తు

**కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఆంధ్ర రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వైఎస్సార్ పార్టీ వస్తుందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మంగళవారం కంచిలి మండలం సామంత రామచంద్రాపురం పంచాయతీ పరిధిలో తన సొంత భవనంలో వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్సీ కార్యాలయంను చైర్మన్ పిలక రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అబద్ధాలతో కాలం గడుపుతుందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పార్టీ రాష్ట్ర నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మీద తప్పుడు కూతలు కూస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో మంది పార్టీలు కతీతంగా పెన్షన్లు అందజేశారని కానీ అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం పెన్షన్లు ఇవ్వలేక తప్పుడు సమాచారంతో అర్హులైన వారికి పెన్షన్ తొలగించి, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, కంచిలి, సోంపేట ఎంపీపీలు పైల దేవదాస్‌రెడ్డి, నిమ్మన దాసు, జెడ్పీటీసీలు ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, కవిటి జెడ్పీటీసీ కడియాల ప్రకాష్, సోంపేట జెడ్పీటీసీ తడక యశోద జోగారావు, నాలుగు మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

**కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



కంచిలి మండలం జలంత్రకోట పంచాయతీ మధుపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కడగల ధర్మారావు (77) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పురుషోత్తపురం పంచాయతీ బురదపాడు గ్రామానికి చెందిన పైల కూర్మారావు (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలను కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, జెసిఎస్ కన్వీనర్ కొనవల సురేష్, జలంత్రకోట ఎంపీటీసీ ప్రతినిధి పీసీ పండా, మాజీ సర్పంచ్ రమేష్ గౌడో, పురుషోత్తపురం సర్పంచ్ పైల తులసీ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పైల త్రినాధ్‌రెడ్డి, బడ్డి బాలరాజు, బుడ్డెపు లోకేష్ తదితర గ్రామపెద్దలు, యువకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జాతీయస్థాయి మెరిట్ పరీక్షలో జిల్లాస్థాయి మొదటి ర్యాంకు సాధించిన అభిజిత్



**కవిటి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

క్రమశిక్షణ, అంకితభావం, పోటీతత్వం విద్యార్థుల ను ఉన్నత స్థానాల వైపు నిలబెడుతుందని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి అన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఎడ్యుకేషనల్ ఎపిఫని మెరిట్ టెస్ట్ 2025లో 10వ తరగతి విభాగం నుంచి జిల్లాస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్యాలపేట విద్యార్థి జల్లు అభిజిత్ మొదటి ర్యాంకు సాధించాడు. ఈ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించబడింది. జాతీయ స్థాయిలో ప్రతి జిల్లా నుంచి ముగ్గురిని ఎంపిక చేసి 8వేల రూపాయల నగదు బహుమతి ఇస్తారు. జాతీయ స్థాయి ప్రతిభా పోటీలో పాల్గొని జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన జల్లు అభిజిత్‌ను ముత్యాలపేట ప్రధానోపాధ్యాయులు శాంతి తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.చిరంజీవమ్మ, గ్రామపెద్దలు పాతిన చంద్రశేఖరం, పాతిన పద్మనాభం, ఉపాధ్యాయులు కింజరాపు రామకృష్ణ, ఎన్.కృష్ణ, మొర్రి గోపి, అప్పలరాజు, సింహాచలం అభినందించడమే కాకుండా చిరు సత్కారం చేశారు.

# శ్రీజగన్నాథస్వామికి వెండి చేతులు బహుకరణ



**ప్రభాతవార్త-కవిటి:**

మండల కేంద్రంలో శ్రీజగన్నాథస్వామి దేవాలయం కొలువైన శ్రీజగన్నాథస్వామి విగ్రహానికి శ్రీశివ చింతామణి పాన్‌షాప్ వర్తక సంఘం సభ్యులు సుమారు లక్ష 30 వేలు విలువ చేసే వెండి చేతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జన్ని లోకనాథం, భావన రవి, జుత్తు కృష్ణారావు, పొల్లాయి అప్పారావు, లక్ష్మణ బెహరా, మొగిలిపురి శ్యామ్, ఆర్.ఆనందరావు, పలువురు సభ్యులు పాల్గొన్నారు



రాష్ట్రష ప్రభుత్వ పండగగా రథసప్తమి వేడుకలలో సోమవారం పట్టువస్త్రసాలు సమర్పించిన దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్‌చంద్ పూజలు ప్రారంభించి ప్రభుత్వ లాంచనాలతో పట్టు వస్త్రసాలు సమర్పించారు. (ప్రభాతవార్త-శ్రీకాకుళం)



రాష్ట్రష ప్రభుత్వ పండుగగా రథసప్తమి వేడుకలలో సోమవారం సూర్యనారాయణస్వామిని దర్శించుకున్న కుటుంబ సభ్యులతో దర్శించుకున్న కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహాన్‌నాయుడు. (ప్రభాతవార్త-శ్రీకాకుళం)

# రథసప్తమి సందర్భంగా సముద్రస్నానాలు




**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలంలో సముద్రతీర ప్రాంతాల్లో రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు చేస్తూ సముద్రస్నానాలు ఆచరించారు. సముద్రతీరానికి అధిక సంఖ్యలో మహిళలు చేరుకుని సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్యనమస్కారాలు చేశారు. రథసప్తమి సూర్య జయంతి సందర్భంగా భక్తులు సముద్ర స్నానాలకు మంగళవారం భావనపాడు తీరంలో పోటెత్తారు. వేకువజాము నుంచే భక్తులు సముద్ర స్నానాలకు వెళ్లి స్నానాలు ఆచరించారు. సముద్రతీరాన సూర్యభగవంతుడికి ఇష్టప్రదమైన పాయసం, పొంగళ్లు వంట చేసి నివేదన చేసి మొక్కులు సమర్పించుకున్నారు. సముద్రతీరంలో ఇసుకతో లింగాలు చేసి సూర్యభగవానుడుకు, గంగమ్మతల్లికి విశేష పూజలు నిర్వహించారు. భావనపాడు సముద్రతీరంలో ఉన్న నవగ్రహ ఆలయాల్లో సూర్యభగవానుడికి ప్రత్యక్షంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీపురం కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, సంతబొమ్మాళి పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, సీతానగరం శ్రీసీతారామాలయంలో, కోటపాడు జగన్నాథస్వామి ఆలయంలో బోరుభద్ర మర్రిచెట్టు తొర్రలో వినాయకస్వామి ఆలయంలో, చొక్కరవానిపేటలో రుక్మిణి సత్యభామ రాధా వేణుగోపాలస్వామి దేవాల యంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద వే పారాయణలు, సూర్యనారాయణ లలిత విష్ణు సహస్రనామ పారాయణలు భక్తులు సమూహంగా నిర్వహించారు. మండలంలో దేవాలయాలు, సముద్రతీరం భక్తులతో కిటకిటలాడాయి. అలాగే మండలంలో సున్నావల్లి, మూలపేట, లింగూడు, మేఘవరం, జగన్నాథపురం, మరువాడ తదితర తీరాలలో స్త్రీలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో సముద్రస్నానాలు చేసి కేరింతలు కొట్టారు. భావనపాడు సముద్రతీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు చేశారు.

# కూటమి పార్టీల వ్యూహాలను తిప్పికొట్టాం

## ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విక్రాంత్

**పాలకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



పాలకొండ నగర పంచాయతీలో సోమ, మంగళవారాల్లో నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల పక్రియలో కూటమి పార్టీల యొక్క వ్యూహాలను తిప్పికొట్టామని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పాలకొండ మాజీ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతిలు అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. పాలకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో అక్రమంగా గెలవాలనే కూటమి పార్టీలు చేసిన ఆలోచనలను, వ్యూహాలను పాలకొండ నగర పంచాయతీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ల సహకారంతో పూర్తిగా సమాధి చేశామని, చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియలో కూటమి నాయకులు ప్రవర్తన తీరు సరికాదని అన్నారు. పాలకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక ప్రక్రియలో కూటమి పార్టీల ఎత్తులను చిత్తులు చేసి పోరాడి గెలిచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ ఐకమత్యంను చాటిచెప్పిన పాలకొండ నగర పంచాయతీలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లును ఎమ్మెల్సీ విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతిలు అభినందించారు.

# ఉపాధ్యాయులమంతా ఏకమై మరోసారి రఘువర్మను గెలిపిద్దాం

## ఏపీటీఎఫ్ జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ కరుణాకర్



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఉపాధ్యాయులమంతా ఏకమైన మరోసారి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా పాకలపాటి రఘువర్మను గెలిపించుకుం దామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ లఖినాన కరుణాకర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల తన పదవీకాలంలో ఉపాధ్యాయ సంక్షేమం కోసం మండలిలో తన గొంతు వినిపించి ఉపాధ్యాయ పక్ష పాతిగా అందరి ప్రశంసలు అందుకున్నారని, ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా గత ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయంను నిరసన తెలిపారని, ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమాలలో భాగస్వామ్యం అయి సమస్యల పరిష్కారం కోసం రఘువర్మ కృషి చేశారని ఆయన అన్నారు. నీతి, నిజాయితీలకు మరోపేరుగా నిలిచి పోరాట యోధుడుగా పేరుపొందిన పాకలపాటి రఘువర్మని ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమం కోసం మరోసారి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి సభ్యునిగా గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.

# పెట్రేగిపోతున్న పెట్రోలు దొంగలు

**వీరఘట్టం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

దొంగలు బాబోయ్ దొంగలు... దొంగలు బంగారు నగలో లేదా నగదునో దొంగలించడం మనం చూస్తునే ఉంటాం. కానీ మండల కేంద్రం వీరఘట్టంలో మాత్రం రోజురోజుకు పెట్రోలు దొంగలు పెట్రేగిపోతూ వాహన యజమానులకు తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వీరఘట్టంలో చాలా వరకు తమ ఇండ్లలో పార్కింగ్ చేసుకునేందుకు వీలు లేని పరిస్థితులు ఉన్నాయి. ఈ కారణంగా వారు తాము నివశించే ఇళ్ల ముందే వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేసుకుంటున్నారు. అయితే దీన్ని అలుసుగా చూసి పెట్రోల్ దొంగలు ఏ టైంలో వస్తున్నారో ఏమో గానీ తెల్లవారి వాహనాలను తీసేటప్పుడు పెట్రోల్ లేక వాహనాలు స్టార్ట్ అవ్వక మొరాయించడంతో వారంతా గగ్గోలు పెట్టవల్సిన పరిస్థితి దాపురించింది. దీనికి తోడు వారి వారి కార్యాలయాలకు సకాలంలో వెళ్లేందుకు తీవ్ర జాప్యం జరుగుతుంది. దీని కారణంగా పెట్రోల్ బంకులకు పెట్రలోల్ కోసం పరుగులు తీయాల్సిన పరిస్థితి దాపురించింది. మధ్యలో ఏ ఆపద వచ్చినా పెట్రలో లేక బయటికి వెళ్లలేని పరిస్థితి వారిది. కొంత మంది యువకులు వ్యసనాలకు బానిసై సులువుగా డబ్బు సంపాదించే పనిగా పెట్రోల్ దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదో సరికొత్త దొంగతనం. ఏది ఏమైనా ఇది వారి దృష్టిలో చిల్లర దొంగతనమో గాని, వాహన యజమానులకు మాత్రం చుక్కలు చూపిస్తున్న దురదృష్ట ఘటన ఇది. దీనిపై పోలీసు యంత్రాంగం దృష్టి సారించి ఇటువంటి చిల్లర దొంగతనాలపై నిఘా వేయాలని పలువురు కోరుతున్నారు. లేదంటే ఈ దొంగతనాలు మరింత రెట్టింపు అయ్యే అవకాశం లేకపోలేదు.

# బాలుని వైద్యానికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



పిన్న వయసులో న్యూరోపతి వ్యాధితో బాధ పడుతున్న కాపుగోదాయవలస గ్రామానికి యవంత్ అనే పదేళ్ల బాలునికి హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం అందించింది. గత కొన్నిరోజులుగా విశాఖ పట్నం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాలుని దీనగాథ హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులు దృష్టికి రావడం వారంతా స్పందించి 70వేల రూపాయలు బాధిత బాలుని కుటుంబానికి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి అందించారు.

# పాఠశాల విద్యాశాఖలో సంస్కరణలన్నీ పోస్టులు రద్దు చుట్టూనే తిరుగుతున్నాయి

## ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి

**ఆముదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**




ఆముదాలవలస మండల విద్యాశాఖ కార్యాల యంలో ఎస్టీయు నాయకులు స్వాతంత్ర్య సమర యోధుడు, ఉర్దూ కవి, ప్రముఖ కార్మిక నాయ కుడు, మాజీ శాసనసభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులుగా తెలంగాణ ప్రాంతానికి సుపరిచితులు, అలాగే ఉపాధ్యాయ ఉద్యమానికి ఎస్‌టియుకు ఊతమిచ్చిన మహానుభావుడు కీ.శే.మఖ్దూం మొహి యుద్దీన్ జయంతి వేడుకలు మంగళారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిబద్ధతతో రాజీలేని పోరాటం చేసి మొహియుద్దీన్ స్ఫూర్తిని ఉపాధ్యాయులు కొనసాగించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గురుగుబెల్లి రమణ మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా సంస్కరణల పరంపర కొనసాగుతుందని అన్నారు. ఈ సంస్కరణ లన్నీ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాకుండా ఏకరంగా అయితే ఎక్కువ పోస్టులు మిగులుగా ఉంటాయనే ఆలోచనతోనే సంస్కరణలు చేపడుతున్నారని దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా ఇప్పుడు జరుగుతున్న విద్యార్థులు మ్యాపింగ్‌ను తీసుకోవచ్చు. మోడల్ ప్రైమరీ పేరుతో పాఠశాలల సంఖ్యను కుదిస్తున్నారన్నారు. ఉన్నత పాఠశాలలుగా ఉన్నతీకరణ పేరుతో వేల సంఖ్యలో ప్రాథమికనోన్నత పాఠశాలలను మూసి వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇది ఎంత మాత్రం పాలకవర్గానికి తగదని ఈ రకంగా విద్యార్థుల మ్యాపింగ్ పూర్తి చేస్తే ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరగనున్నాయని విద్యార్థుల ప్రగతి కుంటు పడుతుందని ఆవేదన చెందారు. రాష్ట్ర స్థాయితో పాటు మండల, జిల్లాస్థాయిలో కూడా విద్యార్థుల మ్యాపింగ్ విషయంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు అభిప్రాయాలను తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఏపీ మోడల్ స్కూల్స్, కేజీబీవీ వంటి పాఠశాలలో ఇంటర్మీడియెట్ తరగతులను కొనసాగిస్తున్నప్పుడు హైస్కూల్ ప్లస్ విషయంలో ఎందుకు రద్దు దిశగా ఆలోచన చేస్తున్నారని అధికారులను తప్పుపట్టారు. బదిలీ చట్టంలో ఎస్జీటీల మేరకుఅయినా మాన్యువల్ కౌన్సిలింగ్ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, బి.రమేష్, బి.శ్రీనివాసరావు, జి.నరేష్, ఎస్.శ్రీనివాసరావు, బి.మన్మధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరిని గెలిపించండి

**సంతకవిటి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి విజయాన్ని ఆకాంక్షిస్తూ సంతకవిటి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్‌రావు పాల్గొన్నారు. విద్యారంగంలో వస్తునన నూతన పరిణామాలు నేపథ్యంలో విజయగౌరి విజయం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. జెడ్పీహెచ్‌ఎస్ బొద్దూరు, జెడ్పీహెచ్‌ఎస్ జిఎస్‌పురం, జెడ్పీహెచ్‌ఎస్ సంతకవిటి, జెడ్పీహెచ్‌ఎస్ హోంజరం, కేజీబీవీ సంతకవిటి, జెడ్పీహెచ్‌ఎస్ మందరాడ, జెడ్పీహెచ్‌ఎస్ మండా కురిటి, జెడ్పీహెచ్‌ఎస్ సిరిపురం, జెడ్పీహెచ్‌ఎస్ మామిడిపల్లి తదితర పాఠశాలలను సందర్శించి విజయగౌరిని గెలిపించాలని కోరడమైంది. ఈ కార్యక్రమంలో మండల యుటిఎఫ్ అధ్యక్షులు బూరాడ శ్రీనివాసం, ప్రధాన కార్యదర్శి డోల కృష్ణ, మండల గౌరవ అధ్యక్షులు అదపాక దామోదరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అదపాక వెంకటప్పలనాయుడు, జిల్లా కౌన్సిలర్లు శాసపు బాబూరావు, గడే అప్పలనాయుడు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దర్శన ఏర్పాట్లు, సత్వర దర్శనాలపై భక్తుల హర్షం

## భక్తుల రాకపోకలు, క్యూలైన్ల పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



రాష్ట్ర పండుగ రథసప్తమి వేడుకల్లో భాగంగా శ్రీసూర్యనారాయణస్వామి వారి సందర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లుపై భక్తులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. దర్శనం అనంతరం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నవి నడుచుకుంటూ వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అరసవల్లిలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ఉన్న టీవీల ద్వారా డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా వచ్చే ఫుటేజీలను, క్యూలైన్లు, తదితర వాటిపై కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌ఖాన్‌లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు భక్తుల గుంపులను దృష్టిలో ఉంచుకుని ఆర్డీఓలకు కలెక్టర్, జేసీలు పలు ఆదేశాలు జారీ చేశారు. దర్శనాలు వేగవంతం అయ్యే విధంగా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టింది. వచ్చే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. స్వచ్ఛంద సంస్థలు తాగునీరు, ప్రసాదాలు, భోజనాలు, మజ్జిగ, తదితర ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది శానిటేషన్‌లో పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నాయి. రాష్ట్ర పండుగ రథసప్తమి విజయవంతమయ్యేలా సహకరించిన జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయడం పలు స్వచ్ఛంద సంస్థలు, తదితరులుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పియుసి చైర్మన్‌గా కూన



**ఆముదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని ఫైనాన్షియల్ కమిటీలను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల సమితి (పియుసి) అధ్యక్షునిగా ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పీఏసీ అధ్యక్షులుగా పులపర్తి రామాంజనేయులు, అంచనాల కమిటీ అధ్యక్షునిగా వేగుళ్ల జోగేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 175 మంది శాసనసభ్యుల నుంచి 9 మందిని సభ్యులుగాను, రాష్ట్ర శాసన పరిషత్ 58 సభ్యుల నుంచి ముగ్గురిని సభ్యులుగా నియమించారు. దీంతో శాసనసభలో మూడు ఫైనాన్షియల్ కమిటీలు ఏర్పాటు చేస్తూ స్పీకర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# నిలచిన పాలకొండ చైర్‌పర్సన్ ఎన్నిక

**పాలకొండ, పిబ్రవరి 4 ప్రభాతవార్త**



పాలకొండ నగర పంచాయతీ చైర్‌పర్సన్ ఎన్నిక మంగళవారం కోరం లేకపోవడంతో నిలిచిపోయింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చైర్‌పర్సన్ ఎన్నిక కోసం సోమవారం సబ్‌కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అయితే సోమవారం నిర్వహించిన సమావేశం సభ్యుల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం, ఇరుపార్టీలు దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నిక మంగళవారానికి వాయిదా వేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్, యశ్వంత్‌కుమార్‌రెడ్డి కమిషనర్ సామంచి సర్వేశ్వరరావు సమావేశం నిర్వహించారు. అయితే 11.40 గంటల వరకు ఒక సభ్యుడు కూడా హాజరు కాలేదు. 11.40 గంటల తర్వాత పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, కౌన్సిలర్లు పడాల రాజ్యలక్ష్మి, ఆకుల మల్లేశ్వరి, కొరికాన గంగునాయుడు, అడపా జయ హాజరయ్యారు. వైసీపీ సభ్యులెవరూ సమావేశానికి హాజరు కాలేదు. 12 గంటల వరకు వేచి చూసిన సబ్‌కలెక్టర్ కోరం లేకపోవడంతో నిలిపి వేశామని ప్రకటించారు. మంగళవారం నాటికి పాలకొండ చైర్‌పర్సన్ ఎంపికకు తెరపడుతుందని ఎదురు చూసిన ఇరుపార్టీల అభిమానులకు, కార్యకర్తలకు ప్రజలకు నిరాశ ఎదురైంది. ఇక్కడి నివేదికను ఎన్నికల కమిషన్‌కు నివేదించారు. తదుపరి చైర్‌పర్సన్ ఎవరు, మరల ఎన్నిక ఎప్పుడు, ఎన్నిక ఎలా నిర్వహిస్తారన్నది ఎన్నికల కమిషన్ నిర్ణయంపై ఆధారపడి ఉంది.

# తండేల్ సినిమాను ఆదరించండి

**సోంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మాతగా అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి నటించిన తండేల్ చిత్రం ఈ నెల 7న విడుదల అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న మత్స్యకారులంతా ఈ సినిమా తప్పనిసరిగా చూసి ఆదరించాలని మత్స్యకారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ, న్యాయవాది గుంటు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు మైలిపల్లి పోలీసు, ప్రధాన కార్యదర్శి న్యాయవాది ఇద్దు పాపయ్య, సొసైటీ ప్రెసిడెంట్ గుండాల గణేష్, కుమార్, ఉపాధ్యక్షులు కొండ సింహాచలం, కొమర మున్నా, సూరాడ లక్ష్మణ్, మైలపిల్లి గోపి తదితరులు కోరారు. ఈ మేరకు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ చిత్ర బృందం ప్రీ రిలీజ్ ఈవెంట్ సందర్భంగా ఈ చిత్రానికి మూల కారణం అయిన కె.మత్స్యలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులను ఈవెంట్స్‌లో అవకాశం కల్పించడం ఆనందంగా ఉందని అన్నారు. థియేటర్లకు వెళ్లి సినిమా చూసి మరో పది మంది చూసేలా ప్రోత్సహించాలని కోరారు. మనతో మమేకమై ఈ చిత్రంలో నాగచైతన్య నటించిన మన సామాజికవర్గానికి గర్వంగా ఉందని అన్నారు.

# వైభవంగా రథసప్తమి వేడుకలు

**పాలకొండ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మండలంలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీఅభయాంజనే యస్వామి వారి దేవాలయంలో వేంచేసి యున్న శ్రీసూర్య నారాయణ స్వామి వారి రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా శ్రీవిద్యా సౌర ఉపాసకులు బ్రహ్మశ్రీ వేమకోటి హరీష్‌శర్మ సూర్యనారాయణస్వామి వారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు జరిపారు. అనంతరం ఆలయ అర్చకులు విభూది రవిస్వామి ప్రత్యేక పూజలు, అలంకరణ, హారతులు, నీరాజన మంత్రపుష్పములు ఘనంగా జరిపారు. అలాగే మూలవిరాట్ మీద సూర్యకిరణాలు పడ్డాయి. వందలాది భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంకాలం బాణాసంచాతో కోలాటంతో మంగళ వాయిద్యాలతో అంగ రంగ వైభవంగా తిరువీధి మహోత్సవం కమిటీ సభ్యులు నిర్వహించారు.

# న్యాయం చేయండి మహాప్రభో!

## ఫుడ్ పార్క్ కార్మికులు ఆందోళన



**చీపురుపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

చెమటూర్చి కష్టపడుతున్న తన కష్టాన్ని గొడౌన్ నిర్వాహకులు నిలువునా దోచుకుంటున్నారని చీపురుపల్లి మండలం పత్తికాయవలస వద్ద గల ఫుడ్‌ఫార్క్ గొడౌన్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి తమకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా మంగళవారం నాడు పత్తికాయవలస వద్ద గల గొడౌన్ ముందు నిరసన తెలుపుతూ లారీలను నిలిపివేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోకుండా మిగిలిన తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు కార్మికులు విలేకర్లతో మాట్లాడుతూ 2018వ సంవత్సరం నుంచి గొడౌన్ ఏర్పాట్లు నాటి నుంచి సుమారు 150 కుటుంబాల వారం ఇదే గొడౌన్‌లో పని చేసుకుంటూ జీవనాధారం కొనసాగిస్తున్నామని వివరించారు. ఫుడ్ ఫార్క్ పరిసరాలలో గల పత్తకాయవలస బేగంపేట లింగాలవలస తదితర గ్రామాలకు చెందిన 150 మంది కుటుంబాలు గొడౌన్‌పై ఆదారపడి కుటుంబాలతో జీవనాధారం లోడింగ్ చేయడం వంటి పనులను నర్విహిస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు ఒక లారీ లోడింగ్ ఆన్‌లోడింగ్ 9,500 చెల్లించాల్సి ఉన్నప్పటికీ 2022 నాటికి 3270రూపాయలు మాత్రమే చెల్లంచేవారన్నారు. తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని చెల్లించాలంటూ గతంలో డిమాండ్ చేయడంతో ఆ మొత్తాన్ని ఐదు వేల రూపాయలకు పెంచారని కార్మికులు వివరించారు. గొడౌన్ యాజమాన్యం మొండి వైఖరి కారణంగా సుమారు 150 కుటుంబాలు జీవనాధారం లేక రోడ్డున పడేప్రమాదం ఉందని ఈ సందర్భంగా కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు అధికారులు తమ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా కార ఇమకులు కోరారు. ఇదే విషయాన్ని గొడౌన్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న రాముని వివరణ కోరగా గొడౌన్‌లో పని చేస్తున్న కార్మికులకు సంబందించి రెండు నెలల క్రితం కాంట్రాక్ట్ ఒప్పందం కుదిరిందని, ఒప్పందం కుదిరిన మేరకే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు.

# రహదారి నిర్మాణాలు నాణ్యతతో రాజీ పడవద్దు



**పార్వతీపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

పార్వతీపురం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలో చేపట్టే సిసి, బీటీ రోడ్డు నిర్మాణాల నాణ్యతలో రాజీ పడవద్దని ప్రాజెక్టు అధికారి సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పార్వతీపురం మండలం హెచ్ కారాడవలస గ్రామంలో సిసి రోడ్డు సీతానగరం మండలం నిడగల్లు నుంచి జగన్నాథపురం వరకు వేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. అనంతరం సీతానగరం తహాశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ కార్యక్రమా ప్రగతిపై సమీక్షిస్తూ ఐటిడిఎ పరిధిలో నిర్మించే రహదారి పనుల నాణ్యత ప్రమాణాల వషయంలో ఎటువంటి రాజీపడరాదని, పక్కాగా నిర్మించాలని సూచించారు. ఇచ్చిన లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేసి అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జోగంపేట స్కూల్ ఎక్స్‌లెన్స్‌ను సందర్శించిన ఆయన అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ



**కురుపాం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

చర్మంపై స్పర్శలేని ప్రాంతం ఉంటే పరీక్ష చేయించుకోవాలని డాక్టర్ ప్రజ్ఞ హర్ష అన్నారు. మంగళవారం మండలంలోని మొండెంఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో స్పర్శ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ హర్ష ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్‌సెంటర్ నుంచి సంత మొయిన్ రోడ్డు మీదుగా మొండెంఖల్ బస్టాండ్ వరకు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్, ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. మెయిన్ రోడ్డు కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలు, రాగి, ఎరుపు రంగు మచ్చలు, కనుబొమ్మల వెం ట్రకుల రాలిపోవడం, చర్మంపై నూనె రాసినట్లు మెరుస్తూ కొంచెం దళసరిగా మారుతున్న మచ్చలు, చల్లని లేదని వేడి వస్తువులు స్పర్శ తెఇయకపోవడం ఇటువంటి లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒ బలరాంనాయుడు, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఘటాలకు భక్తులు పూజలు



**సాలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

సాలూరు పట్టణంలో వెలసిన అరాధ్య దైవత శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఘటాలకు భక్తులు పూజలు నిర్వహించారు. ఈ ఏడాది మే నెలలో 18,19,20 తేదీల్లో జరగబోవు అమ్మవారి పండుగ ఉత్సవాలలో భాగంగా సోమవారం అనువంశిక దర్మకర్త యువ రాజు అమ్మవారి గద్దె వరకు శ్యామలాంబ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి పూజారి ధనుంజయరావు పూజలు నిర్వహించారు. మంగళవారం అమ్మవారి ఘటాలకు భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. అంతేకాకుండా శ్రీ శ్యామలమ్మ పండుగ ఎంతో వైభవంగా చేయాలని ప్రజాప్రతినిదులు, పెద్దలు, కమిటీ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారు.

# ప్రచార కమిటీ అధ్యక్షునిగా మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు



**దత్తిరాజేరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

గజపతినగరం నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షునిగా మిత్తిరెడ్డి రమేష్ నాయుడు ని ఎంపిక చేశారు. ఈయన పొరలి ఎంపిటిసిగా గెలిచి దత్తిరాజేరుం మండల వైస్ ఎంపిపిగా కొనసాగుతూ వైసిపి పార్టీ 26 మందికి వివిధ అనుబంధ విభాగాల అద్యక్షులను అదిష్టానం నిర్ణయించింది. అందులో భాగంగా ప్రచార కమిటీ అధ్యక్ష పదవి బాధ్యతలు రమేష్ నాయుడుకి అప్పగించారు. పార్టీని బలోపేతం చేయడానికి నా మీద నమ్మకంతో జిల్లా పెద్దలు బొత్స సత్యనారాయణ, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు నిర్ణయించి బాధ్యతలు రమేష్ నాయుడుకి అప్పగించినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ మరింత బలోపేతం చేసి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఇస్తానని ప్రజలకు మాటిచ్చి గెలిచి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్న ఒక్క పథకం కూడా ప్రజలకు ఇవ్వలేదన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి కూర్చున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఇంకెన్నడూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు.





# ఉచిత వైద్య శిబిరం

**కొత్తవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

జిందాల్ స్టెయిన్‌లెస్ లమిటెడ్ ఆధ్వర్యంలో సిఎస్‌ఆర్‌లో భాగంగా మండలంలోని అప్పన్నపాలెం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. డాక్టర్ టి.సుబ్బారావు 40 మందికి తనిఖీలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్మంలో డిజిఎం (హెచ్‌ఆర్) జె.గోపాలకృష్ణ, సర్పంచ్ కోన దేముడు పంచాయతీ కార్యదర్శి దీపిక, ప్రగామ పెద్దలు రామునాయుడు, అప్పలనాయుడు తదతరులు పాల్గొన్నారు.

# జీడి,మామిడి, కొబ్బరి మొక్కలపై రైతులకు అవగాహన



**రామభద్రపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను హార్టికల్చర్ మామిడి, జీడి, కొబ్బరి మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలని ఏపిడి కె.రమామణి అన్నారు. స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సోమవారం సాయంత్రం టెక్నికల్ అసిస్టెంట్లుకు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి, జీడి, కొబ్బరి మొక్కలు పెంపకానికి రైతుకు ఒక ఎకరాకు లక్ష యాభై వేలు రూపాయలు మూడు సంవత్సరాలకు గాను చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే పువ్వులు ఇచ్చే మొక్కలు రోజ్ మల్లి 20 సెంట్లు నుంచి ఎకరా వరకు ఉండి నీటి సదుపాయం ఉన్న 80 వేల రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంఒ ఏపీవో త్రినాదరావు, సాంకేతిక సలహాదారుడు డి.సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**గజపతినగరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

శ్రీ పైడితల్లి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మంగళవారం దర్శించుకున్నారు. గర్భగుడిలోకి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారున. అంతకుముందు అప్పలనర్సయ్యకు ఆలయ దర్మకర్త కందుల వెంకట చిన్నయ్యస్వామి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పైడితల్లమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు రెండు రోజుకు చేరుకోవడంతో భక్తులు బారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ గారి తవుడు, వైస్ ఎంపిపి కర్రి శ్రీదేవి, సర్పంచ్ బెల్తాన త్రినాధరావు, ఉప సర్పంచ్ కర్రి రామునాయుడు, ఎంపిటిసి కర్రి కళావతి, మాజీ ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైకాపా నేతలు కర్రి నానాజీ, తుమ్మలగుంటి బుజ్జి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో జనసేనని బలోపేతం చేయాలి



**విజయనగరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి**

క్షేత్రస్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. విజయనగరం నియోజకవర్గంలో గుంకలాం గ్రామం, విజయనగరం 26 డివిజన్ నుంచి పలువురు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో మంగళవారం వైకాపా నుంచి జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ పార్టీ ప్రదాన కార్యదర్శి ఎంఎస్‌ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ విశాఖపట్నంలో తన కార్యాలయంలో కండువాలు కపిప పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన రాజకీయ ప్రస్థానం పదవుల కోసం కాదు ప్రజా సేవ కోసమనాౖఉ. జనసేనికులకు భద్రత, భరోసా జనసేన లక్ష్యమన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ నిజాయితీ, శ్రమ, చిత్తశుద్ధి అనేవి రాష్ట్ర ప్రజలకు పాలనాపరంగా ఎంతమేర ఉపయోగపడుతున్నా యనేది ప్రతి జనసైనికుడు, వరీ మహిళ ప్రజలకు తెలియజెప్పాలన్నారు. నిస్వార్థంగా రాజకీయాల్లోకి వచ్చిన జనసేనాని రాష్ట్రానికి ఎంత మేర ఉపయోగపడుతున్నారనేది అర్థయ్యేలా ప్రజలకు వివరించాలన్నారు. కల్మషం లేకుండా పార్టీ కోసం పని చేస్తూ పవన్ కల్యాన్ వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసకున్న జనసైనికులంతా బలంగా పని చేసే పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సనసేన నేత గురాన అయ్యలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తల నుంచి రాష్ట్రస్థాయి నాయకుల వరకూ అందరితో మమేకమై పార్టీని బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బోగి సాయికుమార్ నేతృత్వంలో గుంకలాం గ్రామానికి చెందిన 11 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానిక ఇ పలువురు జనసేన నేతలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో రథసప్తమి వేడుకలు



**గరివిడి, ఫిబ్రవరి 4 ప్రభాతదార్త :**

గరివిడిలో గల సూర్య పీఠంలో రథసప్తమి వేడుకలు భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. సూర్యపీఠంలో వేమకోటి సూర్యనారాయణ శర్మ నేతృత్వంలో అదత్యునికి క్షీరాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూర్య దేవునికి ప్రణమిల్లారు. సూర్య భగవానుడుకి ప్రత్యేక పూజలు చేసి అనుగ్రహానికి ప్రాప్తులయ్యారు. అలా భక్తకోటి సూర్య నమస్కారాలు చేసి తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు.

# ప్రణాళిక బద్దంగా ఎండిఎ కార్యక్రమం నిర్వహించాలి



**గుర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ప్రణాళిక బద్దంగా ఎండిఎ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జోనల్ మలేరియా అధికారిణి, డాక్టర్ ఎం.శాంతిప్రభ తెలిపారు. మంగళవారం తెట్టంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆమె అక్కడ వైద్య ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండిఎ ప్రొగ్రాంను ప్రణాళిక బద్దంగా నిర్వహించి రపతి ఒక్కరూ అవగాహన కల్పించాలని సూచించారు. ఆశ వర్కర్ల ఉద్దేశించి మాట్లాడుతూ ఎండిఎ ప్రొగ్రాం ఆశా వర్కర్ల పలు సూచనలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసు ఎంపిహెచ్‌ఈఒ బి.తిరుపతిరావు, ఏఎంఒ డి.వి రమణ, ఎస్‌ఈ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

రథసప్తమి వేడుకలను ఎస్.కోటలోని కౌముది పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శాంత మహంతి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజు సూర్యునికి నమస్కారం చేయడం వల్ల మంచి ఆరోగ్యం ప్రాప్తిస్తుందని ఆద్యాత్మిక శుద్దిని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మారు జాతరకు పోటెక్కిన భక్తజనం



**మక్కువ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పోలమాంబ అమ్మవారి జాతరకు భక్తులు పోటెత్తారు. మంగళవారం వనంగుడి చదురుగుడిల వద్ద భక్తులు అమ్మవారిని పెద్ద ఎత్తున దర్శించు కున్నారు. మంగళవారం రథసప్తమి కావడంతో మహిళా భక్తులు అధిక శాతం మధ్యాహ్నం 12 గంటలు దాటాక అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయాలు కిటకిటలాడాయి. ఎప్పటి మాదిరిగానే దేవాదాయశాఖ ఈవో వి.వి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి భక్తులు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు. సాలూరు సిఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్.ఐ వెంకటరమణ పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టారు. తొలుత వనం గుడి వద్ద దర్శించుకున్న భక్తులు గ్రామంలోని చదురుగుడి వద్దకు వచ్చి దర్శించుకున్నారు.

# జయదేవుని ట్రస్ట్ ద్వారా అన్నదానం



**బొబ్బిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

మల్లమ్మంపేట గ్రామ జయదేవ ట్రస్ట్‌ద్వారా ప్రతీవారం అన్న దానం చేసూన్నారని ట్రస్ట చైర్మన్ కొటసూర్య నారాయణ తెలియజేసారు. ట్రస్టు ఆద్వర్యంలో ప్రతీ ఆదివారం పేదలకు అన్నదానం, గిరిజన గ్రామాలో నిర్వహిస్తున్నారు. మల్లేంపేట, సీతానగరం, బొబ్బిలి గిరిజన గ్రామాలకు వెళ్ళి అన్నదానం చేయడం వీరికి అలవాటుగా మారింది.

# ఎంఎల్‌సిగా గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి : పిడిఎఫ్ అభ్యర్ధి విజయగౌరి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు ఈ సారి తనకు ఓటు వేసి తనను ఎంఎల్‌సి గెలిపిస్తే విద్యా రంగ వ్యవస్థ అభివృద్ధి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎంఎల్‌సి ఎన్నికల పిడిఎఫ్ అభ్యర్థి కొరెడ్ల విజయగౌరి అన్నారు. నెల్లిమర్లలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ విధానాలతో విద్యా రంగం నానాటికి నిర్వీర్యం అవుతున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.తనకు అవకాశం కల్పిస్తే వాటి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. జిఒ 117 వల్ల పాఠశాల వ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ జిఒను రద్దు చేస్తామని హామీ ఇచ్చినా ఇంత వరకు ఆచరణలో అమలు కాలేదని అన్నారు. అవే లక్ష్యాలతో ప్రత్యామ్నాయ పద్ధతులను తాజా ప్రభుత్వం అన్వేషిస్తున్నదని ఆమె విమర్శించారు. ప్రభుత్వ నిర్ణయాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయే పరిస్థితులు నెలకొన్నాయని ఆమె వివరించారు. తాను 33 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నానని, ఉపాధ్యాయుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నాయని అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎన్నో ఏళ్ల పనిచేశానని యుటిఎఫ్ తరపున ఎన్నో పోరాటాలు చేసిన అనుభవం తనకు ఉందని అన్నారు. ఈ నెల 27వ తేదీన జరుగునున్న ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉపాధ్యాయులు విచక్షణతో ఓటు వేసి తన విజయానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధరావు, మండల కమిటి అద్యక్షుడు మద్దిల సత్యనారాయణ, కార్యదర్శి లెంక సన్యాసినాయుడు, మండల కమిటి ఉపాధ్యక్షుడు వి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# పలు పంటలతో పలు లాభాలు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

జిల్లా ప్రకృతి వ్యవసాయ పిడిఎం పి.షణ్ముఖర రాజు మండలంలోని నాగూరు గ్రామంలో ఖేతిరెడ్డి వెంకటనాయుడు పొలంలో పలు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఏక పంట వేయడం వల్ల రైతులు దిగుబడులు తగ్గి, భూసారం తగ్గి, నష్ట పోతున్నా తరుణంలో వరి పంట తరువాత రబీ డ్రై సోయింగ్‌లో భాగంగా ప్రదాన పంట మినుముతో పాటు మొక్కజొన్న, కొది, బొబ్బర్లు, పెసలు, ఉలవలు తదితర పలు పంటలు వేయడం వల్ల మినుము పంట దిగుబడి ఆశాజనకంగా రావడం జరగిందని మిగతా పంటలు కూడా అదనపు ఆదాయం లబిస్తుందని, భూమి సారవంతం చేయడం మొక్కలలో జీవ వైవిద్యం పెంపొందించడం, పురుగులు, తెగుళ్ల తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయని, ఒక పంట తరువాత మరోక పంట రావడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అసోసియేయేట్ జి. అన్నపూర్ణ, మండల ఇన్‌చార్జి వి.పోలినాయుడు, వెంకట్ నాయుడు, గౌరునాయుడు, రైతులు కె.వెంకటనాయుడు,. జి.లక్ష్మి, జి.సింహాచలం పాల్గొన్నారు.

# జిల్లాలో 4.67 కోట్లతో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ మరమ్మతు



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ 30 ఉండగా వీటిలో 23 హాస్టల్స్ మరమ్మతు పనుల నిమిత్తం ప్రభుత్వం 4.67 కోట్ల నిధులు మంజూరైనట్లు జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామానందం తెలిపారు. మంగవారం ఎల్.కోట ఎస్.సి బాలుర హాస్టల్‌లో పదోతరగతి విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఆయన విద్యార్థులకు చదువు విలువను అంబేడ్కర్ చదువుకు ఎందుకు అంత విలువ ఇచ్చారో తెలియజేశారు. పదోతరగతి విద్యార్థుల కోసం ఆల్‌ఇన్‌వన్ గ్రామర్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. వివిధ పాఠశాలల నుంచి డిఈఓ ఆదేశాల మేరకు స్పెషల్ తరగతుల కోసం వచ్చిన ఉపాధ్యాయులు హాస్టల్ ట్యూటర్‌లు విద్యార్థులు మించి ఫలితాలు సాధించేందుకు కావాల్సిన మెళకువులు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట, వియ్యంపేట, విజయనగరం హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

# అట్ట హాసంగా ప్రారంభమైన తీర్ధ మహోత్సవం

**వేపాడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలంలోని జాకేరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ పైడమ్మ, చిన్నమ్మ పేరంటాల తీర్థ మహోత్సవం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ దంపతుల బుద్ద చిన్నమ్మలు, అప్పలనాయుడు ఆధ్వర్యంలో తెల్లవారుజామున నుంచి అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యక పూజలు నిర్వహించి వారు మొక్కులను తీర్చుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా బుధవారం ఉత్తరాంధ్రలోని వస్తాదులతో సంగడి రాళ్ల పోటీలు, గుర్రాలు పోటీలు బైకు స్లో పోటీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున పరిసర గ్రామాల ప్రజలందరూ అధిక సంఖ్యలో హాజరు కావాలని గ్రామ పెద్ద అప్పలనాయుడు కోరారు.

# కనుమరుగవుతున్న పొగాకు పంట



**పాచిపెంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలంలో ఉగాది పంట ప్రదాన పంటగా గత మూడు దశాబ్దాల క్రితం రైతులు పండించేవారు. ప్రస్తుతం ఈ పంట పూర్తిగా మండలంలో కనుమరుగైంది. ఈ ఏడాది 28 పంచాయతీ ఎక్కడా కనిపించక పోయినప్పటికీ ఏజెన్సీ ఏరంగి పంచాయతీఒల పూడి గ్రామం సమీపంలో ఈ పొగాకు పంట దర్శనం ఇచ్చింది గతంల పాచిపెంట మండలంలో ప్రదాన పంటైన పొగాకు పంటపై రైతులు ఆసక్తి కనబరిచేవారు. గత మూడు దశాబ్దాలుగా వాణిజ్య పంటలైన అరటి, పత్తి, మొక్కజొన్న పంటలు వేయడంతో పంట పూర్తిగా రైతులు మరిచిపోయారు. మండలంలో ప్రతి గ్రామంలో కార్తీక మాసంలో పాగొకు పంట వేసి పండుగ ఖర్చులు ఏనిమిత్తం రైతులు పండుగ ముందు పొగాకు పంటను అరువుకు అమ్మి వ్యాపారస్తుల నుంచి పండుగ ఖర్చులు నిమిత్తం రైతులు బట్టలు రూపేణ వస్తు రూపేనా పొగాకు వ్యాపారుల నుంచి రైతులు తీసుకుంటారు. వాణిజ్య పంటలపై రైతులు మొగ్గు చూపడంతో పొగాకు పంట పూర్తి మండలంలో కనుమరుగైంది.

# శ్రీనివాసులునాయుడు విజయానికి కృషిచేయాలి

## పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య, హృదయరాజు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

గాడి తప్పుతున్న విద్యా రంగ వ్యవస్థను సరిదిద్దేందుకు పిఆర్‌టియు, ఎపిటిఎఫ్ (1938), మిత్ర సంఘాలు బలపరుస్తున్న ఎంఎల్‌సి ఎన్నికల అభ్యర్థిగాదె శ్రీనివాసులునాయుడు విజయం సాధించడం అవసరమని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణయ్య, ఎపిటిఎఫ్(1938) రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు స్పష్టం చేశారు.నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని విద్యా రంగ సమస్యల పరిష్కారానికి గాదె గతంలో ఎంఎల్‌సిగా ఎంతో కృషి చేశారని అన్నారు. అన్ని కోణాల్లో విద్యా రంగ సమస్యలపై అవగాహన , పట్టు ఉన్న నాయకుడు శ్రీనివాసులునాయుడు అని వారు పేర్కొన్నారు. విద్యా రంగాన్ని నానాటికి ఎన్నో సమస్యలు పట్టిపీడిస్తున్నాయని, విద్యా వ్యవస్థ రూపు మార్చేందుకు, గాడిలో పెట్టేందుకు అవసరమైన అనుభవం గల నాయకుడు శ్రీనివాసులునాయుడు అని కృష్ణయ్య, హృదయరాజు స్పష్టం చేశారు. ఈ నెల 27వ తేదీన జరుగునున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎన్నికల్లో శ్రీనివాసులునాయుడుకు ప్రథమ ప్రాధాన్య ఓటునువేసి ఆయన విజయానికి ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని వారు కోరారు. శ్రీనివాసులునాయుడుకు పిఆర్‌టియు, ఎపిటిఎఫ్, మిత్ర సంఘాలు, ఆప్టా, ఆపస్, ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్, ఎస్‌టియు తదితర సంఘాలు మద్దతు నిసు_న్నాయని వారు వివరించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటుపడే శ్రీనివాసులునాయుడును గెలిపించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎ.సధాశివరావు, జిలా_ అధ్యక్షుడు డి.ఈశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి పైడిరాజు,మండల కమిటి అధ్యక్షుడు ఉండ్రు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ,ఎ.వి.శ్రీనివాస్,చందక అప్పలనాయుడు, పిఆర్‌టియు నాయకులు డి.శ్రీనివాస్,బంకపల్లి శివప్రసాద్, కొత్తకోట రామకృష్ణ, కడలి సత్యసాయి గణేష్, తాలాడ మహేష్,ఆప్టా నాయకుడు వి.రమణ తదితరులు పాల్గొన్నారు.



# 'భవానీ వార్డ్ 1997' ప్రీ రిలీజ్ ఈవెంట్

హారర్, సస్పెన్స్, థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో 'భవానీ వార్డ్ 1997' చిత్రాన్ని జీడీఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంతసోలంకి, జీడీ నరసింహా నిర్మించారు. ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీ గుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయి సతీష్, జబర్దస్త్ అప్పా రావు, ఈశ్వర్ బాబు ధూళిపూడి తదితరులు నటించారు. ఈమూవీ ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతోంది. ఈ క్రమంలో సోమవారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో,ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, "భవానీ వార్డ్ 1997' ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను నేనే లాంచ్ చేశారు. సాయి సతీష్ పిలవడం వల్లే నేను ఇక్కడకు వచ్చాను. సినిమా రిలీజ్ టైం దగ్గర పడుతుంటే టీంకు ఓ టెన్షన్ ఉంటుంది. ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశారు. అది వీళ్ల మాటల్లోనే అర్థం అవుతోంది. ఇక ఆడియెన్స్ ఇచ్చే రిజల్ట్ కోసం వీరంతా ఎదురుచూస్తున్నారు. వీళ్ల టెన్షన్ పోగొట్టేందుకు, మోరల్ సపోర్ట్ ఇచ్చేందుకు వచ్చాను. కంటెంట్ ఉన్న సినిమాలే ఇప్పుడు ఆడుతున్నాయి. ఈ చిత్రంలో కంటెంట్ ఉందని నేను నమ్ముతున్నాను. నాకు హారర్ చిత్రాలంటే చాలా ఇష్టం. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చిన్న చిత్రాలే పెద్ద సౌండ్ చేస్తున్నాయి. ఇలాంటి సినిమాలకు మీడియా సపోర్ట్ ఇవ్వాలి. ఫిబ్రవరి 7న రాబోతోన్న ఈ మూవీని అందరూ చూసి సక్సెస్ చేయండి' అని అన్నారు. దర్శకుడు జి.డి. నరసింహా మాట్లాడుతూ, 'మా సినిమా ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన రాజ్ కందుకూరికి థాంక్స్. సీనియర్ జర్నలిస్ట్ రాంబాబు మాకోసం వచ్చి సపోర్ట్ చేశారు. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన సాయి సతీష్‌కి థాంక్స్. మా సినిమాలో ప్రతీ ఒక్కరూ అద్భుతంగా నటించారు. గణేష్, పూజా కేంద్రే ఇలా అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. మ్యూజిక్ మీ అందరినీ భయపెట్టేలా ఉంటుంది. విజువల్స్ చాలా కొత్తగా ఉంటాయి. ఫిబ్రవరి 7న మా చిత్రం రాబోతోంది. అదే రోజున తండేల్ కూడా రాబోతోంది. అన్ని సినిమాలు చూసి సపోర్ట్ చేయండి. హారర్ చిత్రాలను ఇష్టపడే వారందరికీ మా భవానీ వార్డ్ 1997 నచ్చుతుంది' అని అన్నారు.



# 'హరి హర వీరమల్లు' విజయం సాధిస్తాం..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తాను నిర్మిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందని ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం నమ్మకం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 4న తన పుట్టినరోజు సందర్భంగా ప్రకటన విడుదల చేసిన ఎ.ఎం.రత్నం, హరి హర వీరమల్లుతో పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశం గర్వించదగ్గ నిర్మాతలలో ఒకరు ఎ.ఎం. రత్నం. కేవలం నిర్మాతగానే కాకుండా గీత రచయితగా, రచయితగా,దర్శకుడిగా తెలుగు, తమిళ సినీ పరిశ్రమలలో తనదైన ముద్ర వేశారు. ఎ.ఎం.రత్నం 1953 ఫిబ్రవరి 4వ తేదీన నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో జన్మించారు. సినిమానే తన జీవితంగా భావించి, అసాధారణ కృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ భారతీయ సినీ దిగ్గజాలతో ఒకరిగా నిలిచారు. కర్తవ్యం వంటి మహిళా సాధికారత సబ్జెక్ట్‌తో నిర్మాతగా ప్రయాణాన్ని ప్రారంభించిన ఎ.ఎం.రత్నం, తొలి చిత్రంతోనే చరిత్రలో నిలిచిపోయే అడుగు వేశారు. నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా తన సినీ ప్రయాణంలో ఆయన ఎల్లప్పుడూ నైతికత, సామాజిక బాధ్యతను కొనసాగించారు. సమాజంపై చెడు ప్రభావాన్ని చూపించే చిత్రాలను ఎ.ఎం.రత్నం ఎప్పుడూ నిర్మించలేదు. కుటుంబ విలువలు, ఐక్యత గురించి చెప్పే పెద్దరికం, సంకల్పం వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు ఎ.ఎం.రత్నం. నిర్మాతగా కూడా నైతికత, సామాజిక బాధ్యతతో ఇండియన్, నట్పుక్కాగ, కధలర్ దినం, ఖుషి, బాయ్స్, గిల్లి, 7/బి రెయిన్‌బో కాలనీ వంటి చిత్రాలను నిర్మించారు. మెగా బడ్జెట్ చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన ఈ దిగ్గజ నిర్మాత, ఎ.ఆర్. రెహమాన్, శంకర్ వంటి భారతీయ సినిమా దిగ్గజాలతో పలు సినిమాలకు చేతులు కలిపారు. అలాగే స్నేహం కోసం చిత్రానికి మెగాస్టార్ చిరంజీవితో కలిసి పనిచేశారు.





రకుల్ ప్రీత్ సింగ్ నయా లుక్

# ప్యూర్ లవ్ స్టోరీ 'తండేల్'

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వంలో మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై ఫ్యాషనేట్ ప్రొడ్యూసర్ బన్నీవాసు నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషన్స్ కంటెంట్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేసింది. ఈ రోజు నిర్మాత బన్నీవాసు విలేకరుల సమావేశంలో 'తండేల్' విశేషాల్ని పంచుకున్నారు.



నిర్మాత బన్నీవాసు

**'తండేల్' ఎలా స్టార్ట్ అయ్యింది?**
నా క్లాస్ మేట్ భాను. తను కో ప్రొడ్యూసర్‌గా కూడా చేస్తాడు. రైటర్ కార్తిక్ దగ్గర ఈ కథ విని బావుందని నా దగ్గరికి తీసుకొచ్చాడు. కార్తిక్ చెప్పిన కథలో ఎసెన్స్ నాకు చాలా నచ్చింది. తనది కూడా మత్సలేశ్యం ఊరు పక్కనే. అక్కడ స్ఫూర్తి పొంది కథని రాసుకున్నాడు. పాయింట్ నాకు చాలా నచ్చింది. కార్తికేయ 2 తర్వాత చందుకి ఈ కథ వినమన్నాను. తనకీ చాలా నచ్చింది. అలా డెవలప్ చేసుకుంటూ వచ్చాం.

**తండేల్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**
మత్సలేశ్యం అనే ఊరుని బేస్ చేసుకుని తీసుకున్న కథ ఇది. ఇక్కడి వారు గుజరాత్ పోర్ట్‌కి ఫిషింగ్ కి వెళ్తారు. అక్కడ బోట్లు వున్న వారికి బిరుదులు వుంటాయి. మెయిన్ లీడర్‌ని తండేల్ అంటారు. ఇది గుజరాతీ వర్డ్.

**తండేల్ అవుట్ పుట్ చూసి నాగార్జున రెస్పాన్స్ ఏమిటి?** రీసెంట్‌గా ఆయన్ని నేను కలవలేదు. అయితే కంటెంట్ ఆయనకి బాగా నచ్చిందని చైతన్య చెప్పారు. **చైతుకి ఈ కథ ఎప్పుడు చెప్పారు?** నాలుగేళ్ల క్రితం ఓ ఇన్విటేషన్ ఇవ్వడానికి వెళ్లాను. ఈ మధ్య విన్న మంచి కథ ఏమిటని అడిగారు. అప్పుడు ఈ కథ గురించి చెప్పాను. ఆయనకి పాయింట్ చాలా నచ్చింది. భలే వుంది మనం చేస్తున్నామని అన్నారు. అయితే ఇందులో ఫిషర్ మ్యాన్ క్యారెక్టర్, సముద్రంలోకి వెళ్లిన తర్వాత నెలల పాటు స్నానం వుండదు, అంతా ఒరిజినల్ లా షూట్ చేయాలని అనుకుంటున్నాం.. యాస కూడా వుంటుందని చెప్పాను. ఖినేను వర్క్ చేస్తాఖినని చెప్పారు. ఆయన ఈ పాత్ర కోసం మోల్డ్ అయిన విధానం అద్భుతం. ఆడియన్స్ అందరికీ ఫెబ్రవరి 7న చైతు సర్ ప్రైజ్ ఇస్తారు. చివరి అరగంట కుమ్మేశారు. సాయి పల్లవి సినిమా చూసి నేను మామూలుగా చేసుకుంటూ వెళ్లాను.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి?** ఇది రూటెడ్ స్టోరీ. నేచురల్‌గా షూట్ చేశాం. అంత నేచురల్‌గా మ్యూజిక్ కూడా వుంటుంది. ఇప్పటికే పాటలు బ్లాక్ బస్టర్ అయ్యాయి.

**ఇందులో సిజీ వర్క్ ఉందా?** ఇందులో తుపాన్ ఎపిసోడ్ తప్పితే మిగతా సీన్స్ అన్నీ ఒరిజినల్ సముద్రంలోనే షూట్ చేశాం. ప్రతి షాట్ ఒరిజినల్‌గా వుంటుంది. షామ్ దత్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఈ సినిమాని కేరళ, మంగళూరు, గోవా, వైజాగ్ ఇలా నెంబర్ అఫ్ లోకేషన్స్‌లో షూట్ చేశాం. ఈ సినిమాకి చేసినంత అవుట్ డోర్ ఏ సినిమాకి చేయలేదు. ఆర్ట్ వర్క్ కూడా అద్భుతంగా వుంటుంది. ఈ కథ చెప్పే విధానం నేచురల్‌గా వుండాలి. ప్రతి ఫేస్ కొత్తగా ఫ్రెష్‌గా వుండాలి. అందుకే చాలా వరకూ కొత్త ఫేసస్‌ని తీసుకున్నాం.

**ట్రైలర్‌లో దాదాపుగా కథ చెప్పిన భావన కలిగింది?** ట్రైలర్‌లో చూసింది తక్కువే. అందరికి తెలియనిది సినిమాలో చాలా వుంది. జైల్లో ఎలాంటి ఇన్సిడెంట్స్ ఎదురుకున్నారో ఎవరికీ తెలీదు. సినిమాలో చాలా ఇంట్రస్టింగ్ కంటెంట్ వుంది.

# 'ది అవార్డ్ 1996' ట్రైలర్ విడుదల

దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం ది అవార్డ్ 1996. పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సురేష్ బాబుగారి చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం వీక్షించిన సురేష్ బాబు దర్శక నిర్మాతలు, నటీ నటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ, ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలను కోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. అనంతరం చిత్ర యూనిట్‌కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్‌ను సురేష్‌బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అను భవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్‌నచ్చడం, సినిమా గురించి అడిగి తెలుసు కోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు. త్వరలోనే ది అవార్డ్‌ను ప్రేక్షకుల ముందు కు తీసుకొస్తామని తెలిపారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. సంగీతం: ప్రశాంత్ మార్క్, సినిమాటోగ్రాఫర్: లింగా గౌడ్, ఎడిటింగ్:



# 28న వరల్డ్ వైడ్ 'శబ్దం' రిలీజ్

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిసెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7బి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజా మేకర్స్ 'శబ్దం' రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న తెలుగు, తమిళం, కన్నడ హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతుందని మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. 'వైశాలి'లో 'వాటర్' హారర్ ఎలిమెంట్‌తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివజగన్ ఈ సినిమాలో 'సౌండ్' అనే సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. లక్ష్మీ మీనన్ ఈ సినిమాలో హీరోయిన్. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లే, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు. 7జి ఫిల్మ్స్ శివ తమిళ చిత్ర పరిశ్రమలో 225కి పైగా చిత్రాలను పంపిణీ చేసి ద్రౌపతి, రుద్ర తాండవం వంటి చిత్రాలను సహ నిర్మాతగా చేయడం ద్వారా ప్రముఖ స్థానాన్ని కలిగి వుంది. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించడం ద్వారా ఆయన ఇప్పుడు నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఇది ఇప్పటివరకు ఆది కెరీర్‌లో మొదటి భారీ బడ్జెట్ చిత్రం. ఈ చిత్రం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించబడింది, ప్రేక్షకులకు 'హారర్' స్టయిల్‌లో కొత్త తరహా సినిమా అనుభవాన్ని అందిస్తుంది. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు, ఈ సినిమా సౌండ్ ఆధారంగా రూపొందినందున, ఈ చిత్రానికి అవుట్ స్టాండింగ్ ఆడియోగ్రఫీని టి ఉదయ్ కుమార్ సమకూర్చారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులుతుది దశకు చేరుకునాయి. ప్రేక్షకులు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పొందేలా విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎఫెక్ట్స్ ఉండబోతున్నాయి. ఈ చిత్రం వి సినిమాస్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

తారాగణం: ఆది పినిసెట్టి, సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లే, ఎం.ఎస్. భాస్కర్, రాజీవ్ మీనన్

బ్యానర్: 7జి ఫిల్మ్స్, నిర్మాత: శివ

డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: అరుణ్ బత్మనాబన్, స్టంట్‌లు: స్టన్నర్ సామ్.



# 'కాంత' ఫస్ట్ లుక్ పోస్టర్లు

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్, ప్రఖ్యాత సురేష్ ప్రొడక్షన్స్ భాగస్వామ్యంతో, సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించిన మల్టీ లింగ్వెల్ ఫిల్మ్ కాంతను నిర్మిస్తోంది. ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్‌లో నటించగా, భాగ్యశ్రీ ఫీమేల్ లీడ్‌గా, సముద్రఖని కీలకపాత్రలో కనిపించనున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంత ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దుల్కర్ సల్మాన్ 13 సంవత్సరాల చిత్ర పరిశ్రమలో అద్భుతమైన ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా విడుదల చేశారు. నిర్మాతలు విడుదల చేసిన రెండు పోస్టర్లు దుల్కర్ సల్మాన్‌ను కొత్త హెయిర్ స్టైల్‌తో కూడిన సూట్‌లో అద్భుతంగా, ఇంటెన్స్ అవతార్‌లో చూపిస్తున్నాయి. ఒక పోస్టర్‌లో ఆయన సిగరెట్ తాగుతున్నట్లు, మరొక పోస్టర్‌లో ఆయన ఫెరోషియస్ ఎక్స్ ప్రెషన్‌తో కనిపించారు. 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కిన కాంత ఆ ఎరాలో మానవ సంబంధాలు, సామాజిక, సంక్లిష్టతలను ప్రజెంట్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ 2012లో అరంగేట్రం చేసినప్పటి సక్సెస్ ఫుల్‌గా కెరీర్‌ని కొనసాగిస్తున్నారు. తన ప్రతిభ, అంకితభావంతో ప్రశంసలు అందుకున్నాడు. బెంగళూరు డేస్, కన్నుమ్ కన్నుమ్ కొలయాడితల్, ఓ కాదల్ కన్మణి, మహానటి కురుప్ వంటి ప్రసిద్ధ చిత్రాల నుంచి సీతా రామం లక్కీ భాస్కర్ వంటి ఇటీవలి భారీ విజయాలతో దూసుకుపోతున్నారు. కాంత సినిమాను అభిమానులకు చూపించడమే కాకుండా, దుల్కర్ సల్మాన్ 13వ సంవత్సరం సినీ జీవితంలో అద్భుతమైన మైలురాయిని జరుపు కుంటున్నందుకు మేము చాలా సంతోషంగా ఉన్నాము అని నెట్‌ఫ్లిక్స్‌లో గతంలో ది హంట్ ఫర్ వీరప్పన్ అనే డాక్యుమెంటరీ సిరీస్‌ను అందించిన చిత్ర దర్శకుడు సెల్వమణి సెల్వ రాజ్ అన్నారు. ఈ చిత్రం, నటుడి కెరీర్ లాగానే గొప్ప ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. ఈ సినిమా రానా దగ్గుబాటి నేతృత్వంలోని స్పిరిట్ మీడియా రూపంలో రెండు ప్రముఖ నిర్మాణ సంస్థలను ఒకచోట చేర్చింది, ఇది అతని తాతగారు, దిగ్గజ డి. రామానాయుడు యొక్క అద్భుతమైన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతుంది మరోవైపు, మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి కుమారుడు దుల్కర్ సల్మాన్ నేతృత్వంలోని వేఫేరర్ ఫిల్మ్స్ కూడా భాగమైయింది.



# సస్పెన్స్ మూవీ 'ఒక పథకం ప్రకారం'

సంచలన దర్శకుడు పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ నటించిన సీట్ ఎడ్జ్ సస్పెన్స్ థ్రిల్లర్ ఒక పథకం ప్రకారం. వినోద్ విహాన్ ఫిల్మ్స్ విహారి సినిమా హౌస్ ప్రై. లిమిటెడ్ బ్యానర్స్‌పై గార్లపాటి రమేష్‌తో కలిసి నిర్మిస్తూ వినోద్ కుమార్ విజయన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. శ్రీలక్ష్మి ఫిలిమ్స్‌పై బాపిరాజు ఈ మూవీని రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో ప్రమోషన్స్‌లో భాగంగా దర్శక, నిర్మాత వినోద్ కుమార్ విజయన్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన ఆసక్తికరమైన విషయాలివే..

**మీ సినీ జర్నీ ఎలా ప్రారంభమైంది? మాలీవుడ్‌లో మీరు చేసిన చిత్రాలేంటి?** చాలా చిన్న వయసులో మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చాను. నేను అక్కడ ప్రొడక్షన్ చేశాను. చాలా చిత్రాలను నిర్మించాను. దర్శకత్వం వహించాను. నేను చేసిన చిత్రాలకు జాతీయ అవార్డులు కూడా వచ్చాయి. ఫాహద్ ఫాజిల్‌ను, గోపీ సుందర్ వంటి వారిని ఇండస్ట్రీకి నేనే పరిచయం చేశాను. ఇప్పుడు మమ్ముట్టి సర్, ఫాహద్ ఫాజిల్‌లతో ప్రాజెక్టులు కూడా చేస్తున్నాను.



దర్శక, నిర్మాత వినోద్ కుమార్ విజయన్

**ఒక పథకం ప్రకారం సినిమా జర్నీ ఎలా ప్రారంభమైంది?**
చిన్నప్పుడు మా ఇంటి పక్కన తెలుగు వాళ్లుండే వారు. వారింట్లోనే నేను ఎక్కువగా ఉండేవాడ్ని. అలా నాకు తెలుగు అలవాటు అయింది. ఆ టైంలో వారింట్లో నేను ఎన్టీఆర్ సినిమాలు చూసేవాడిని. తెలుగులో నాకు సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉంది. పైగా నాకు సాయి రామ్ శంకర్ ఎప్పటి నుంచో తెలుసు. మేం ఇద్దరం చాలా మంచి స్నేహితులం. ఓ సారి ఈ కథ గురించి చెప్పాను. అలా ఈ జర్నీ ప్రారంభమైంది.

**ఒక పథకం ప్రకారం ఎలా ఉండబోతోంది? కాన్సెప్ట్ ఏంటి?**
ఇది ఒక స్క్రీన్ ప్లే బేస్డ్ మూవీ. ప్రతీ శుక్రవారం ఎన్నో సినిమాలు వస్తుంటాయి. ఈ శుక్రవారం మాత్రం ప్రేక్షకులు చాలా కొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను చూడబోతోన్నారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సీటు అంచున కూర్చోబెట్టేలా ఉంటుంది. ఇంటర్వెల్‌లోనే విలన్ ఎవరో కనిపెట్టండని ముందే సవాల్ విసురుతున్నాం.

**ఒక పథకం ప్రకారం ప్రమోషన్స్‌ను ఎలా ప్లాన్ చేశారు?** ఇంటర్వెల్ తరువాత విలన్ ఎవరో కనిపెడితే పది వేలు ఇస్తా మని అంటున్నాం.

# 'కర్మ స్థలం' ఫస్ట్ లుక్ లాంచ్

రాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ సుబ్రహ్మణ్య నిర్మాణంలో రాకీ షెర్మన్ తెరకెక్కించిన చిత్రం 'కర్మ స్థలం'. ఈ సినిమాలో అర్చనశాస్త్రి, మితాలి చౌహాన్, వినోద్ అల్వా, కలకేయ ప్రభాకర్, బాలగం సంజయ్, నాగ మహేష్, దిల్ రమేష్, చిత్రం శ్రీను ముఖ్య పాత్రలు పోషించారు. పాన్‌ఇండియా రేంజ్‌లో ఈచిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కర్మస్థలం అంటూ రిలీజ్‌చేసిన ఈ పోస్టర్‌లో కనిపించిన పాత్రలు, ఆ పోస్టర్‌ను డిజైన్ చేసిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ఇక అర్చనా లుక్, గెటప్ ఈ పోస్టర్‌లో హైలెట్ అవుతోంది. బ్యాక్ గ్రౌండ్‌లో అమ్మవారి షాడో కనిపించడం చూస్తుంటే.. ఈ చిత్రానికి ఏ రేంజ్‌లో వీఎఫ్ఎక్స్‌ను వాడారో అర్థం చేసుకోవచ్చు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో సినిమా మీద అంచనాలు పెంచేశారు. ఫస్ట్ లుక్ లాంచ్ చేసిన అనంతరం.. హీరోయిన్ అర్చన మాట్లాడుతూ, 'మహిషాసుర మర్ధిని కాన్సెప్ట్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. ఇంత మంచి సబ్జెక్ట్‌ని, కర్మ స్థలం వంటి అద్భుతమైన టైటిల్‌తో సినిమాను తెరకెక్కించిన రాకీ గారికి థాంక్స్. కథను చెప్పేందుకు వచ్చినప్పుడు రాకీని చూసి కొత్త వాడు కదా.. ఎలా తీస్తారో అని అనుకున్నాను. కానీ కథను అద్భుతంగా నెరేట్ చేశారు. కథను చాలా మంది అద్భుతంగా చెబుతారు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. దర్శకుడు రాకీ షెర్మన్ మాట్లాడుతూ, 'కర్మ స్థలం' సినిమాకి మేం అంతా ప్రాణం పెట్టి, ఎంతో ఇష్టంతో పని చేశాం. వీఎఫ్ఎక్స్ పనుల వల్ల ఈ చిత్రం ఆలస్యం అవుతూ వచ్చింది. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. నిర్మాత శ్రీనివాస్ నా వెన్నంటి ఉండి నడిపించారు. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు. నిర్మాత శ్రీనివాస్ సుబ్రహ్మణ్య మాట్లాడుతూ, 'కర్మ స్థలం' సినిమాను ఎంతో కష్టపడి చేశాం. మా దర్శకుడు ఈ మూవీని పాన్ ఇండియా రేంజ్‌లో అందరినీ ఆకట్టుకునేలా చేశారు. అర్చన గారు అద్భుతంగా నటించారు. మా సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. సంగీత దర్శకుడు ఎం.ఎల్. రాజా మాట్లాడుతూ, 'నా మీద నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. పాటలు చాలా బాగా వచ్చాయి. మున్ముందు అవి రిలీజ్ కాబోతున్నాయి. అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది' అని అన్నారు.



5-2pg10.qxd:5-2pg10.qxd 1/1/02 5:47 AM Page 1



### ఐసిసి టీమ్ ఆఫ్ ది టోర్నీలో నలుగురు

# భారత్ అమ్మాయిలకు చోటు




**న్యూఢిల్లీ:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండోసారి సాధించిన భారత జట్టులోని పలువురు ప్లేయర్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టీమ్‌లో చోటు దక్కింది. ఈ నెల 2వ తేదీన మలేసియాలో జరిగిన అండర్ టీ20 వరల్డ్ కప్ టైటిల్ పోరులో నికీ ప్రసాద్ నేతృత్వంలోని భారత అమ్మాయిల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై జయభేరిమోగించిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీ ఆసాంతం విశేషంగా రాణించిన తెలంగాణ స్టార్ ఓపెనర్ గొంగడి త్రిష సహా మొత్తం నలుగురు భారత క్రికెటర్లకు ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌లో స్థానం లభించింది. త్రిష ఓపెనింగ్ భాగస్వామి కమలిని, లెఫ్టార్మ్ స్పిన్ ద్వయం వైష్ణవి శర్మ, ఆయుశి శుక్లాలు కూడా ఐసీసీ ఎంపిక చేసిన జట్టులో ఉన్నారు. హార్డ్ హిట్టర్ త్రిష ఈ టోర్నీ చరిత్రలోనే తొలి సెంచరీతో సహా 309 పరుగులు చేసింది. లెగ్‌స్పిన్‌తో 7 వికెట్లను కూడా పడగొట్టింది. ఆమెతో జోడీగా దిగిన కమలిని 143 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో కమలిని (50 బంతుల్లో 56 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో ఆకట్టుకుంది. భారత స్పిన్నర్లలో ఆయుశి 14 వికెట్లను చేజిక్కించుకోగా, వైష్ణవి 17 వికెట్లతో టోర్నీలోనే అగ్రస్థానంలో ఉంది. మలేసియా పై హ్యాట్రిక్‌తో ఆమె (5/5) అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసింది. ఇక ఈ ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నీలో స్థానం దక్కిన వారిలో కైలా రేనెకె (కెప్టెన్, దక్షిణాఫ్రికా), జెమ్మా బోతా (దక్షిణాఫ్రికా), త్రిష, కమలిని, ఆయుశి శుక్లా, వైష్ణవి శర్మ (భారత్), దేవినా పెరిన్, కేటీ జోన్స్ (ఇంగ్లండ్), కావొంహెబ్రే (ఆస్ట్రేలియా), చమోది ప్రబోద (శ్రీలంక), పూజ మహతో (నేపాల్), 12వ ప్లేయర్‌గా ఎస్తబిసెంగ్ నిని (దక్షిణాఫ్రికా) ఉన్నారు.

# నేషనల్ గేమ్స్‌లో.. తెలంగాణ షూటర్ సురభికి కాంస్యం



**న్యూఢిల్లీ:** నేషనల్ గేమ్స్‌లో తెలంగాణకు రెండో పతకం లభించింది. షూటర్ సురభి భరద్వాజ్ కాంస్య పతకం గెలిచింది. భోపాల్ వేదికగా జరిగిన విమెన్స్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో సురభి 488.8 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి పతకం అందుకుంది. ఇండియా స్టార్ షూటర్, పంజాబ్‌కు చెందిన సిఫ్ట్ కౌర్ సమ్రా 461.2 స్కోరుతో గోల్డ్ అందుకుంది. అదే రాష్ట్రానికి చెందిన సీనియర్ షూటర్ అంజుమ్ మోద్గిల్ 458.7 స్కోరుతో సిల్వర్ గెలిచింది. మరో గేమ్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ (461.4), విదర్శ (461.1), మాణిని (448.6) పతకాలు కైవసం చేసుకున్నారు. మరోవైపు బాస్కెట్ బాల్ 3+3 మహిళల విభాగంలో తెలంగాణ విమెన్స్ టీమ్ ఫైనల్ చేరుకొని పతకం ఖాయం చేసుకుంది. ఇక మెన్స్ బాస్కెట్‌బాల్ టీమ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించింది.

# మరో లీగ్‌లోకి ఐపిఎల్ ఫ్రాంచైజీ ఎంట్రీ

### రూ.1,251.11 కోట్లతో కొత్త జట్టు కొనుగోలు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో లీగ్ లోకి అడుగుపెట్టింది. ది హండ్రెడ్ లీగ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఈ లీగ్ కు చెందిన మాంచెస్టర్ ఒరిజినల్స్ టీమ్ వేలానికి రాగా, లిఎస్‌జి యాజమాన్యం ఆ జట్టును కళ్లు చెదిరే ధర పెట్టి దక్కించుకుంది. టీమ్ మొత్తం విలువలోని 49 శాతం వాటాను ఊహించని విధంగా భారీ ధరతో బిడ్డింగ్



వేసి గెలుపొందింది. అంతకుముందు హండ్రెడ్ లీగ్ లోని లండన్ స్పిరిట్ జట్టు కోసం బిడ్ వేసి విఫలమైన లక్నో సూపర్ జైంట్స్ యాజమాన్యం, ఇప్పుడు మాంచెస్టర్ ఒరిజినల్స్‌ను బిడ్డింగ్ వేసి సొంతం చేసుకుంది. దాదాపు 116 మిలియన్ పౌండ్ల (దాదాపు రూ.1,251 కోట్లు) భారీ ధరకు మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టును లక్నో యాజమాన్యం అయిన సంజీవ్ గోయెంకా ఆర్‌పిఎస్‌జి గ్రూప్ కొనుగోలు చేసింది. తమతో లక్నో జత కట్టడంపై మాంచెస్టర్ కు చెందిన లంకషైర్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. తాజాగా ది హండ్రెడ్ లీగ్ లోకి ఐపీఎల్ స్టార్ టీమ్ ముంబయి ఇండియన్స్ కూడా అడుగుపెట్టింది. ఈ లీగ్ కు చెందిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టును భారీ ధరకు ముంబయి యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో ది హండ్రెడ్ లీగ్ లోకి అడుగుపెట్టిన రెండో ఐపీఎల్ టీమ్ గా లక్నో జెయింట్స్ నిలిచింది. గతంలో 2016-17 సమయంలో ఐపీఎల్ లో రైజింగ్ పుణె జెయింట్స్ ను కొనుగోలు చేసిన సంజీవ్ గోయెంకా గ్రూప్ 2021లో లక్నో జట్టును రూ.7,090 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అలానే సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అయిన సన్ గ్రూప్ కూడా హండ్రెడ్ లీగ్ లోని నార్తరన్ సూపర్ ఛార్జర్స్, ట్రెంట్ రాకెట్స్‌ను కొనుగోలు చేయాలని ఆసక్తిగా చూపిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ కో ఓనర్స్ అయిన జీఎమ్ఆర్ గ్రూప్ సౌత్‌రాన్ బ్రేవ్ లో వాటాను సొంతం చేసుకోవాలని ఆశిస్తోంది.



### భారత్‌లో తొలిసారి బాక్సింగ్

# ప్రీమియర్ లీగ్

### వచ్చే నెలలో 6 ప్రధాన నగరాల్లో పోటీలు

**న్యూఢిల్లీ:** భారత బాక్సింగ్ అభిమానులను ఆకట్టుకునేందుకు మరో కొత్త లీగ్ ప్రారంభం కాబోతోంది. ఇటీవల దేశంలో తొలిసారి ఖో ఖో వరల్డ్ కప్ పోటీలు నిర్వహించిన భారత్ ఇప్పుడు బాక్సింగ్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించబోతోంది. ఇందులో భాగంగా ప్రముఖ బాక్సింగ్ లీగ్‌గా పేరొందిన అంథోనీ పెట్టిస్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఏపీఎఫ్‌సీ), ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ (ఐపీబీఎల్) భారత్‌లో తొలిసారి బాక్సింగ్ పోటీలు నిర్వహించబోతున్నాయి. వచ్చే నెలలో దేశంలోని ఆరు ప్రధాన నగరాలు ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, ముంబై, గోవా, బెంగుళూరు వేదికలుగా ఈ బాక్సింగ్ పోటీలను నిర్వ హించనున్నాయి. ఇందుకోసం యూఎఫ్‌సీ లైట్‌వెయిట్ మాజీ చాం పియన్ అంథోనీ పెట్టిస్ తొలిసారి భారత్‌కు రాబోతున్నాడు. డబ్ల్యూ బీసీ, ఇండియా ఛాంపియన్ సబరి జైశంకర్, సెర్గియో పెట్టిస్ మధ్య ప్రధాన పోరు జరుగుతుందని ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ మంగళవారం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే పలు ప్రపంచ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యూ బీసీ) టైటిళ్లు సొంతం చేసుకున్న సబరి, సెర్గియో మధ్య పోరు రసవత్తరంగా సాగే అవకాశముంది.

# తొలి వన్డేలో డేంజరస్ ప్లేయర్స్

### పవర్ ఫుల్ ప్లేయింగ్ 11

### రేపు ఇంగ్లండ్‌తో రోహిత్ సేన ఢీ

**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఈ నెల 6న ప్రారంభం కానుంది. టీ20 సిరీస్ లో భారత జట్టు 41తో విజయం సాధించిన నేపథ్యంలో, వన్డే సిరీస్‌పై అంచనాలు పెరిగాయి. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు, ఇంగ్లాండ్‌ను ఓడించడానికి పవర్ ఫుల్ ప్లేయింగ్ ఎలెవెన్‌తో సిద్ధమవుతోంది. తొలి వన్డేలో టీమిండియా ప్లేయింగ్ 11లో డేంజరస్ ఆటగాళ్లతో రోహిత్ రంగంలోకి దిగుతున్నాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసింది. టీం ఇండియా పూణేలో విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ, ముంబైలో కూడా ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదు. ఐదవ, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌ను 150 పరుగుల తేడాతో ఓడించి 4-1తో సిరీస్‌ను గెలుచుకుంది. భారత జట్టు మొదట బ్యాటింగ్‌లో ఇంగ్లండ్‌పై తన అత్యధిక టీ20ఐ స్కోరును చేసింది. తరువాత బౌలింగ్‌లో అద్భుతాలు చేసింది. ఇంగ్లండ్ జట్టును కేవలం 97 పరుగులకే ఆలౌట్ చేసింది. వాంఖడే స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు చాలా బాగుంది. కానీ, ఇంగ్లండ్ జట్టు విఫలమైంది. వన్డే సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మరోసారి ఢీ కొట్టనుంది. టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో భారత్ ఇంగ్లండ్ మధ్య అభిమానులు ఉత్కంఠను చూచే అవకాశం మళ్లీ వచ్చింది. ఈ రెండు జట్ల మధ్య 3 వన్డే మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఈ నెల 6 నుంచి సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం, టీ20 సిరీస్‌లో భాగం కాని భారత జట్టులోని కొంతమంది ఆటగాళ్లు మొదటి వన్డే ఆడాల్సిన నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే ఈ నెల 9న కటక్‌లో జరగనుండగా, సిరీస్‌లోని మూడో, చివరి వన్డే ఈ నెల 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ అరగంట ముందుగా అంటే మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. ఈ సిరీస్ కోసం టీమిండియా ప్లేయర్లను ఇప్పటికే భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇందులో చాలా మంది కీలక ఆటగాళ్లు తమ తమ బ్యాటక్లకు పదును పెడుతున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భాగమైన కొంతమంది ఆటగాళ్లు ఈ ఇప్పుడు వన్డే జట్టులో కూడా కనిపించనున్నారు. ఇక ఈ వన్డే సిరీస్‌కు టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11లో రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ షమీ.




# ఐదు రోజులూ ఆఫీసుకు రావాల్సిందే: డెల్

**ముంబై, ఫిబ్రవరి 4:** టెక్ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు తమ ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని అల్టిమేటం జారీచేశాయి. తాజాగా ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కూడా హైబ్రిడ్, రిమోట్ వర్క్ పాలసీకి స్వస్తి చెబుతున్నట్లు పేర్కొంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ మైఖేల్ డెల్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు సమాచారం అందచేసినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. డెల్ కార్యాలయాల దగ్గర నివసించే ఉద్యోగులు ఇకపై హైబ్రిడ్, రిమోట్ వర్క్ విధానంలో పని చేయడానికి వీలుండదని మైఖేల్ డెల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో తెలిపారు. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీస్ నుంచి పని చేయాలని తెలియ చేశారు. మార్చి 3 నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలుస్తోంది. సుదూర ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పని చేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి తగ్గిన కారణాలు చూపించి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. లేదంటే వారెవరికీ పదోన్నతులు ఉండవని తెలుస్తోంది. భవిష్యత్తులో నియమించుకొనే వారికి ఇకపై రిమోట్ విధానం ఉండదని అందులో పేర్కొంది. కరోనాకు ముందు నుంచే డెల్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం అమల్లో ఉండేది. కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ మైఖేల్ డెల్ ఖూడా దీన్ని ప్రోత్సహించే వారు. పైగా ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్న కంపెనీలను ఆయన తప్పుబట్టారు. కానీ తాజాగా డెల్ విధానాల్లో సమూల మార్పులు వచ్చాయి. అందరూ కలిసి పనిచేయడం, తమ ఆలోచనలను పంచుకోవడం సంస్థ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ ఆఫీసుకు రావాలని కోరుతోంది.




# బిఎస్ఇ టర్నోవర్ రూ.425 లక్షల కోట్లు



**ముంబై, ఫిబ్రవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. కెనడా, మెక్సికో దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. వాణిజ్య యుద్ధ భయాలు రేపిన ట్రంప్ నుంచి సానుకూల నిర్ణయం వెలువడడంతో ఆసియాతో పాటు మన మార్కెట్లు సూచీల భారీ లాభాలకు కారణమైంది. చివరికి సెన్సెక్స్ 1226.94 పాయింట్లలాభంతో 78,413.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 378.20 పాయింట్లు పెరిగి 23,739.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.07గా కొనసాగుతోంది. రూ.5.5 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడగా, ఐటిసి హోటల్స్, జొమాటో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెక్సికో, కెనడాపై సుంకాల విషయంలో ట్రంప్ తన నిర్ణయాన్ని వాయిదా వేయడం సూచీల లాభాలకు కారణమైంది. దీంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. రేట్లకోతపై ఆర్‌బిఐ నుంచి సానుకూల సంకేతం వస్తుందన్న అంచనాలతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కూడా సూచీల ర్యాలీకి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. జనవరిలో కార్ల విక్రయాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేయడంతో ముందు ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఆయా కంపెనీల షేర్లు రాణించాయి. ఇటీవల మార్కెట్ పతనాన్ని ఇన్వెస్టర్లు అవకాశంగా తీసుకుని కొనుగోళ్లకు దిగడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ డీలా

**ముంబై, ఫిబ్రవరి 4:** డాక్టర్అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మాతృ సంస్థ డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చి ఇన్వెస్టర్ల నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.402 తో పోలిస్తే బిఎస్ఇలో 1.27శాతం డిస్కౌంట్‌తో రూ.396 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ జనవరి 29న ప్రారంభమై 31న ముగిసింది. ధరల శ్రేణి రూ.382-402గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.3,027.26 కోట్లు సమీకరించాలనుకుంది. ఐపిఒలో భాగంగా రూ.300 కోట్లు విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.2,727.26 కోట్ల విలువైన షేర్లు జారీ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కోసం రూ.14,070 వెచ్చించారు. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తం గా 1.55 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. అయినప్పటికీ లిస్టింగ్‌లో మాత్రం రాణించలేక పోయింది. డిస్కౌంట్‌తో లిస్ట్ అయిన తర్వాత ఈ షేర్లు మరింత కుంగాయి. వాస్తవానికి 2010లో స్థాపించబడిన డాక్టర్ అగర్వాల్స్ హెల్త్ కేర్ ప్రజలకు దేశవ్యాప్తంగా కంటి ఆరోగ్యానికి సంబంధించిన అనేక సేవలను అందిస్తోంది. ఇదే క్రమంలో సర్జికల్ అండ్ నాన్ సర్జికల్, కంటి ఆరోగ్యానికి సంబంధించిన మందులు, లెన్స్ వంటి వాటిని కూడా విక్రయిస్తోంది. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తాన్ని కంపెనీ రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది.




# జిమ్నీ మేనియా బుకింగ్స్ నిలిపివేత

**జపాన్, ఫిబ్రవరి 4:** దేశీయ ప్రముఖ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా జపాన్‌లో తీసుకొచ్చిన జిమ్నీ 5డోర్ వేరియంట్ బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. జపాన్‌లో మారుతీ జిమ్నీ బుకింగ్‌లను జనవరి 30 నుంచి ప్రారంభించింది. ఏప్రిల్ 3 నుంచి డెలివరీలు అందిస్తామని కంపెనీ పేర్కొంది. ఈ ఎస్‌యువి అక్కడి ప్రజల నుంచి మంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంది. బుకింగ్‌లు ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే 50వేల బుకింగ్‌లు సొంతం చేసుకుంది. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం, వెయిటింగ్ పీరియడ్ పెరగడంతో బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ బుకింగ్‌లు ఎప్పుడు తిరిగి ప్రారంభించేదీ వెల్లడించలేదు. జపాన్‌లో మారుతీ జిమ్నీ స్పీడ్ మాన్యువల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.14.88 లక్షలు, ఏటీ వెర్షన్ ధర రూ.15.43 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. భారత్‌లో వీటి ధరలు రూ.12.74 లక్షలు, రూ.14.79 లక్షలుగా ఉన్నాయి. మహీంద్రా థార్ రాక్స్, ఫోర్స్ గుర్ఖా వంటి 5 డోర్ ఎస్‌యువిలకు జిమ్నీ పోటీ ఇస్తోంది.




## వాణిజ్యం

# టాటా కంపెనీ కొనుగోలుకు ఆర్‌బిఐ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఉన్న టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ (టిసిపిఎస్‌ఎల్)ను భారత్‌లోని ఆస్ట్రేలియాకు చెందిన ఫిన్‌టెక్ కంపెనీకి విక్రయించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదం లభించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఫైండీ ఆధ్వర్యంలోని భారతీయ అనుబంధ సంస్థ ట్రాన్సాక్షన్ సొల్యూషన్స్ ఇంటర్నేషనల్ (టిఎస్ఐ)కు టిసిపిఎస్‌ఎల్‌ను విక్రయించే ప్రణాళికలను ఆర్‌బిఐ ముందుంచారు. దాంతో తాజాగా వాటిపై ఆర్‌బిఐ నిర్ణయం తీసు కుంది. రూ.330 కోట్ల విలు వైన ఈ డీల్ వల్ల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఆర్థిక సేవలు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవంబర్ 2024లో ప్రకటించిన ఈ కొనుగోలు టిసిపిఎస్‌ఎల్ వైట్ లేబుల్ ఎటిఎం ప్లాట్ ఫామ్, ఇండికాష్ ఎటిఎంల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడానికి ఫైండీకి వీలు కల్పిస్తుంది. టిఎస్ఐ ప్రస్తు తం 7,500కు పైగా బ్రౌన్ లేబుల్ ఎటిఎంలకు బ్యాక్ ఎండ్ కార్యకలాపాలు అందిస్తోంది. ఈ కొనుగోలుతో ఫైండీ 4,600 ఆపరేషనల్ ఇండికాష్ ఎటిఎంలను తీసుకుంటుంది. మరో 3వేల ఎటిఎం పొందేందుకు ఫైండీకి అవకాశం లభిస్తుంది. ఫైండీ సిఇఒ దీపక్ వర్మ మాట్లాడుతూ భారత్‌లో ఆర్థిక సేవలను విస్తరించేందుకు ఈ కొనుగోలు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎటిఎంలను కంపెనీ ప్రస్తుత నెట్‌వర్క్‌తో అనుసంధానించడంతో బ్యాంకింగ్ సేవలు లేని మారుమూల ప్రాంతాల్లో ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.




# జోరందుకున్న తయారీ రంగం

**ముంబై, ఫిబ్రవరి 4:** భారత తయారీ రంగం జనవరి నెలకు పటిష్టమైన వృద్ధిని నమోదు చేసింది. హెచ్‌ఎస్‌బిఐఇ ఇండియా తయారీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) గత డిసెంబరులో 56.4 శాతంగా ఉంటే, 2025 జనవరి నెలలో 57.7కు దూసుకెళ్లింది. ఎగుమతులు 14 యేళ్లలోనే బలమైన వృద్ధిని చూపించడం ఇందుకు మద్దతుగా నిలిచినట్లు ఈ సర్వే అభిప్రాయపడింది. 50 పాయింట్లకుపైగా తయారీ పిఎంఐ నమోదు అయితే దాన్ని విస్తరణ గా, అంతకు దిగువకు పడిపోతే క్షీణతగా పరిగణిస్తుంటారు. 'భారత తయారీ పిఎంఐ ఆరు నెలల గరిష్ట స్థాయికి జనవరి లో చేసుకుంది. దేశీయ, ఎగుమతుల డిమాండ్ బలంగాఉంది. ఇది వృద్ధికి మద్దతు నిచ్చింది' అని హెచ్‌ఎస్‌బిసి ముఖ్య భారత ఆర్థిక వేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. తయారీ దారులకు కొత్త ఆర్డర్లలో వృద్ధి ఉన్నట్లు దీనికి అను గుణంగా తమ ఉత్పత్తిని పెంచుకుంటున్నట్లు పిఎంఐ సర్వే తెలిపిం ది. రానున్న కాలంలో 32శాతం సంస్థలు వృద్ధి పట్ల సానుకూల అంచనాలతో ఉంటే, కేవలం ఒకశాతం సంస్థలు క్షీణతను అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.